## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.30-06-2010 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 22-6-2010. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/135- ది.16-4-2010 శుక్రవారం మరియు ది.17-4-2010 శనివారము ఉదయం గం.10.30 ని.లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/136- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/137- అధ్యక్షులు, డా. బి.ఆర్. అంబేద్కర్ చెప్పుల తయారీ సంక్షేమ సంఘము వారు ది.15-3-10 గల దరఖాస్తులో 55 కుటుంబాల జీవనోపాధి కొరకు చెప్పుల షాపులు ఏర్పాటు చేసుకొనుటకు నగరపాలక సంస్థ వారిని కోరగా కూర్మయ్య బ్రిడ్జి వద్ద స్థలం కేటాయించి, తమకు చెప్పుల షాపులు ఏర్పాటుకు ప్రత్యామ్నాయ స్థలం కేటాయించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై గాంధీ నగరంలోని రోటరీ క్లబ్ ప్రక్కన జీఎస్.రాజు రోడ్డులో వున్న ఖాళీ స్థలము చెప్పుల తయారీ షాపుల ఏర్పాటుకు అనువుగా వుండునని సదరు స్థలము మొత్తం 355.55 చ.గ.లు (80' x 40') వున్నది. సదరు స్థలము రోటరీ క్లబ్ ప్రక్కన ఎన్.టి.ఎస్. నెం.629 జి.ఎస్.రాజు రోడ్డు, గాంధీనగరంలో వున్నది. సదరు స్థలము ఇరిగేషన్ శాఖకు చెంది ఏలూరు కాలువ గట్టు అయివున్నది. ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.101 ప్రకారము విజయవాడ నగర పరిధిలోని ఇరిగేషన్ శాఖ ఖాళీ స్థలాలు రోడ్డు కలుపుటకు లేక పార్కులుగా మాత్రమే ఉపయోగించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసివున్నారు మరియు ఇరిగేషన్ స్థలములను ఆ శాఖ NOC తీసుకుని రెవెన్యూ డిపార్టుమెంట్ వారు మాత్రమే కేటాయించవలసియున్నది.

అంబేద్కర్ చెప్పుల తయారీ సంక్షేమ సంఘము వారు కోరిన విధంగా 55 చెప్పుల షాపులు ఏర్పాటు చేసుకొనుటకు ఎన్.టి.ఎస్. నెం.629లోని 355.55 చ.గ.ల (80' x 40') స్థలము గాంధీనగరంలోని రోటరీ క్లబ్ ప్రక్కన జి.ఎస్.రాజు రోడ్డులోని ఇరిగేషన్ స్థలము కేటాయింపుపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి1-152845/08).
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.21, తేది: 16-04-2010 నందు వాయిదా వేయడమైనది)

4/138- శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు గారు తన ప్రతిపాదనలో తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో స్వాతంత్ర సమరయోధులు, నవయుగ కవి చక్రవర్తి కీ.శే.గుఱ్ఱం జాషువా విగ్రహాన్ని సదరు విగ్రహ కమిటీ వారి స్వంత ఖర్చుపై ఏర్పాటు చేసుకొనుటకు అనుమతించుటకు ప్రతిపాదించియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు నెం.92, ది.29-05-10 గల తీర్మానములో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ముందు భాగములో కౌన్సిల్ వారి ఆమోదముతో విగ్రహాల ఏర్పాటుకు అనుమతించబడుచున్నది. స్కెచ్‌లో చూపిన విధముగా కళాక్షేత్రములోని ముందు భాగములో కుడి వైపున స్థలము వున్నది.

కావున తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ముందు భాగములో కుడి వైపున స్కెచ్‌లో చూపిన విధముగా వున్న స్థలములో కవి చక్రవర్తి కీ.శే.గుర్రం జాషువా విగ్రహాన్ని సదరు విగ్రహ కమిటీ స్వంత ఖర్చులపై ఏర్పాటు చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-132646 / 10)

5/139- శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు గారు తన ప్రతిపాదనలో భారతదేశ మాజీ ప్రధాని లేటు ఇందిరాగాంధీ గారి విగ్రహాన్ని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచూ, సదరు విగ్రహం ఏర్పాటుకు వివిధ క్రీడా సంఘాల అధ్యక్షులు, 18వ డివిజన్ స్థానికులు, ఒక కమిటీగా ఏర్పడి స్వంత ఖర్చుపై విగ్రహం ఏర్పాటుకు కమిటీగా ఏర్పడినట్లు తెలిపియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు నెం.93, ది.29-05-10 గల తీర్మానములో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం దక్షిణం వైపున M.G.రోడ్డు వైపున ఖాళీ స్థలము నందు 6'-0" x 6'-0" కొలతలు గల స్థలములో శ్రీమతి ఇందిరాగాంధీ గారి విగ్రహం ఏర్పాటుకు అనువుగా వుండును.

కావున ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం దక్షిణం వైపున M.G. రోడ్డు వైపున వున్న ఖాళీ స్థలము నందు 6'-0" x 6'-0" కొలతలు గల స్థలములో శ్రీమతి లేటు ఇందిరాగాంధీ గారి విగ్రహం సదరు విగ్రహ కమిటీ స్వంత ఖర్చులపై ఏర్పాటు చేయుటకు అనుమతించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-132646-1 / 10)

6/140- శ్రీమతి కోగంటి విమల కుమారి, 13వ డివిజన్ కార్పోరేటర్ గారు తన ప్రతిపాదనలో నటరాజన్ గుల్జార్ రోడ్డు నుండి కాంధారి హోటల్ రహదారిని కలుపు రహదారికి (ఠాగూర్ రైస్ మిల్ల్ ప్రక్కన) శ్రీ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్ గారు లక్ష రుపాయలు విరాళం ఇచ్చినందున ఆ రహదారికి శ్రీ ధనేకుల రవీంధ్రనాధ్ ఠాగూర్ రహదారిగా నామకరణం చేయుటకు ఆమోదించవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు నెం.78, ది.29-05-10 గల తీర్మానములో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

ఇందుపై సదరు రోడ్డును తనిఖీ చేయడమైనది. సదరు రోడ్డునకు అనగా నటరాజన్ గుల్జార్ రోడ్డు నుండి కాంధారి హోటల్ రహదారిని కలుపు రహదారికి (ఠాగూర్ రైస్ మిల్ల్ ప్రక్కన రోడ్డు)నకు ప్రస్తుతం ఎటువంటి పేరు లేదు. సదరు రోడ్డు చూపు స్కెచ్‌ని రూపొందించి సమర్పించడమైనది.

కావున నటరాజన్ గుల్జార్ రోడ్డు నుండి కాంధారి హోటల్ రహదారిని కలుపు రహదారికి (ఠాగూర్ రైస్ మిల్ల్ ప్రక్కన రోడ్డు) శ్రీ ధనేకుల రవీంధ్రనాథ్ ఠాగూర్ రోడ్డుగా ఈ క్రింది షరతులపై నామకరణం చేయుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

ఇందుపై గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.290, ది.28-12-07లో ఏ విధమైనటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతోపాటు, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవ్వరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై సదరు వీధి పేర్లు నామకరణం చేయుటపై నిబంధనల ప్రకారం పరిశీలించిన తదుపరి ఆమోదించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు వుంచడమైనది. (ఆర్.సి.జి7-132649 / 10)

7/141- శ్రీమతి కోగంటి విమల కుమారి, 13వ డివిజన్ కార్పోరేటర్ గారు తన ప్రతిపాదనలో 13వ డివిజన్‌లోని జమ్మిచెట్టు రోడ్డుకు 30 సంవత్సరముల క్రితం డైరక్ట్ రోడ్డు వేయుటకు స్థలము ఇచ్చిన బోయపాటి కుటుంబ సభ్యులు నష్టపరిహారం కూడా తీసుకొనలేదని, డొంక రోడ్డుకు ప్రక్కన (కళానికేతన్ బిల్డింగ్ ప్రక్కన వున్న C.C.రోడ్డుకి) బోయపాటి వెంకట రత్నం వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు. సదరు C.C. రోడ్డునకు వారి కుటుంబ సభ్యులు రూ.1,25,000/-లు విరాళం ఇచ్చినారని తెలిపియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు నెం.94, ది.29-05-10 గల తీర్మానంలో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

ఇందుపై తెలియచేయునది జమ్మిచెట్టు డొంక రోడ్డుకు ప్రక్కన (కళానికేతన్ బిల్డింగ్ ప్రక్కన C.C.రోడ్డు) వున్న C.C.రోడ్డునకు ప్రస్తుతము ఎటువంటి పేరు లేదు. కావున జమ్మిచెట్టు డొంక రోడ్డుకు ప్రక్కన (కళానికేతన్ బిల్డింగ్ ప్రక్కన C.C.రోడ్డు) వున్న C.C. రోడ్డునకు బోయపాటి వెంకరత్నం వీధిగా నామకరణం చేయుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

ఇందుపై గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.290 ది.28-12-07లో ఏ విధమైనటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతోపాటు, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై సదరు వీధి పేర్లు నామకరణం చేయుటపై నిబంధనల ప్రకారం పరిశీలించిన తదుపరి ఆమోదించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు వుంచడమైనది.

(ఆర్.సి.జి7-132741 / 10)

8/142- శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిట్టన్, డిప్యూటి మేయర్ గారు తన ప్రతిపాదనలో శ్రీ డా|| మొగళ్ళపు రామకృష్ణ ప్రసాద్ గారు సిద్దార్థ నగర్ స్థానికులనియు వీరు దాక్టరుగా ప్రజలకు పేద ప్రజలకు ప్రజా వైద్యశాలలో సేవలు చేస్తూ గౌరవమైన వృత్తిలో భార్య భర్తలు విజయవాడ ప్రజలకు అందరికి వైద్య సేవలు అందిస్తున్నారనియు కను స్థానికి 18వ డివిజన్ సిద్దార్థ నగర్ రెసిడెన్షియల్ కలనీ వారు పెద్దలు కమిటీ వారు అందరు సిద్దార్థనగర్ 3వ అడ్డరోడ్డు గా పిలువబడుచున్న డోర్ నెం.60-6-1 నుండి 60-6-15/1 వరకు గల వీధికి సిమెంటు రోడ్డు వేయుటకు కంట్రిబ్యూషన్ 30% కూడా యిప్పించి నగరపాలక సంస్థ వారికి సహకరించినారనియు కనుక ఈ విధికి గౌ. శ్రీ డా. మొగళ్ళపు రామకృష్ణ ప్రసాద్ గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించి యున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు తమ తీర్మానం నెం.82 తేది 29.5.10 గల తీర్మానములో ఆమోదించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, పై డోర్ నెంబర్లు గల వీధిని తనిఖీ చేయడమైనది.దీనికి సంబందించిన స్కెచ్‌ను సమర్పించడమైనది. ఈ వీధికి ఎటువంటి నామకరణం లేదు కావున సిద్దార్థ నగర్ 3వ అడ్డరోడ్డు గా పిలువబడుచున్న డోర్ నెం.60-6-1 నుండి 60-6-15/1 వరకు గల వీధికిగౌ. శ్రీ డా. మొగళ్ళపు రామకృష్ణ ప్రసాద్ గారి వీధిగా ఈ క్రింది షరతులపై నామకరణం చేయుటకు అనుమతి మంజూరు చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

ఇందుపై గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.290 ది28.12.07లో ఏ విధమయినటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతో పాటు, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు

వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై సదరు వీధిపేర్లు నామకరణం చేయుటపై నిబంధనల ప్రకారం పరిశీలించిన తదుపరి ఆమోదించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరకు వుంచడమైనది.

(ఆర్.సి.జి7-133567 / 10)

9/143- శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిట్టన్, డిప్యూటి మేయర్ గారు తన ప్రతిపాదనలో 18వ డివిజన్ సిద్దార్థ నగర్ లోని 5వ రోడ్డుగా పిలువబడుచున్న డోర్ నెం.60-8-1 నుండి 60-8-8 వరకు ఈ ప్రాంత నివాసితులైన రెసిడెన్సియల్ కమితీ వారు ప్రజలు నగరపాలక సంస్థ వారికి సిమెంట్ రోడ్డు వేయుటకు 30% కంట్రిబ్యూషన్ కట్టినందున రెసిడెన్సియల్ కమిటీ వారు ఈ సిద్దార్థ నగర్ 5వ రోడ్డునకు కీ.శె. శ్రీ గద్దె కోటయ్యా గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా కోరినారని కనుక ఈ విధీకి కీ.శె. శ్రీ గద్దె కోటయ్యా గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించి యున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు తమ తీర్మానం నెం.81, తేది 29.5.10 గల తీర్మానములో ఆమోదించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, పై డోర్ నెంబర్లు గల వీధిని తనిఖీ చేయడమైనది. దీనికి సంబందించిన స్కెచ్‌ను సమర్పించడమైనది.ఈ వీధికి ఎటువంటి నామకరణం లేదు కావున సిద్దార్థ నగర్ లోని 5వ రోడ్డుగా పిలువబడుచున్న డోర్ నెం.60-8-1 నుండి 60-8-8 వరకు కీ.శె. శ్రీ గద్దె కోటయ్యా గారి వీధిగా ఈ క్రింది షరతులపై నామకరణం చేయుటకు అనుమతి మంజూరు చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

ఇందుపై గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.290 డి28.12.07లో ఏ విధమయినటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతో పాటు, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై సదరు వీధిపేర్లు నామకరణం చేయుటపై నిబంధనల ప్రకారం పరిశీలించిన తదుపరి ఆమోదించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరకు వుంచడమైనది.

(ఆర్.సి.జి7-133570 / 10)

10/144- శ్రీ గోగుల రమణా రావు, 54వ డివిజన్ కార్పోరేటర్ గారు తమ ప్రతిపాదనలో అజిత్‌సింగ్ నగర్ గంగానమ్మ గుడి వద్ద ప్రస్తుతం వున్న TDP పార్టీ దిమ్మపై లేటు శ్రీ N.T.Rama Rao, Ex-C.M. గారి విగ్రహం ఏర్పాటుకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై కౌన్సి ల్ వారు నెం.53 తేదీ: 16-04-2010 గల తీర్మానములో ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారికి రిఫర్ చేసియున్నారు. ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు నెం.84, ది: 29-05-2010 గల తీర్మానములో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, సింగ్ నగర్, గంగానమ్మ గుడి వద్ద ప్రస్తుతం వున్న పెడస్టల్ (దిమ్మ) వున్నది. ప్రతిపాదించిన స్థలము నందు విగ్రహం ఏర్పాటుకు జిల్లా కలక్టరు అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదము పొందవలసి యున్నది.

కావున అజిత్‌సింగ్ నగర్ గంగానమ్మ గుడి వద్ద ప్రస్తుతం వున్న దిమ్మపై శ్రీ ఎన్‌టి. రామారావు, Ex-C.M. గారి విగ్రహం ఏర్పాటుకు జిల్లా కలెక్టరు గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదమునకు లోబడి అనుమతి మంజూరు చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.G7-131236 / 10)

11/145- శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటి మేయర్ గారు తన ప్రతిపాదనలో 18వ డివిజన్ లోని సిద్దార్థ నగర్ ఏర్పడిన దగ్గర నుండి శ్రీమతి యార్లగడ్డ విజయరాణి గారు ఈ ప్రాంత బాగోగులు చూసుకొనుచు సద్దార్థ నగర్ అభివృద్దికి ఎంతో కృషి చేసినారని, ఈ ప్రాంత రోడ్లు, డ్రైన్‌లు, వీధి లైట్‌లు ఏర్పాటుకు రెసిడెన్సియల్ కమిటీ వారి ద్వారా విజయవాడ నగరపాలక సంస్థ వారికి 30% కంట్రిబ్యూషన్ కట్టి, కట్టించి సిమెంట్ రోడ్డులు వేయడానికి కూడా తోడ్పడినారని కను సిద్దార్థ నగర్ రెసిడెన్సియల్ కాలని ప్రజలు, కమిటీ వారు ఈ సిద్దార్థ నగర్ 4వ రోడ్డుగా పిలువబడుచున్న రోడ్డునకు డోర్ నెం.60-7-1 నుండి 60-7-11ఏ వరకు శ్రీమతి యార్లగడ్డ విజయరాణి గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు తమ తీర్మానం నెం.83, తేది 29.5.10 గల తీర్మానములో ఆమోదించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, పై డోర్ నెంబర్లు గల వీధిని తనిఖీ చేయడమైనది. దీనికి సంబందించిన స్కెచ్‌ను సమర్పించడమైనది.ఈ వీధికి ఎటువంటి నామకరణం లేదు కావున సిద్దార్థ నగర్ 4వ రోడ్డుగా పిలువబడుచున్న రోడ్డునకు డోర్ నెం.60-7-1 నుండి 60-7-11ఏ వరకు శ్రీమతి యార్లగడ్డ విజయరాణి గారి వీధిగా ఈ క్రింది షరతులపై నామకరణం చేయుటకు అనుమతి మంజూరు చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

ఇందుపై గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.290 ది28.12.07లో ఏ విధమయినటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతో పాటు, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై సదరు వీధిపేర్లు నామకరణం చేయుటపై నిబంధనల ప్రకారం పరిశీలించిన తదుపరి ఆమోదించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరకు వుంచడమైనది.
(ఆర్.సి.జి7-133569 / 10)

12/146- శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటి మేయర్ గారు తన ప్రతిపాదనలో 18వ డివిజన్ స్టేట్ బ్యాంక్ కాలనీ-2 గా పిలువబడే ప్రాంతములోని 1వ రోడ్డు డోర్ నెం.60-11-1 నురిడ 60-11-13 వరకు ఇప్పటివరకు ఎలాంటి పేరు లేనందున ఈ రోద్డుకి గౌ. శ్రీ సందిరెడ్డి లక్ష్మీనారాయణ గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా కోరినారు. ఈ ప్రాంత అభివృద్ధికి స్థానికులైన శ్రీ సందిరెడ్డి లక్ష్మీనారాయణ గారు ఈ రోడ్డునకు 30% కంట్రిబ్యూషన్ కట్టి రోడ్డు వేయుటకు సహకరించినారనియు కనుక స్థానికులు, ప్రజలు ఈ విధికి శ్రీ సందిరెడ్డి లక్ష్మీనారాయణ గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా కోరినారని కావున స్టేట్ బ్యాంక్ కాలనీ-2 గా పిలువబడే ప్రాంతములోని 1వ రోడ్డు డోర్ నెం.60-11-1 నుండి 60-11-13 వరకు శ్రీ సందిరెడ్డి లక్ష్మీనారాయణ గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించి యున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు తమ తీర్మానం నెం.80, తేది 29.5.10 గల తీర్మానములో ఆమోదించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, పై డోర్ నెంబర్లు గల వీధిని తనిఖీ చేయడమైనది. దీనికి సంబందించిన స్కెచ్‌ను సమర్పించడమైనది.ఈ వీధికి ఎటువంటి నామకరణం లేదు కావున 18వ డివిజన్ స్టేట్ బ్యాంక్ కాలనీ-2 గా పిలువబడే ప్రాంతములోని 1వ రోడ్డు డోర్ నెం.60-11-1 నుండి 60-11-13 వరకు వరకు గౌ. శ్రీ సందిరెడ్డి లక్ష్మీనారాయణ గారి వీధిగా ఈ క్రింది షరతులపై నామకరణం చేయుటకు అనుమతి మంజూరు చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

ఇందుపై గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.290 ది28.12.07లో ఏ విధమయినటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతో పాటు, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై సదరు వీధిపేర్లు నామకరణం చేయుటపై నిబంధనల ప్రకారం పరిశీలించిన తదుపరి ఆమోదించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరకు వుంచడమైనది.

(ఆర్.సి.జి7-133566 / 10)

13/147- శ్రీమతి కోగంటి విమల కుమారి, 13వ డివిజన్ కార్పోరేటర్ గారు తన ప్రతిపాదనలో కృష్ణనగర్‌లోని రహదారికి శ్రీ మల్లినేని రాజయ్య ఇంటి నుండి రాజా గ్యాస్ కంపెనీ వద్దకు వెళ్ళు రహదారికి శ్రీ మల్లినేని రాజయ్య గారు లక్ష రూపాయలు విరాళం ఇచ్చినందున, ఆ రహదారికి మల్లినేని రాజయ్య వీధిగా నామకరణం చేయుటకు ఆమోదించవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు నెం.79, ది.29-05-10 గల తీర్మానంలో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

ఇందుపై తెలియచేయునది సదరు రోడ్డునకు అనగా శ్రీ మల్లినేని రాజయ్య ఇంటి నుండి రాజా గ్యాస్ కంపెనీ వరకు గల రోడ్డునకు ప్రస్తుతం ఎటువంటి పేరు లేదు.

కావున కృష్ణనగర్‌లోని రహదారికి శ్రీ మల్లినేని రాజయ్య ఇంటి నుండి రాజా గ్యాస్ కంపెనీ వద్దకు వెళ్ళు రోడ్డునకు మల్లినేని రాజయ్య వీధిగా నామకరణం చేయుటకు అనుమతి మంజూరు చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

ఇందుపై గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.290, ది.28-12-07లో ఏ విధమైనటువంటి పేర్లులేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతోపాటు, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై సదరు వీధి పేర్లు నామకరణం చేయుటపై నిబంధనల ప్రకారం పరిశీలించిన తదుపరి ఆమోదించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు వుంచడమైనది.

(ఆర్.సి.జి7-132648 / 10)

14/148- శ్రీ పిళ్ళా రవి, అధ్యక్షులు, బెజవాడ బార్ అసోసియేషన్, విజయవాడ వారు తమ లేఖ ది.6.1.10లో తమ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీ నిమ్మగడ్డ సామ్యూల్, అడ్వకేట్, సివిల్ మరియు క్రిమినల్ లా లో ఎంతో అనుభవం వున్న వ్యక్తి, ది.27.12.09న మరణించినట్లు ఆయన అనేక ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేసినట్లు, ఆయన జ్ఞాపకార్థం సివిల్ కోర్ట్స్ కాంపౌండ్ వాల్ వద్ద రామచంద్రరావు రోడ్డు (నక్కల రోడ్డు) తూర్పు వైపున 6'-0" x 6'-0" కొలతలు గల స్థలములో విగ్రహం ఏర్పాటు చేయుటకు అనుమతించవలసినదిగా కోరివున్నారు.

గౌ|| మేయరు గారు ది.4.2.10 గల తమ ప్రతిపాదనలో ఇదే అంశముపై బార్ అసోసియేషన్ వారు కోరిన విధంగా సదరు స్థలములో లేటు సిమ్మగడ్డ సామ్యూల్ గారి విగ్రహం ఏర్పాటుకు ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారి సమావేశములో వుంచగా, ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు నెం.60 ది.25.3.10 గల తీర్మానములో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, మాస్టర్ ప్లాన్ ప్రకారం రామచంద్రరావు రోడ్డు 60 అడుగులు, సదరు రోడ్డు ప్రస్తుతం 35'-0", 60'-0" వెడల్పుతో వున్నది. విగ్రహం ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలం వద్ద రోడ్డు 60 అడుగులుగా వున్నది. స్కెచ్‌లో చూపిన విధంగా 6'-0 x 6'-0" కొలతలతో విగ్రహం ఏర్పాటు చేయుటకు అభ్యంతరములేదు. సదరు విగ్రహం ఏర్పాటుకు అనుమతి కొరకు జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదం పొందవలసివున్నది.

కావున ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు ఆమోదించిన విధంగా రామచంద్రరావు రోడ్డు (నక్కల రోడ్డు) లో సివిల్ కోర్టు కాంపౌండ్ వాల్ వద్ద 6'-0" x 6'-0" కొలతలు గల స్థలములో లేటు సిమ్మగడ్డ సామ్యూల్ గారి విగ్రహం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదంనకు లోబడి అనుమతించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-130915 / 10)

15/149- శ్రీమతి M.V. రత్నబిందు, గౌరవ మేయరు గారు ది: 19-6-2010 గల తమ ప్రతిపాదనలో శ్రీ కృష్ణ దేవరాయల పంచ శత పట్టాభిషేక మహోత్సవాల సందర్భముగా విజయవాడ నగరపాలక సంస్థ తరపున పద్మావతి ఘాట్ నందు వున్న ఖాళీ స్థలములో శ్రీకృష్ణ దేవరాయలు కాంశ్య విగ్రహం నిర్మించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది, పద్మావతి ఘాట్, సాయిబాబా గుడి వద్ద కొత్త RTC బస్ స్టేషన్ కాంప్లెక్సు, కృష్ణలంకలో N.H. రోడ్డు ప్రక్కన ఖాళీ స్థలము వున్నది. అయితే సదరు స్థలము నందు విగ్రహం ఏర్పాటుకు జిల్లా కలెక్టరు గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదం పొందవలసియున్నది.

కావున కృష్ణలంకలో పద్మావతి ఘాట్, సాయిబాబా గుడి ప్రక్కన వున్న ఖాళీ స్థలములో శ్రీ కృష్ణదేవరాయలు పంచ శత పట్టాభిషేక మహోత్సవాల సందర్భముగా విజయవాడ నగరపాలక సంస్థ వారిచే శ్రీ కృష్ణ దేవరాయల కాంశ్య విగ్రహం జిల్లా కలెక్టరు గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదమునకు లోబడి ఏర్పాటుకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-133918 / 10)

16/150- శ్రీ దాసరి నారాయణ శాస్త్రి గారు గుణదలలోని కొత్త పంచాయితీ భవనము దగ్గరలో గల నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో వసతులు కల్పించుటకు వారు రూ.500,000/-లు విరాళముగా యిచ్చుటకు సిద్దముగా ఉన్నానని తెలుపుతూ సదరు విరాళము యిచ్చినందుకుగాను సదరు పాఠశాలకు "దాసరి వేంకట గిరిధరకుమార్ - అవంతి నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల" గా పేరు పెట్టవలసినదిగా కోరిన పిదప సదరు పాఠశాలనకు "దాసరి వేంకట గిరిధరకుమార్ - అవంతి నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల" గా నామకరణం చేయుటకు తీసుకున్న ఆఫీసు సూచనను ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు కమిటీ వారు వారి తీర్మానము నెం.53, తేది: 25-3-10 నందు ఆమోదించుట జరిగినది.

ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానము ప్రకారము గుణదలలోని నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలకు "దాసరి వేంకట గిరిధరకుమార్ - అవంతి నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల" గా పేరు పెట్టుటకు శ్రీ దాసరి నారాయణ శాస్త్రి గారు కమీషనరు, నగరపాలక సంస్థ వారి పేరున రూ.5,00,000/-లు విరాళముగా డి.డి. రూపములో చెల్లించుట జరిగినది. సదరు సొమ్మును B.A. No.1, dt.23-4-2010 ద్వారా నగరపాలక సంస్థ నిధులకు జమ అయినది.

కావున గుణదలలోని నగరపాలక సంస్థ ప్రాధిమిక పాఠశాలకు "దాసరి వేంకట గిరిధరకుమార్ - అవంతి నగరపాలక సంస్థ ప్రాధమిక పాఠశాల" గా పేరు పెట్టుటకు ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానము కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.K1-116181/09).

17/151- విజయవాడ నగరపాలక సంస్థ నందు మేనేజరు మరియు అదనపు అకౌంటెంట్ పోస్టులు ఖాళీగా కలవు. కౌన్సిల్ తీర్మానము నెం.10, ది.04-04-2008 ననుసరించి శ్రీ ఎమ్.వి. పూర్ణచంద్రరావు, సూపరింటెండెంట్‌కు మేనేజరుగా పదోన్నతి కల్పించవలసినదిగా ప్రభుత్వము వారిని కోరడమైనది. ప్రభుత్వము వారి నుండి ఉత్తర్వులు రావలసియున్నది.

శ్రీమతి బి.లలితాంబ, అదనపు అకౌంటెంటుకు మునిసిపల్ కమీషనరు గ్రేడ్-2 గా పదోన్నతి వచ్చినందున ది.17-12-2009 నుండి అదనపు అకౌంటెంటు పోస్టు ఖాళీగా కలదు. శ్రీ ఎమ్.వి. పూర్ణచంద్రరావు తర్వాత సీనియారిటీ లిస్టులో తర్వాత స్థానములనందున్న శ్రీ డి. నరసింహారావు మరియు శ్రీ యమ్.వి. సుబ్బారావు గార్లు ఆరోగ్యకారణముల రీత్యా పదోన్నతి వలదని లిఖితపూర్వకముగా తెలిపినారు.

సూపరింటెండెంటుల సీనియారిటీ జాబితా నందు తర్వాత స్థానము నందున్న సూపరింటెండెంట్లతో తయారు చేసిన ప్యానలు కౌన్సిల్ వారి ముందు సమర్పించడమైనది.

శ్రీమతి ఎ.నాగకుమారి, సూపరింటెండెంటు -- 14-07-1997

శ్రీ వై. రాజేంద్ర ప్రసాదు, సూపరింటెండెంటు-- 20-10-2004

పై ప్యానల్ ప్రభుత్వము వారి ఆమోదము కొరకు పంపుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C1-2349 / 93).

18/152- 2009వ సంవత్సరం ఆగష్టు నెలలో ఒన్ టౌన్ సుబ్బరామయ్య వీధి నుండి విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద రైల్వే ట్రాక్స్ క్రిందగా ప్రవహించు ఔట్ ఫాల్ డ్రైన్‌కు చెత్త అడ్డుపడుట వలన, సుబ్బరామయ్య వీధి పరిసర ప్రాంతములన్నియు జలమయం అయి ఆ ప్రాంత ప్రజలు తీవ్ర యిబ్బందులకు గురి అయినారు. షుమారు 40 గంటల ప్రయాస తర్వాత రైల్వే స్టేషన్ నందు 7 మరియు 8వ ప్లాట్‌ఫారంల మధ్య ఉన్న రైల్వే ట్రాక్స్ మధ్య మరియు నెహ్రూ రోడ్డులో ప్రత్యేకముగా డ్రైన్ పైభాగము పగులగొట్టి ఆ ప్రదేశములలో అడ్డుపడిన చెత్తను కంప్రెషర్లతో కదిలించి బయట నుండి ప్రొక్లైన్లతో ఫోర్స్ చేయుట వలన, సదరు అడ్డు (బ్లాక్) తొలగించి సదరు డ్రైన్ నందలి మురుగు నీరు పారుదల జరుగు ఏర్పాటు జరిగినది.

గాంధీ పర్వతము నుండి రైల్వే స్టేషను రోడ్డు తుర్పు భాగము వరకు మొత్తము డ్రైన్ అంతయూ రైల్వే ట్రాకులు క్రింద క్లోజ్డ్ డ్రైయిన్‌గా ఉండి కనీసపు తనిఖీ చేయుటకు కూడా ఎటువంటి అవకాశము లేకపోవుట వలన, డ్రైనులో ఏ భాగములో చెత్త అడ్డుపడుచున్నదీ తెలియుట లేదు. సదరు డ్రైన్ నిర్మించి షుమారు 70 సంవత్సరములు అయినందున, డ్రైన్ పై కప్పు గోడలు మరియు సిల్ అంతయును పగుళ్ళు ఏర్పడి గరుకుగా తయారయి డ్రైన్ నందు పూర్తి సామర్థ్యము ప్రవాహము లేక ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థ పదార్థములన్నియు డ్రైన్‌కు అంటుకొని కదలిక లేక త్వరగా పూడిపోవుచున్నట్లు కనుగొనుట జరిగినది.

అందుపై సదరు డ్రైన్ బ్లాకు అయి 40 గంటలు మురుగు నీరుతో ఒన్ టౌన్‌లోని కొంత ప్రాంతము జలమయం అయిన సందర్భములో జిల్లా మంత్రివర్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వం వారు నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులు సదరు జలమయం అయిన ప్రాంతము మరియు డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి కలెక్టరు వారి క్యాంపు కార్యాలయములో సమీక్ష నిర్వహించి డ్రైన్ బ్లాక్ అవుట వలన ముంపునకు గురి అయిన

ప్రాంతము మరియు ఆ డ్రైన్ గుండా మురుగుపోవు క్యాచ్‌మెంట్ ఏరియాలోని ఓపెన్ డ్రైనేజ్ వ్యవస్థపై సమగ్ర పరిశీలన జరిపి, మెరుగుదల చర్యలు చేపట్టుటకు ఒక కన్సల్టెంట్‌ను గుర్తించి డి.పి.ఆర్. తయారు చేయవలసినదిగా నిర్ణయించినారు.

డ్రైన్స్‌కు సంబంధించిన సర్వేచేసి, కావలసిన సమగ్ర ప్రాజెక్టు రిపోర్ట్ సమర్పించుటకు మెస్సర్స్ ఆర్వీ అసోసియేట్స్, హైదరాబాదు వారికి పని అప్పగించుట జరిగినది. మెస్సర్స్ ఆర్వీ అసోసియేట్స్, హైదరాబాదు వారు ఇంద్రకీలాద్రి పర్వతమునకు తూర్పు భాగమున చిట్టినగర్ వరకు ఉన్న ప్రాంతము మరియు రైల్వే స్టేషన్ తూర్పు వైపు వరకు గల ప్రాంతము మొత్తము సర్వేచేసి సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు సమర్పించుట జరిగినది. ఆ నివేదిక నందు గాంధీ పర్వతము వద్ద రైల్వే ట్రాకు క్రింద ప్రస్తుతం ఉన్న రాతి కట్టడపు డ్రైన్ మరియు ఆర్.సి.సి. డైన్‌కు ప్రత్యేక మరమత్తులు, ప్రధాన డ్రైన్ నుండి కొంత డ్రైన్ నీరు బాబూ రాజేంద్ర ప్రసాద్ రోడ్డు నందు జండా చెట్టు నుండి వస్త్రలత మీదుగా డ్రైన్ నిర్మించి క్రిష్ణానది ప్రధాన కాలువకు మళ్ళించుట, మరియు బ్రాహ్మణ వీధిలో డ్రైన్‌ను నిర్మించి క్రిష్ణా ప్రధాన కాలువకు మళ్ళించుట, ప్రస్తుతము రైల్వే ట్రాకు క్రింద ఉన్న క్లోజ్డ్ డ్రైనుకు సమాంతరంగా మరియొక బాక్స్ కల్వర్టు నిర్మించుట, నైజాం గేట్ వద్ద రైల్వే ట్రాక్ క్రింద ఉన్న ఆర్‌సి.సి. పైప్ కల్వర్టుకు సమాంతరంగా మరియొక బాక్స్ కల్వర్ట్ నిర్మించుట, మరియు కొన్ని ఇతర ప్రధాన డ్రైనులు యొక్క సెక్షలు మార్పు చేయుట మొదలగు పనులతో సహా మొత్తము 23 పనులు చేయుటకు రూ.30.00 కోట్లు అంచనాలు తయారు చేసిరి. సదరు పనులను జవహర్ లాల్ నెహ్రూ అర్బన్ రెన్యువల్ మిషన్ పథకము క్రింద నిధులు పొంది పనులు చేపట్టుటకు కేంద్ర ప్రభుత్వం వారికి రాష్ట్ర ప్రభుత్వం వారి సిఫార్సు ద్వారా కోరుటకు కౌన్సిల్‌వారి ముందుంచిన ఆఫీసు సూచన ఆమోదం కోరడమైనది.
(Rc.E.E.-1/10196 / JNNURM / 06).

19/153- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని తూర్పు భాగమున గల బెంజి సెంటర్ నుండి ఆటోనగర్ వరకు యన్.హెచ్.9 రోడ్డు మరియు బెంజి సెంటర్ నుండి రామవరప్పాడు, ప్రసాదంపాడు గ్రామ సరిహద్దుల వరకు యన్.హెచ్.5 మద్య గల కాలనీలలో వర్షపు నీరు పోవుటకు ప్రధాన మురుగు కాలువలు అయిన పంట కాలువ యన్.టి.ఆర్. సర్కిల్ నుండి గురునానక్ రోడ్డు, మహానాడు రోడ్డు, కరెన్సీ నగర్ ద్వారా ప్రవహించుచూ ప్రసాదంపాడు పంచాయితీ పరిధిలో గల గుంటుతిప్ప కచ్చా మురుగు కాలువ నందు కలసి ప్రసాదంపాడు గ్రామ పంచాయితీ పరిధి గుండా ప్రవహించుచూ ఎన్.హెచ్.5 కల్వర్టు ద్వారా రైవస్ కాలువలో కలియుచున్నది. మరియు ఆటోనగర్ బస్ టెర్మినల్ నుండి డొంక రోడ్డు గుండా ప్రవహించు మురుగుకాలువ ఆటోనగర్ ఎ.పి.ఐ.ఐ.సి. కాలనీ మరియు ఆటోనగర్ ఎస్‌టి.పి. నుండి ట్రీట్‌మెంట్ తదుపరి వచ్చు నీరు ఈ ముగురుకాలువ ద్వారా ప్రసాదంపాడు పరిధిలోని మురుగుకాలువ ద్వారా రైవస్ కాలువ నందు కలియుచున్నది.

అందువలన ప్రసాదంపాడు గ్రామ పంచాయితీ వారు మరియు గ్రామ ప్రజలు ప్రతి సంవత్సరము పైన తెలిపిన ఈ రెండు ప్రధాన మురుగు కాలువల నుండి వచ్చు మురుగునీరు ప్రసాదంపాడు కచ్చా మురుగు కాలువలో కలియుటవలన ప్రసాదంపాడు గ్రామ పంచాయితీ పరిధిలోని భూగర్భ జలాలు కలుషితం అగుచున్నవని, అందువలన ప్రసాదంపాడు ప్రజలు మంచినీటి వాడకంనకు భూగర్భ జలాలను వినియోగించుట లేదని మరియు ఈ కలుషిత నీరు త్రాగిన పశువులు మృతి చెందుతున్నవని ఈ ప్రధాన మురుగుకాలువల యొక్క మురుగునీటిని ప్రస్తుతము ఉన్న కచ్చా డ్రైయిన్‌లోనికి రాకుండా అడ్డుకట్ట వేసి ఆపు చేయుచున్నారు. ఈ సమయములో ప్రతిసారి జిల్లా యంత్రాంగము సహకారంతో సదరు అడ్డుకట్ట తొలగించి మురుగుకాలువల ప్రవాహామునకు ఆటంకం లేకుండా చేయుటకు జరుగు

చర్చలలో ప్రతిసారి వారి ప్రధాన డిమాండ్ ప్రసాదంపాడు పరిధిలోని కచ్చా కాలువను పక్కా కాలువగా విజయవాడ నగరపాలక సంస్థ వారు నిర్మించు హామీ / షరతులతో అనుమతించుచున్నారు. వారి డిమాండు కుడా సబబే అని సదరు మురుగు కాలువను పక్కా నిర్మాణంను విజయవాడ నగరపాలక సంస్థ వారు చేపట్టుటకు సమంజసం కనుక విజయవాడ నగరపాలక సంస్థ వారే చేపట్టవలసినదిగా జిల్లా కలెక్టరు వారు కూడా కోరుచున్నారు. కావున ప్రస్తుతము ఉన్న కచ్చా మురుగుకాలువను పక్కా డ్రైయిన్‌గా నిర్మించి వారి భూగర్భ జలాలు కలుషితము కాకుండా నివారించవలసిన భాధ్యత విజయవాడ నగరపాలక సంస్థ చేపట్టుట సమంజసము.

ప్రసాదంపాడు గ్రామములో జరిగిన ప్రజాపధం నందు ప్రసాదంపాడు కచ్చా మురుగుకాలువను పక్కా డ్రైయిన్‌గా నిర్మించవలసినదిగా ప్రసాదంపాడు గ్రామ ప్రజలు, గ్రామ సర్పంచి ద్వారా ఇచ్చిన వినతి పత్రమును మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసరు గారు ది.21-05-2010న గల వారి లేఖలో విజయవాడ నగరపాలక సంస్థకు పంపినారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థ మరియు ప్రసాదంపాడు గ్రావ సరిహద్దులో గల కల్వర్టు నుండి రైవస్ కాలువ వరకు సుమారు 2 కిమీ. పక్కా డ్రైయిన్ నిర్మాణము చేయుటకు అంచనాలు రూ.717.68 లక్షలుగా తయారు చేయబడినది. ఈ మొత్తమును జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. పథకము క్రింద స్ట్రామ్ వాటర్ డ్రైయిన్ నిర్మించుటకు మంజూరు కాబడిన నిధులు రూ.49.12 కోట్లలలో మిగులు నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆఫీసు వారు తయారు చేసిన ప్రతిపాదన ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (Rc.E.E.3-126401/2010).

20/154- విజయవాడ నగరంలో వినోద, విహార సౌకర్యములు తగినంతగా ఉండనందున అట్టి సౌకర్యములను అభివృద్ధిపరచుటలో ప్రైవేట్ భాగస్వామ్యముతో నగరపాలక సంస్థ పూర్తి సహకార ప్రోత్సాహకాలను ప్రకటించియున్నది. ప్రైవేటు భాగస్వామ్యంలో యిప్పటికే కొన్ని ప్రాజెక్టులను ప్రారంభించుట జరిగినది. వాటిలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగక యింకనూ వినోద, పర్యాటక రంగాలలో నగర ప్రజలకు తీవ్రమైన కొరత మిగిలి యున్నది. కనుక ఈ విషయమై ప్రభుత్వ మరియు నగరపాలక సంస్థపరంగా అభివృద్ధి పథకాలను చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా వున్నది. ఇటీవలె విజయవాడ నగరములో కూడా హైదరాబాద్ నందలి శిల్పారామం తరహాలో ఒక సాంస్కృతిక విజ్ఞాన మరియు వినోద పర్యాటక కేంద్రం ఏర్పాటుచేసే ప్రతిపాదన వచ్చి యున్నది. సదరు ప్రాజెక్టు నగరమునకు కేటాయించుటకుగాను కనీసము 25 ఎకరముల అనువైన స్థలం కావలసియున్నది. అట్టి స్థలం ప్రస్తుతం ఖాళీగా నగర పరిధిలో ఎచ్చటనూ లభ్యతలో లేనందున స్థల సేకరణకై విచారణ చేయగా M/s. సిబార్ ఎంటర్‌టైన్‌మెంట్స్ లిమిటెడ్ వారికి పాయకాపురం సమీపములో 57 ఎకరములు భూమిని డిస్నీల్యాండ్ ఎంటర్‌టైన్‌మెంట్ పార్క్ అభివృద్ధి చేయుటకుగాను లీజుకి యివ్వగా సదరు కంపెనీ వారు నిబంధనల ప్రకారము యింకనూ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయలేదని అదియునుగాక సదరు కంపెనీ వారు వారి వ్యాపార యిబ్బందుల మూలముగా లీజు అద్దెలు మరియు రాయల్టీ వగైరాలు కూడా సక్రమంగా చెల్లించుటలేదని వారిపై సదరు స్థలము ఖాళీ చేయుటకుగాను కోర్టు నందు దావా దాఖలు చేయబడినది (OS.No.72/07). గతములో కూడా సదరు లీజు రద్దునకు ప్రయత్నం జరుగగా, హైకోర్టు నందు WP No.19852/02 మరియు 23163/08 గల కేసులు దాఖలు చేయబడి స్టే ఉత్తర్వులు జారీ చేయబడి ఇంకనూ పెండింగ్‌లో ఉన్నవి. ప్రస్తుతము సదరు డిస్నీ ల్యాండ్ పార్క్ వారు కేవలం 10 - 15 ఎకరములలో మాత్రమే వారి కార్యకలాపాలకు వినియోగించుచున్నందున మిగిలిన 40 - 45 ఎకరాలు నిరుపయోగంగా ఉన్నందున సదరు

భూమిని ప్రజోపయోగార్థమై మెరుగైన విధంగా వినియోగించుటకుగాను వెనక్కు తీసుకొనవలసిన ఆవశ్యకత ఏర్పడియున్నది. కానీ ప్రస్తుతం వున్న కోర్టు కేసులు మరియు ఇతర వివాదాల దృష్ట్యా ఈ విషయం తేలుటకు మరింత కాలయాపన జరిగే అవకాశం ఉన్నది. అందువలన అందుబాటులో ఉన్న పథకాల మంజూరు కోల్పోయే అవకాశం ఉన్నందున, చర్చల ద్వారా సదరు సమస్యను పరిష్కరించుకొని సదరు భూమిని తిరిగి పొందిన యెడల ఉపయోగకరముగా ఉంటుంది. కనుక ఈ విషయమై సదరు లీజుదారుల సంస్థతో తిరిగి చర్చలు జరిపి పెండింగ్ లీజు, రాయల్టీ వగైరాల విషయములో లీజు పొడిగింపు మరియు ఇతర రాయితీలు, అభివృద్ధి హామీలు వగైరాలను నగరపాలక సంస్థ తరపున చర్చించి నిర్ణయించుటకు కమీషనర్ గారికి అధికారం యిచ్చుటకు మరియు సదరు సంప్రదింపుల అనంతరం వాటి అమలుకై తదుపరి చర్యలు తీసుకొనుటకుగాను కమీషనర్‌కు అధికారం యిచ్చుటకుగాను ప్రతిపాదించుచున్న ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N2-10846/2000).

21/155- విజయవాడ నగరపాలక సంస్థకు కేంద్ర ప్రభుత్వము వారు జెఎన్.ఎన్.యు.ఆర్.యం. మొదటి దశ క్రింద మంచినీటి సరఫరా, యుజి.డి., యం.ఎస్.డబ్ల్యు., బి.ఆర్.టి.ఎస్., కారిడార్ ఏర్పాటు చేయుట, స్లమ్ ఏరియా అభివృద్ధి, హౌసింగ్ మొదలగు 20 ప్రాజెక్టులకు రూ.1,422.667 కోట్లు మంజూరు చేసియున్నారు. సదరు పథకములు, అందలి పనులు వివిధ దశలలో చురుకుగా సాగుచున్నవి.

ఎంపిక చేసిన నగరపాలక సంస్థలలో అర్బన్ ట్రాన్స్‌పోర్టును అభివృద్ధిపరచుటకు కేంద్ర ప్రభుత్వము వారు నగరములోని ట్రాన్సుపోర్టు సిస్టమ్‌ను అభివృద్ధిపరచుటకు తగు నివేదిక తయారుచేసి పంపవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం వారు లేఖ నెం.1075 / ఎ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి. / జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. / ట్రాన్సుపోర్టు /2009-10, ది.25-02-2010 లేఖ నందు సూచించినారు. అందుపై జెఎన్.ఎన్.యు.ఆర్.యం. పథకము క్రింద M/s. సి.ఇ.ఎస్. కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ వారిచే సర్వే చేయించిన సమగ్ర ట్రాఫిక్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ (CTTS) ప్రకారం పట్టణములోని ట్రాఫిక్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయుటకు రూ.3300.00 కోట్లకు నివేదికను తయారుచేసి ది.4-05-2010 తేదీ గల ఈ కార్యాలయపు లేఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వము వారికి ప్రతిపాదనలు పంపుట జరిగినది.

అందుపై దిగువ తెల్పిన పనులను చేపట్టుటకు కావలసిన రూ.3300.00 కోట్లను గ్రాంటుగా మంజూరు చేయవలసినదిగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వముల వారిని కోరుటకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

| వ. నెం. | వివరములు | మొత్తం (రూ. కోట్లలో) |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1 | బి.ఆర్.టి.ఎస్. కారిడార్ అభివృద్ధిపరచుటకు | 756.00 |
| 2 | రోడ్డు నెట్ వర్క్ డెవలప్‌మెంట్ కొరకు | 376.00 |
| 3 | బ్రిడ్జిలు మరియు ఫ్లై-ఓవర్లు నిర్మించుటకు | 798.00 |
| 4 | ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పాదచారుల సౌకర్యముల కొరకు మరియు పార్కింగ్ సౌకర్యములకు | 150.00 |
| 5 | బీసెంటు రోడ్డు నందు పాదచారుల సౌకర్యము కొరకు | 25.00 |

| 1 | 2 | 3 |
|---|---|---|
| 6 | కాలువల నందు నేవిగేషన్ మరియు సుందరీకరణ చేయుటకు | 340.00 |
| | 20% ఎస్.ఎస్. రేట్ల నందు తేడాలు కొరకు | 2445.00 |
| | 10% టెండరు ప్రీమియం కొరకు | 489.00 |
| | 5% కంటింజెంటు ఛార్జీలు మరియు పరిపాలనా ఖర్చుల నిమిత్తం | 122.25 |
| | మొత్తం | 3300.75 |
| | (లేక) | 3300.00 |

(ఆర్.సి.నెం.EE-V-110832/10)

22/156- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని జాగీరు మాచవరం, నార్ల వారి వీధి డోర్ నెం.31-24-164/1 నందు వివేకానంద ఎడ్యుకేషనల్ ట్రస్టు వారిచే నిర్మింపబడిన "రేగుల అనూరాధా విద్యాభవన్" ను శ్రీ జి.డి. నాయుడు యు.పి. స్కూలు వారికి నామమాత్రపు అద్దెకు యివ్వబడినదనియూ, ప్రస్తుతము సదరు స్కూలు భవనమును BRTS రోడ్డు వెడల్పు చేయుటకు అడ్డంకిగా ఉండుట వలన సదరు స్కూలు భవనమును తొలగించుచున్నందున శ్రీ ఆర్.జి.కె.పి. ప్రసాద్, సెక్రటరీ, వివేకానంద ఎడ్యుకేషనల్ ట్రస్టు వారు వారి విన్నపములో నగరపాలక సంస్థ పరిధిలో ఏదేని ప్రాథమిక పాఠశాలకు "రేగుల అనూరాధా మునిసిపల్ కార్పోరేషన్ ఎలిమెంటరీ స్కూలు" గా నామకరణము చేయవలసినదిగా కోరియున్నారు.

కావున, ప్రకాష్‌నగర్ (సౌత్) నందు గల విజయవాడ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలకు "రేగుల అనూరాధా మునిసిపల్ కార్పోరేషన్ ఎలిమెంటరీ స్కూలు" గా నామకరణము చేయు విషయములో కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.కె1-125889/10)

23/157- శ్రీ జి.కోటేశ్వరరావు, 29వ డివిజన్ కార్పోరేటర్ గారు విద్యాధరపురంలో ప్రజలకు అందుబాటులో రైతు బజారు లేనందున సదరు ఏరియాలో రైతు బజారు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు నెం.39, ది.2.5.07 గల తీర్మానంలో ప్రతిపాదనను ఆమోదించుచూ జిల్లా కలెక్టర్ గారికి రిఫర్ చేయుటకు తీర్మానించియున్నారు. కౌన్సిల్ తీర్మానం నకలు జతపరచి విద్యాధరపురంలో రైతు బజారు ఏర్పాటుకు జిల్లా కలెక్టర్, కృష్ణా వారికి లేఖ వ్రాయడమైనది.

జాయింట్ కలెక్టర్, కృష్ణా వారు నెం.A1/59/09 ది.7.9.09 గల లేఖలో విద్యాధరపురంలో రైతు బజారు ఏర్పాటుకు అనువైన స్థలము గుర్తించవలసినదిగా కోరివున్నారు.

తిరిగి ఇదే అంశముపై శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు గారు, M.L.A vja (West) వన్ టౌన్ ఏరియాలో రైతు బజారు లేనందున మార్కెటింగ్ శాఖ వారిని సంప్రదించగా స్థలం కేటాయిస్తే రైతు బజారు ఏర్పాటు చేయగలమని తెలిపినట్లు, జాతీయ రహదారి-9 రోడ్డును అనుకుని వున్న లారీ స్టాండులో రైతు బజారు ఏర్పాటుకు 50 సెంట్ల స్థలం కేటాయించవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు నెం.114 ది.17.4.10 గల తీర్మానంలో రైతు బజారు ఏర్పాటుకు అంగీకరిస్తూ ఇందు నిమిత్తం అనువైన స్థలమును సూచించుచూ తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, లారీ స్టాండ్ స్థలము విలువైనది మరియు కమర్షియల్ ఉపయోగమునకు భవిష్యత్తులో ఉపయోగించుటకుగాను రైతు బజారు ఏర్పాటుకు హౌసింగ్ బోర్డు

కాలనీలో అనువైన స్థలము సూచించవలసినదిగా ఎగ్జిక్యూటివ్ అథారిటీ చేసిన సూచనపై హౌసింగ్ బోర్డు కాలనీ ఎల్.పి.నెం.25/06లోని ఎ.0.69 సెంట్ల ఖాళీ స్థలమును గుర్తించడమైనది. సదరు స్థలము ప్రస్తుతం ఖాళీగా వున్నది.

భవానీపురం, విద్యాధరపురంలో ఖాళీ స్థలాలు లేనందున సదరు ఏరియాలో రైతు బజారు ఏర్పాటుకు ప్రజలనుండి డిమాండ్ వున్నందున పైన తెలిపిన హౌసింగ్ బోర్డులోని ఎల్.పి.నెం.25/06లోని ఎ.0.69 సెంట్ల రిజర్వుడ్ లేఅవుట్ ఖాళీ స్థలములో రైతు బజారు ఏర్పాటుకు అనుమతించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-31901/07)

24/158- కౌన్సిల్ వారు ది.24-10-08 నెం.294 గల తమ తీర్మానములో విజయవాడ నగరపాలక సంస్థ వారు భవానీపురం ఆర్.ఎస్. నెం.24/4లో శ్రీ లక్కిరెడ్డి చెన్నారెడ్డి గారికి చెందిన 100 చ.గ.ల స్థలము నులకపేట నందు లింకు రోడ్డు వేయుటకు తీసుకున్నందున ప్రత్యామ్నాయంగా పాయకాపురం, N.S.C. బోస్‌నగర్ ఎల్.పి. నెం.1/88లోని ప్లాటు నెం.2103 మరియు 2104లలోని మొత్తం 80 చ.గ.ల స్థలము దరఖాస్తుదారునికి కేటాయించుటకు ప్రతిపాదన ఆమోదించివున్నారు.

ఇందుపై దరఖాస్తుదారు శ్రీ లక్కిరెడ్డి చెన్నారెడ్డి గారు నగరపాలక సంస్థ వారు తీసుకున్న తన స్థలము పూర్తిగా రోడ్డు వేయుట వలన మరియు స్థలము విలువ ఎక్కువ అని మరియు తాను ఆర్థికంగా బలహీనంగా వున్నందున ఇల్లు నిర్మించుకొనలేనని, బలహీన వర్గాల వారికి కేటాయించుచున్న ఇంటిని ఇప్పించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది, దరఖాస్తుదారు శ్రీ లక్కిరెడ్డి చెన్నారెడ్డి గారు విజయవాడ నగరపాలక సంస్థ ఇచ్చిన స్థలము విలువ ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ప్రకారం చగ. రూ.6,000/- లుగా మొత్తం రూ.6.00 లక్షల విలువ కలిగినది. కావున కుందావారి కండ్రిక, N.S.C. బోస్‌నగర్‌లోని 336 మరియు 1746 గల ఇండ్లతో కూడిన ప్లాట్సును గతంలో కౌన్సిల్ ఆమోదించిన N.S.C. బోస్‌నగర్ ఎల్.పి. నెం.1/88లోని ప్లాట్ నెం.2103 మరియు 2104కి ప్రత్యామ్నాయముగా కేటాయించుటకు సదరు రెండు ప్లాటుల విలువ రూ.3.00 లక్షలు వున్నందున మిగిలిన రూ.3.00 లక్షల విలువకుగాను 50 చగ.ల T.D.R. బాండు జారీ చేయుటకు నిర్ణయించడమైనది.

కావున నులకపేట నుండి రోడ్డు వేయుటకు శ్రీ లక్కిరెడ్డి చెన్నారెడ్డి గారి నుండి తీసుకున్న 100 చ.గ.ల స్థలమునకు ప్రత్యామ్నాయముగా N.S.C. బోస్‌నగర్ ఎల్.పి. నెం.1/88లోని ప్లాట్ నెం.2103 మరియు 2104కు బదులుగా N.S.C. బోస్‌నగర్‌లోని ఇండ్లతో కూడిన ప్లాట్లు నెం.336 మరియు 1746 (విలువ రూ.3.00 లక్షలు) కేటాయించుటకు మరియు మిగిలిన విలువకు (రూ.3.00 లక్షలు) సరిపడు 50 చగ.లకు T.D.R. బాండ్ జారీ చేయుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుతూ వుంచిన ఆఫీసు నోట్సుపై కౌన్సిల్ వారు నెం.181, ది.31-10-09 గల తీర్మానములో ది.24-10-08 నాటి కౌన్సిల్ తీర్మానము నెం.294 ప్రకారము అమలుపరచవలసినదిగా నిర్ణయిస్తూ తీర్మానించివున్నారు.

సదరు కౌన్సిల్ తీర్మానం ప్రకారం ధరఖాస్తుదారునికి ది.9-11-09న ఎండార్స్‌మెంట్ జారీ చేయడమైనది.

ఇందుపై దరఖాస్తుదారు శ్రీ లక్కిరెడ్డి చెన్నారెడ్డి గారు ది.10-2-2010 గల దరఖాస్తులో తనకు కేటాయించిన ప్లాట్ నెం.2103 మరియు 2104లలో తాను ఆర్థిక ఇబ్బందులలో వున్నందున సదరు స్థలములో ఇల్లు నిర్మించుకునే స్థితిలో లేనందున, అదే లేఅవుట్‌లో 973, 974 నెంబర్లు గల ఇండ్లతో గల ప్లాట్స్ ఖాళీగా వున్నందున తనకు కేటాయించవలసినదిగా రోడ్డు వెడల్పులో పోయిన కొంత మందికి అందులో ప్లాట్లు కేటాయించినట్లు తెలిసినదనియు, కావున తనకు ప్లాట్ నెం.2103 మరియు 2104కు

బదులుగా 973, 974 ఇండ్లతో గల ప్లాట్స్‌ను కేటాయించవలసినదిగా మిగిలిన విలువ రూ.3,00,000/-లకు బాండ్స్ ఇప్పించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై ఎగ్జిక్యూటివ్ అథారిటీ ఆదేశముల ప్రకారం దరఖాస్తుదారునికి గతంలో కేటాయించిన 2103 మరియు 2104 ప్లాట్స్‌కి బదులుగా ఎల్‌పి. నెం.1/88లోని ఇండ్లతో గల ప్లాట్స్ నెం.973 మరియు 974లను దరఖాస్తుదారు శ్రీ లక్కిరెడ్డి చెన్నారెడ్డి గారికి కేటాయించుటపై మిగిలిన విలువకు T.D.R. బాండ్ జారీ చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-100236/08).

25/159- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ది.7-1-2010 గల జి.ఓ.యం.యస్. నెం.1 సి.ఏ., యఫ్ అండ్ సి.యస్. డిపార్టుమెంట్ నందు ప్రస్తుతము దీపం పథకము క్రింద మంజూరు చేయబడియున్న గ్యాస్ కనెక్షన్లను మరియు మంజూరు చేయబడి గ్యాస్ ఏజెన్సీల వారి వద్ద కనెక్షన్సు పెండింగ్ ఉన్న వాటిని రద్దుపరచుచూ ఉత్తర్వులు జారీచేసి భవిష్యత్‌లో సదరు పథకము క్రింద గ్యాస్ కనెక్షన్సు మంజూరు చేయుటకు అర్హతలను మార్పు చేయుచూ సదరు ఉత్తర్వులకు అనుబంధంగా సర్క్యులర్ ఆర్.ఐ.సి. నెం.7586/2010/C., dt.6-3-2010 ద్వారా ఈ దిగువ తెల్పిన కొత్త ఎంపిక విధానమును రూపొందించియున్నారు.

మర్చబడిన అర్హతల వివరములు:

1) దారిద్ర్య రేఖకు దిగువ యున్న కుటుంబములను, అంత్యోధయ, అన్నాయోజన మరియు అన్నపూర్ణ పథకముల క్రింద గుర్తించబడిన స్త్రీల కుటుంబములకు ప్రాధాన్యత యివ్వవలెను.
2) అత్యంత తక్కువ ఆదాయము కలిగి ఈ క్రింది తెలిపిన స్త్రీలు యజమానిగా వున్న కుటుంబములు:

(ఎ) వితంతువు, (బి) నయముకాని జబ్బుతో బాధపడుతున్న స్త్రీలు, (సి) అంగవైకల్యము కలిగిన స్త్రీలు, (డి) సరియైన జీవనాధారము లేని అనాధ స్త్రీలు, (యి) ప్రాచీన గిరిజన కుటుంబములకు చెందిన స్త్రీలు.

అర్హత కలిగిన కుటుంబములను / వ్యక్తులను గుర్తించి ఎంపిక చేయుటకు ఈ క్రింది విధానమును పాటించవలసియున్నది.

1. పై అర్హతలు కలిగిన కుటుంబములు యింతకు ముందే దీపం పథకము క్రింద గాని, సొంతముగా గాని గ్యాస్ కనెక్షను కలిగియుండరాదు.
2. నగరపాలక సంస్థ కమీషనరు గారు స్వయం సహాయక సంఘములతో/స్లమ్ స్థాయి సమాఖ్యలతో సమావేశము ఏర్పాటు చేసి అర్హత గల కుటుంబములు/వ్యక్తులను గుర్తించి ఎంపిక చేయుటకు తగు సూచనలు యివ్వవలెను.
3. గుర్తించబడిన కుటుంబము / వ్యక్తికి గ్యాస్ కనెక్షను యొక్క ఆవశ్యకతయుండి గ్యాస్ కనెక్షను తీసుకొనలేని స్థితిలో ఉండవలెను.
4. స్వయం సహాయక సంఘములతో/స్లమ్ స్థాయి సమాఖ్యలు సమావేశములు ఏర్పాటుచేసి సంబంధిత సోషల్ వర్కరు/కమ్యూనిటీ ఆర్గనైజర్ల ఆధ్వర్యములో సదరు సమావేశమునందు పాల్గొనిన అర్హత గల కుటుంబములను/వ్యక్తులను గుర్తించి ఎంపికచేసి పైన సూచించబడిన అర్హతల ప్రకారము సీనియారిటీ జాబితాలను తయారు చేయవలెను.
5. ఆ విధముగా గుర్తించబడి ఎంపిక చేయబడిన కుటుంబముల జాబితాలు సంబంధిత స్లమ్ స్థాయి సమాఖ్య వారి తీర్మానముతో కమీషనర్‌కు సమర్పింపబడవలెను.
6. శారీరిక అంగవైకల్యము కలిగిన వారికి 3% కోటా ఉండునట్లు సదరు కోటాలో మానసిక వికలాంగులకు మరియు హెచ్.ఐ.వి., క్షయ, క్యాన్సర్ వ్యాధులతో బాధపడుచున్న యజమానులు కలిగిన కుటుంబములకు ప్రాధాన్యత యివ్వవలెను.
7. ఆ విధముగా స్లమ్ స్థాయి సమాఖ్యల వారిచే తయారు చేయబడిన అర్హత కలిగిన కుటుంబముల జాబితాలను నగరపాలక సంస్థ కమీషనరు గారికి సమర్పించవలెను. సదరు జాబితాలను కమీషనరు గారు జిల్లా కలెక్టరు గారికి మరియు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గారికి సమర్పించవలెను. వారు సదరు జాబితాలను ప్రాజెక్టు డైరెక్టరు, ఐకెపి అర్బన్ వారి సమక్షములో ఆమోదించవలెను.

మరియు ఆ విధముగా ఆమోదించబడిన జాబితా నగరపాలక సంస్థ కమీషనర్ గారికి లబ్దిదారులు వారి మంజూరు ఉత్తర్వులు జారీ చేయుటకు పంపబడును.

8. లబ్దిదారులకు స్టవ్ మరియు ట్యూబ్‌కు సంబంధించిన ఖర్చులకు సంబంధించి అనుసరించవలసిన విధానములను జిల్లా కలెక్టరు గారు నిర్ణయించెదరు.

కనుక దీపం పథకం రివైజ్డ్ గైడ్ లైన్సు ప్రకారం అమలు చేయుటకుగాను జారీ చేయబడిన ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.1 కన్‌జ్యూమర్ ఎ ఫైర్స్, ఫుడ్ అండ్ సివిల్ సప్లయిస్ డిపార్టుమెంట్, తేది: 7-1-2010ను రికార్డు చేయు నిమిత్తం వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.U2-39773/2007).

26/160- కేంద్ర ప్రభుత్వం జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. ఫేజ్-1 నందు విజయవాడ నగరపాలక సంస్థలో బి.ఆర్.టి.ఎస్. ప్రాజెక్టు అమలు చేయుటకు రూ.152.64 కోట్లు మంజూరు చేసియున్నారు. రాష్ట్ర ప్రభుత్వము జి.ఓ.యం.యస్. నెం.564 యం.ఏ., ది.09-05-2007 నందు పరిపాలనా మంజూరు యిచ్చియున్నారు.

ఈ కారిడార్ 15.50 కి.మీ. పొడవు, వెడల్పు 30 మీటర్లు నుండి 60 మీటర్ల వరకు కలిగి, 40 బస్ స్టాప్‌లు, 21 ఫీడరు రోడ్లు, 17 జంక్షన్లుతో అభివృద్ధి పనులను చేపట్టబడినవి. ఈ పనులు వివిద దశలలో చురుకుగా జరుగుచున్నవి.

ఈ కారిడార్ మహాత్మా గాంధీ రోడ్డు, నేషనల్ హైవే, ఏలూరు రోడ్డు పడవల రేవు రోడ్డు వరకు, సత్యనారాయణపురం రైల్వే రోడ్డు, సి.కె. రెడ్డి రోడ్డు మరియు జి.ఎస్. రాజు రోడ్ల అభివృద్ధి చేపట్టడమైనది. ఈ రోడ్లతోపాటు ఫీడరు కారిడార్ అయినటువంటి మధురానగర్ నుండి సింగ్‌నగర్‌లోని పైపుల కంపెనీ వరకు రోడ్డు పనిని చేపట్టబడినది మరియు రైవస్ కాలువపై మధురానగర్ వద్ద వంతెన, ఏలూరు కాలువపై మరియు బుడమేరుపై మధురానగర్ వద్ద వంతెనలు చేపట్టబడి నిర్మాణ దశలో వున్నవి.

ఇదియునుగాక సింగ్‌నగర్ వద్ద రైల్వే లైన్ల క్రింద రోడ్డు అండర్ బ్రిడ్జి, కృష్ణలంక ఫైర్‌స్టేషన్ వద్ద సబ్-వే ను నిర్మించుటకు తగు చర్యలు తీసుకొనుట జరుగుచున్నవి. ఈ పనులు డి.పి.ఆర్.లో లేకపోయిననూ అవసరమైనవి కావున చేపట్టబడినవి. పైన తెలిపిన పనులతోపాటు బెంజ్ సర్కిల్ వద్ద ఫ్లై ఓవర్‌ను కార్పోరేషన్, నేషనల్ హైవే, రోడ్లు భవనముల శాఖ మరియు ఉడా (VUDA) సంస్థల సహకారముతో అభివృద్ధి చేయుటకు నిర్ణయం జరిగినది. మరియు ఇందులో ఏలూరు కాలువపై సీతన్నపేట వద్ద నాలుగు లేన్ల వంతెన పూర్తి కాబడినది.

ది.02-06-2010న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు మెమో నెం.8162/UBS/2010 M.A., నందు మంజూరు చేసిన బి.ఆర్.టి.ఎస్. ప్రాజెక్టుకు అదనముగా చేపట్టబడిన పనులతో రివైజ్డ్ డి.పి.ఆర్. ను తయారుచేసి పంపవలసినదిగా కోరియున్నారు. పైన తెలిపిన పనులను రివైజ్డ్ డిపి.ఆర్. నందు పొందుపరచి, ఆమోదము పొందిన రూ.152.64 కోట్లకు లోబడి తయారు చేయడం జరిగినది.

సదరు రివైజ్డ్ డి.పి.ఆర్.ను సమాచారం నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (Rc.No.E.E.-V - 164036/08).

27/161- మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు తేది: 9-5-2010 నాడు ఏర్పాటు చేసిన సమావేశములో గొల్లపూడి మరియు జక్కంపూడికి గ్రామమునకు చెందిన కొంత మంది స్థల యజమానులతో 60: 40 ప్రాతిపదిక గురించి మాట్లాడుట జరిగినది. ఆ విధముగా రెండు గ్రామములలో 500 ఎకరముల స్థలము 60:40 ప్రాతిపాదికన గుర్తించటమైనది. ఈ చర్చలలో స్థల యజమానులు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని BSUP Housing చేపట్టవలసినదిగాను, కర్మాగారములు, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ / స్కూల్ ఆఫ్ ప్లానింగ్ మరియు ఆర్కిటెక్చర్

సంస్థలను ఏర్పాటు చేయవలసినదిగా కోరినారు. మరియు నగరపాలక సంస్థ వారు శిల్పారామం, ఎగ్జిబిషన్ గ్రౌండ్సు, వాటర్ స్పోర్ట్సు మొదలగు కార్యక్రమములు BOT స్కీము ద్వారా PPP పద్ధతిన కూడా చేపట్టుటకు ప్రతిపాదించటమైనది. కనుక, ఈ క్రింద పేర్కొనబడిన చర్యలు చేపట్టవలసియున్నది.

(1) ప్రభుత్వము వారి అనుమతి పొందుట కొరకు సబ్-కలెక్టరు, విజయవాడ వారిని సదరు స్థల యజమానుల నుండి ఓనర్‌షిప్ డిటైల్స్ పొంది స్కీము అమలుపరచుటకు చర్యలు చేపట్టవలసియున్నది.
(2) నగరపాలక సంస్థ వారు పై తెలిపిన ల్యాండు పూలింగ్ స్కీముకు కాన్సెప్ట్ తయారు చేయగలందులకు డైరెక్టర్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ & ఆర్కిటెక్చర్, విజయవాడ వారిని కోరవలసియున్నది.
(3) గవర్నమెంటు వారిచే అప్రూవ్ కాబడిన గొల్లపూడి జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను ప్రకారము వి.జి.టి.ఎమ్. ఉడా వారు యిప్పటికే గొల్లపూడి నుండి అంబాపురం కలుపుతూ 100 అడుగుల యిన్నర్ రోడ్డు ఫార్మేషన్ చేయుటకు చర్యలు ప్రారంభించియున్నారు.

కనుక, ఆఫీసు వారు తెల్పిన చర్యలను ఆమోదించుచూ రికార్డు చేయగలందులకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-50300/04)

28/162- నగరపాలక సంస్థ పరిధిలో గల బుడమేరు వాగు, కృష్ణానది కరకట్టలపై గల వరద బాధితులను పునరావాసము కల్పించుటకు అలాగే ప్రభుత్వ స్థలముల ఆక్రమణదారులకు పునరావాసము కల్పించుటకు ప్రభుత్వం వారు JNNURM పథకము క్రింద బలహీన వర్గాల వారికి యిళ్ళు కేటాయించగలందులకు ప్రభుత్వం వారు G.O.Ms.No.315 MA dt.20-12-2006 నందు ప్రభుత్వము వారు 15000 యిళ్ళు మంజూరు చేసి యున్నారు. అలాగే G.O.Ms. No.152 M.A, dt.31-1-2008 నందు ప్రభుత్వము వారు 6752 యిళ్ళు మంజూరు చేసియున్నారు. ఆ విధముగా మొత్తము 28152 యిళ్ళ నిర్మాణము కొరకు మంజూరు చేసియున్నారు. ఆ ప్రకారముగా మంజూరైన యిళ్లలో 12608 యిళ్ళు నిర్మాణము చేపట్టుట జరిగినది. మిగిలిన 15544 యిళ్ళు నిర్మాణము చేయుటకుగాను స్థలము లేనందువలన నున్న గ్రామములో వక్ఫ్ బోర్డు వారికి సంబంధించిన క్వాజీ సర్వీసు ఈనాము భూమి ఆర్.ఎస్.నెం.852/1 నందు గల 70.46 ఎకరముల భూమిని JNNURM స్కీము క్రింద బలహీన వర్గాల వారికి కేటాయించుటకు చేపట్టిన యిళ్ళ నిర్మాణము కొరకు 70 : 30 బేసిస్ మీద అనగా 30% ల్యాండు ఓనరుకు డెవలప్‌మెంట్‌చేసి షాదిఖానా మరియు షాపింగు కాంప్లెక్సు నిర్మించి యిచ్చుటకు, 70% ల్యాండు యజమాని కార్పోరేషన్ వారికి గృహ నిర్మాణమున్నకై అప్పగించు పద్ధతిపై స్థలమును నగరపాలక సంస్థకు కేటాయించుటకు చర్యలు తీసుకొనవలసినదిగా శ్రీ జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి మరియు గవర్నమెంటు వారికి ఈ ఆఫీసు లేఖలు ఆర్‌సి.జి2-110550/2010, తేది: 26-5-2010 ద్వారా కోరడమైనది. వారి నుండి ఉత్తర్వులు యింకనూ రావలసియున్నవి.

కనుక, ఈ విషయములో ఆఫీసు వారు తీసుకున్న చర్యలను ఆమోదించుచూ రికార్డు చేయగలందులకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్‌సి.జి2-110550/10)

29/163- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఈ క్రింద పేర్కొనబడిన ప్రాంతములలో యస్.ఈ., ట్రాన్స్‌కో, విజయవాడ 33/11 కె.వి. సబ్ స్టేషన్‌ల నిర్మాణము కొరకు ఆయా ప్రాంతములలో స్థలము కేటాయించవలసినదిగా వారి లేఖ SE/O/VJA./Tech./SBE-1/D.No.604/9, dt.8-7-09లో కోరియున్నారు.

| వరుస సంఖ్య | సబ్-స్టేషన్ కొరకు స్థలము కావలసిన ప్రాంతము | సబ్-స్టేషన్ కొరకు గుర్తించబడిన స్థల వివరములు | స్థల వైశాల్యము | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | మొఘల్రాజపురం | రెవెన్యూ వార్డు నెం.11, బ్లాకు నెం.4, ఎన్.టి.ఎస్. నెం.94, మొఘల్రాజపురం | -- | ఈ స్థలమును నగరపాలక సంస్థ పార్కుగా అభివృద్ధి పరచినందున ఈ స్థలమును కేటాయించుటకు వీలుపడదు. |
| 2 | మధురా నగర్ | పసుపుతోట వాటర్ ట్యాంక్ ప్రక్కన | 600 చ.గ. | ఈ స్థలములో గల ఆక్రమణలు తొలగించి యివ్వబడునని తెలియజేయడమైనది. |
| 3 | పటమటలంక | ఎన్.ఎస్.ఎమ్. స్కూలు దగ్గర, పటమట. | 710 చ.గ. | ఈ స్థలము దర్శిపేట మెయిన్ రోడ్డు వద్ద ఉన్నందున కేటాయించవచ్చును. |
| 4 | పాయకాపురం | పాయకాపురం పోలీస్ స్టేషన్ దగ్గర, పాయకాపురం. | 750 చ.మీ. | ఈ స్థలమును రూ.37,85,760/-లు ట్రాన్స్‌కో వారు నగరపాలక సంస్థకు చెల్లించు నిబంధనపై ట్రాన్స్‌కో వారికి అప్పగించడమైనది. |
| 5 | సిద్దార్థ నగర్ | సిద్దార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజి దగ్గర, సిద్దార్థ నగర్ | -- | నగరపాలక సంస్థకు చెందిన స్థలము ఏమియూ లేదు. |
| 6 | భారతీనగర్ | శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, పంటకాలువ L.P.No.87/82 R.S.No.383/3B (P) మరియు 383/2B | 535.80 చ.మీ. | ఈ స్థలమును ట్రాన్స్‌కో వారికి కేటాయించవచ్చును. |

ఎన్.హెచ్.-5 రోడ్డు యిరు ప్రక్కలా విజయవాడ నగరపాలక సంస్థ వారికి ఎటువంటి స్థలములు లేనందువలన అలాగే పైన పేర్కొనబడిన ప్రాంతములలో స్థలములు కేటాయించుచున్నందున గుణదలలో గల 20 ఎకరముల Transco వారి స్థలము అభివృద్ధి పనుల నిమిత్తం కార్పోరేషన్‌కు కేటాయించవలసినదిగా చర్యలను చేపట్టవలనని జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి ఈ ఆఫీసు లేఖ ఆర్.ఓ.సి. నెం. జి2-101546/09, తేది: 13-5-2010 నందు కోరడమైనది.

కనుక ఆఫీసు వారు తీసుకున్న చర్యలను ఆమోదించుచూ రికార్డు చేయగలందులకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.ఓసి.జి2-101546/09).

30/164- ప్రభుత్వం వారు వారి మెమో నెం.10118/UBS/2009 ఎమ్.ఏ., తేది: 7-7-09 నందు JNNURM స్కీములో విజయవాడ గ్రామీణ మండలాలలో యిళ్ల నిర్మాణము చేపట్టవలసినదిగా కోరినారు. దరిమిలా గన్నవరం మండలం వెదురు పావులూరు గ్రామములో సర్వే నెం.51, 59, 60, 61, 62, 64, 73, 74, 75, 76, 77 లలో గల 121.09 ఎకరముల భూమి ఎక్వైరు చేయుటకు ప్రతిపాదించడమైనది. దరిమిలా లాండ్ ఎక్విజిషన్ ఆఫీసరు అయిన R.D.O., నూజివీడు వారు 120.61 ఎకరముల లాండ్ ఎక్విజిషన్ కొరకు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ చేయుటకు చర్యలు చేపట్టడమైనది.

అదే విధముగా గన్నవరం మండలం వెదురు పావులూరు గ్రామములో సర్వే నెం.66, 68, 69, 70, 71, 72, 573, 572, 571 లలో గల ఎకరములు 81.71 భూమిని JNNURM స్కీములో యిళ్ల నిర్మాణము కొరకు ఎక్వైర్ చేయుటకు ప్రతిపాదించడమైనది. ఆ విధముగా లాండ్ ఎక్విజిషన్ ఆఫీసరు ఎకరములు 81.71 భూమి ఎక్విజిషన్ కొరకు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వార్తా పత్రికలలో ప్రచురించటమైనది. తదుపరి ఈ ప్రాంతములలో లాండ్ ఎక్విజిషన్ కొరకు మరియు JNNURM స్కీములో BSUP అమలు చేయుటకు రూ.50 కోట్లు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ నుండి కేటాయించవలసినదిగా ఈ ఆఫీసు లేఖ G2-137890/09, dt.27-1-2010లో శ్రీ కృష్ణా జిల్లా కలెక్టరు వారిని కోరటమైనది.

మరియు వెదురు పావులూరు గ్రామమునకు చెందిన కొంత మంది భూమి యజమానులు లాండ్ ఎక్విజిషన్‌ను వ్యతిరేకించుచూ హైకోర్టులో W.P.No.17994/2009 ను దాఖలు చేసియున్నారు. గౌరవ హైకోర్టు వారు ది.2-2-2010న W.P. పరిష్కరించుచూ పిటీషనర్లను వారి అభ్యంతరములు చట్టము నందలి సెక్షన్-5ఎ క్రింద కాంపిటెంట్ అధికారి (భూ సేకరణ అధికారి) జరుపు విచారణ యందు దాఖలు చేయవలసినదిగా ఆదేశించియున్నారు. ఈ విషయమై తగు చర్యలు ఆర్.డి.ఓ., నూజివీడు (భూ సేకరణ అధికారి) వారిచే తీసుకొనబడుచున్నవి.

కనుక, ఈ విషయములో ఆఫీసు వారు తీసుకున్న చర్యలను ఆమోదించుచూ రికార్డు చేయగలందులకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి2-137890/2009)

31/165- డబ్ల్యూ.పి. నెం: 26365/2005 నందు హైకోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు సెక్రటరీ, పట్టణ పరిపాలనా మరియు అభివృద్ధి శాఖ, ఛైర్మన్‌గా మరియు డైరెక్టర్ జనరల్, ఫైర్ మరియు ఎమర్జెన్సీ సర్వీసెస్ డిపార్టుమెంటు, వైస్ ఛైర్మన్, హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ, కమీషనరు, గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషను మరియు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ నేషనల్ అకాడమి ఆఫ్ కనస్ట్రక్షన్ నుండి నిపుణులు మెంబర్లుగా ఎన్.ఓ.సి.(NOC) లేకుండా నిర్మించిన మరియు ఇతర చట్టములను నతిక్రమించి నిర్మించిన భవనములు గురించి చర్చించి తగు సూచనలు ఇచ్చు నిమిత్తము హై పవర్ కమిటీని ఏర్పాటు చేయడమైనది.

సదరు హై పవర్ కమిటీ సూచనల ననుసరించి, స్థానిక సంస్థల యందు ఏ.పి. ఫైర్ సర్వీసెస్ యాక్టు, రూలు-13 క్రిందకురాని అన్ని బిల్డింగు ప్లానులను పరిశీలించి, తదుపరి పీరియాడికల్‌గా సదరు భవనములను మరియు ప్రమాదకరమైన ఇతర ప్రాంతాలను ఇన్స్పెక్టు చేయునిమిత్తము ఫైర్ ప్రివెన్షన్ విభాగములను విజయవాడ నగరపాలక సంస్థ నందు ఏర్పాటు చేస్తూ జి.ఓ.యం.యస్.నెం: 61, తేది: 21-02-2009 నందు ఉత్తర్వులు జారీ చేసినారు.

సదరు జి.ఓ. నందు ఏ.పి. ఫైర్ మరియు ఎమర్జెన్సీ సర్వీసెస్ డిపార్టుమెంటు నుండి రీజనల్ ఫైర్ ఆఫీసరు హోదా నందు ఒకటి పే స్కేలు 12385 - 27750, డివిజనల్ ఫైర్ ఆఫీసరు హోదా నందు ఒకటి పే స్కేలు 10285 - 24200, స్టేషన్ ఫైర్ ఆఫీసరు హోదా నందు ఒకటి పే స్కేలు 6675 - 15500 మొత్తము 3 సూపర్ న్యూమరీ పోస్టులను మంజూరు చేసినారు. సదరు పోస్టులకు ఏ.పి. ఫైర్ మరియు ఎమర్జెన్సీ సర్వీసెస్ డిపార్టుమెంటు అధికారులను డిప్యూటేషనుపై ఒక సంవత్సర కాలమునకు నియమించడము జరుగుతుంది. వారి జీత భత్యములను విజయవాడ నగరపాలక సంస్థ నిధుల నుండి చెల్లించవలసియున్నది.

తదుపరి జి.ఓ.యం.యస్. నెం: 172, తేది: 17-04-2010 నందు సదరు అగ్నిమాపక నిరోధక విభాగమును ది.21-02-2010 నుండి ది.20-02-2011 వరకు మరియొక సంవత్సరము పైన పేర్కొన్న 3 పోస్టులతో కొనసాగించుచూ ఉత్తర్వులిచ్చినారు. సదరు పోస్టులందు డిప్యూటేషనుపై నియమించబడ్డ అధికారుల జీత భత్యములను విజయవాడ నగరపాలక సంస్థ నిధుల నుండి చెల్లించవలసియున్నది.

సదరు ప్రభుత్వ ఉత్తర్వులను సమాచార నిమిత్తము మరియు రికార్డు నిమిత్తము కౌన్సిలు వారి ముందుంచడమైనది. (C1-129114/2009)

32/166- భారత ప్రభుత్వము వారు మురికివాడల రహిత నగరముగా అభివృద్ధి పరచుటకుగాను రాజీవ్ ఆవాసయోజన పథకమును ప్రవేశపెట్టియున్నారు. సదరు పథకము అమలును పర్యవేక్షించుటకుగాను రాష్ట్రస్థాయి సాంకేతిక విభాగమును మరియు రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయుటకు G.O.Ms.No.188 M.A., ది.01-05-2010న G.O. ను జారీ చేసియున్నారు.

సదరు G.O. ను కౌన్సిల్ వారి పరిశీలనార్ధము మరియు రికార్డు కొరకు ఉంచడమైనది. (Rc.G4-124271/2010).

33/167- ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.212, ది.22-04-1994 నందు ది.25-11-1993 నాటికి కనీసము 5 సంవత్సరముల నుండి పనిచేయుచున్న దినసరి వేతనము/ఎన్.యం.ఆర్./కన్‌సాలిడేటెడ్ పే వారు సదరు ది.25-11-1993 నాటికి కొనసాగుచున్న యెడల వారి యొక్క సర్వీసులను రెగ్యులరైజ్ చేయవచ్చునని (ఇతర నిబంధనలకు లోబడి)పేర్కొనియున్నారు.

ఆ ప్రకారము అర్హత కలిగిన, విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న 29 మంది ఫుల్ టైమ్ / కంటింజెంటు సిబ్బందిని రెగ్యులరైజ్ చేయవలసినదిగా ప్రభుత్వ వారికి సిఫార్సు చేయడమైనది.

అందుపై ప్రభుత్వము వారు జి.ఓ.ఆర్.టి. నెం.280, ది.10-03-2010 నందు అర్హత కలిగిన 7 మంది ఫుల్ టైమ్ కంటింజెంటు వర్కర్లను రెగ్యులరైజ్ చేయగా, సదరు జి.ఓ.ను కౌన్సిల్ వారి ముందు రికార్డు చేయు నిమిత్తమై ఉంచి కౌన్సిల్ వారు ఆమోదించిన పిమ్మట పై 7 గురు కంటింజెంటు వర్కర్లకు రెగ్యులరైజ్ ప్రొసీడింగ్స్ ఇవ్వడమైనది.

తదుపరి ప్రభుత్వము వారు తమ జి.ఓ.ఆర్.టి. నెం.453, ది.23-04-2010 నందు ఇంకనూ అర్హత కలిగిన ఈ దిగువ తెలిపిన 19 మంది ఫుల్ టైమ్ కంటింజెంటు వర్కర్లను పి.హెచ్. వర్కర్లుగా రెగ్యులరైజ్ చేయుచూ జి.ఓ. జారీ చేసియున్నారు.

| Sl. No. | Name of the Full Time Contingent Worker | Father/ Husband | Present place of working | Educational Qualifica-tions | Remarks |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1. | T.Bharathi | D/o.V.John Bhushanam | BSRMC School, Mogalrajpuram. | 3rd Class | PH Worker |
| 2. | Katuri Vijaya | W/o.K. Babu Rao | Prasanthi Public School, Satyanarayanapuram | 4th Class | PH Worker |
| 3. | Tanari Savithri | W/o. Kanna Rao | SKRMRMCH School, Suryaraopet. | 3rd Class | PH Worker |
| 4. | Shaik Jhanbee | D/o.Shaik Habibulla | Tammina Potha Raju VMC School. | 3rd Class | PH Worker |
| 5. | Nallapu Kamalamma | D/o.Nallapu Aseervadam | Spl. M.C. School, Poornanandampet. | 5th Class | PH Worker |
| 6. | Hussainbee | W/o. Shaik China Bude | SSBSMC School, Vidyadharapuram. | 3rd Class | PH Worker |
| 7. | Tammina Ammaji | W/o. (Late) T.Hanumantha Rao | Mpl. Corpn. Urdu School, Poornanandampet. | 4th Class | PH Worker |
| 8. | Gudela Ravanamma | G. Pydi Babu | S.B.A.M.C. Up. School, Kothapet. | 3rd Class | PH Worker |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| 9. | Dulam Lakshmi | Sahadeva | GSRMC High School, Mutyalampadu | 3rd Class | PH Worker |
| 10. | Kalapala Gresamma | W/o. Moshe Rao | TSRMC Ele. School, Ranigarithota. | 2nd Class | PH Worker |
| 11. | Yerukapati Nagamani | Yerukapati Prakasa Rao | SKSRMC Ele. School, Bhavanipuram | 2nd Class | PH Worker |
| 12. | Pankam Prameela | W/o. Krishna Rao | PLSMC Ele. School, K.L.Rao Nagar. | 3rd Class | PH Worker |
| 13. | Jeharabee | W/o. (Late) Rahim | HSGS Urdu School, Bhavanipuram. | Read and Write in Urdu only | PH Worker |
| 14. | Hasibunnisa | D/o. Shaik Hussain | MA.Khuddus M.C.Ele. School, Bhavanipuram. | 2nd Class | PH Worker |
| 15. | S. Mangamma | A. Bakkaiah | Mpl. Corpn. Ele. School, Gunadala. | 5th Class | PH Worker |
| 16. | Shaik Habibunnisa | D/o. (Late) Shaik Mebabullah | DSMC School, Patamata. | 2nd Class | PH Worker |
| 17. | P. Jayamma | W/o. (Late) Chandraiah | Chalasani Venkata Ratnam M.C. Ele. School, Brahmanandareddy Nagar. | 3rd Class | PH Worker |
| 18. | K. Durgamba | W/o. (Late) K. Appa Rao | S.K.R.M.C.Ele. School Urmila Nagar. | 2nd Class | PH Worker |
| 19. | Muttakapu Sattemma | D/o. Lingaiah | G.D.E.T.M.High School, Patamata. | 2nd Class | PH Worker |

సదరు జి.ఓ.ను కౌన్సిల్ వారి ముందు రికార్డు నిమిత్తము ఉంచుటకు మరియు పై తెలిపిన వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయుటకు కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి6-10143/2004).

34/168- 9వ పే-రివిజన్ కమీషన్ సిఫార్సులను అనుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ఉద్యోగులకు మంజూరు చేసిన వివిధ అలవెన్సులను పెంచుతూ మరియు ఉద్యోగుల సంక్షేమమునకు సంబంధించి ఈ క్రింది ఉత్తర్వులను జారీ చేసినారు.

1) జి.ఓ.యం.యస్ నెం.93, ఫైనాన్స్ (పి.సి.-II) డిపార్టుమెంటు ది.03.04.2010 నందు రివైజుడు పే స్కేల్సు, 2010కు సంబంధించి ఆటోమాటిక్ అడ్వాన్సుమెంటు పథకము వర్తింపజేయుచూ ఉత్తర్వులిచ్చినారు.

2) జి.ఓ.యం.యస్ నెం.95, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ (టి.ఏ) డిపార్టుమెంటు ది.06.04.2010 నందు టైపిస్టు / స్టెనోగ్రాఫర్ పోస్టులకు స్పెషల్ పే ను ది.01.04.2010 నుండి పెంచినారు.

3) జి.ఓ.యం.యస్ నెం.97, ది.06.04.2010 ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ (టి.ఏ) డిపార్టుమెంటు నందు డ్రైవర్లకు స్పెషల్ పే ను పెంచుతూ మరియు అదనముగా మరికొన్ని పోస్టులను వర్తింపజేయుచూ ఉత్తర్వులిచ్చినారు. ఈ ఉత్తర్వులు ది.01.04.2010 నుండి అమలులోనికి వచ్చును.

4) జి.ఓ.యం.యస్ నెం.104, ది.06.04.2010 ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ (టి.ఏ) డిపార్టుమెంటు నందు రేషను అలవెన్సును వివిధ డిపార్టుమెంటులయందు పనిచేయు ఉద్యోగులకు ది.01.04.2010 నుండి పెంచుతూ ఉత్తర్వులిచ్చినారు.

5) జి.ఓ.యం.యస్ నెం.107, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ (టి.ఏ) డిపార్టుమెంటు ది.07.04.2010 నందు హైదరాబాదు, సికింద్రాబాదు నగరములందు ఆంధ్రప్రదేశ్ హై కోర్టు, ఏ.పి.ఏ.టి. మరియు యితర కోర్టు, ప్రభుత్వ న్యాయవాదుల ఆఫీసులకు వెళ్లు సందర్భమున ఉద్యోగులకు అగు ప్రయాణ భత్యమును ది01.04.2010 నుండి పెంచుతూ ఉత్తర్వులిచ్చినారు.

6) జి.ఓ.యం.యస్ నెం.108, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ (టి.ఏ) డిపార్టుమెంటు ది.07.04.2010 నందు మోటారు కారు / మోటారు సైకిల్ / బై సైకిలు మెయింటెనెన్స్ నిమిత్తము యిచ్చు అలవెన్సులు మరియు అంగవైకల్యము మరియు గుడ్డితనము కలిగిన ఉద్యోగులకు ప్రయాణభత్యములను ది.01.04.2010 నుండి పెంచుతూ ఉత్తర్వులు లిచ్చినారు.

7) జి.ఓ.యం.యస్ నెం.117, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ (టి.ఏ) డిపార్టుమెంటు ది.07.04.2010 నందు శానిటరీ మేస్త్రీలకు సూపర్‌వైజరీ ఎలవెన్సు ది.01.04.2010 నుండి పెంచుతూ ఉత్తర్వులు లిచ్చినారు.

8) జి.ఓ.యం.యస్ నెం.128, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ (టి.ఏ) డిపార్టుమెంటు ది.17.04.2010 నందు బదిలీ ప్రయాణభత్యమును ది.01.04.2010 నుండి పెంచుతూ ఉత్తర్వులు లిచ్చినారు.

9) జి.ఓ.యం.స్ నెం.151, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ (టి.ఎ) డిపార్టుమెంటు ది.04.05.2010 నందు యల్.టి.సి. సౌకర్యము క్రింద రాష్ట్రము నందు చివరి పాయింట్ వరకు క్లయిమ్ చేయు కండీషన్‌పై దేశమునందలి ఏదేనీ ప్రాంతమునకు వెళ్లుటకు అనుమతించుచూ మరియు ఇతర బెనిఫిట్స్‌ను మంజూరు చేయుచూ ఉత్తర్వులు లిచ్చినారు. అధికారిక ప్రయాణములందు విమానయానము చేయుటకు అర్హత కలిగిన ఉద్యోగులు, యల్.టి.సిపై విమానయానము చేయుటకు అనుమతించినారు. ఈ ఉత్తర్వులు ది.04.05.2010 నుండి అమలులోనికి వచ్చును.

10) జి.ఓ.యం.యస్ నెం.152, ఫైనాన్స్ (FR-I) డిపార్టుమెంటు ది.04.05.2010 నందు వివాహిత మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవును 120 రోజుల నుండి 180 రోజుల వరకు పెంచుతూ ఉత్తర్వులు లిచ్చినారు. ఈ ఉత్తర్వులు ది.04.05.2010 నుండి అమలులోనికి వచ్చును.

11) జి.ఓ.యం.యస్ నెం.153, ఫైనాన్స్ (FR-I) డిపార్టుమెంటు ది.04.05.2010 నందు సుపీరియర్ సర్వీసు నందలి ప్రభుత్వ ఉద్యోగులకు ఏకకాలమున మంజూరు చేయదగిన ఆర్జీతపు సెలవు పరిమితిని 120 దినముల నుండి 180 దినములకు వరకు పెంచుతూ ఉత్తర్వులు లిచ్చినారు. ఈ ఉత్తర్వులు ది.04.05.2010 నుండి అమలులోనికి వచ్చును.

12) జి.ఓ.యం.యస్ నెం.154, ఫైనాన్స్ (FR-I) డిపార్టుమెంటు ది.04.05.2010 నందు అర్ధజీతము సెలవును పదవీ విరమణ అనంతరము నగదుగా మార్చుకొనుటకు అనుమతించినారు. ఆర్జితపు సెలవు + అర్ధజీతపు సెలవును కలిపి 300 దినముల పరిమితికి లోబడి నగదుగా మార్చుకొనవచ్చును. ఈ ఉత్తర్వులు ది.4-5-2010 నుండి అమలులోనికి వచ్చును.

13) జి.ఓ.యం.యస్ నెం.155, ఫైనాన్స్ (FR-I) డిపార్టుమెంటు ది.04.05.2010 నందు టి.బి / లెప్రసీ / క్యాన్సర్ / మెంటల్ ఇల్‌నెస్ / హృద్రోగము / కిడ్నీలకు సంబంధించిన వ్యాధులకు చికిత్స పొందుతూ అసాధారణ సెలవు నందున్న నాన్ గెజిటెడ్ / లాస్ట్ గ్రేడ్ సర్వీసు నందున్న ఉద్యోగులకు ఎక్స్-గ్రేషియా చెల్లింపుకు మూల వేతన పరిమితులు మరియు వివిధ రివైజుడు పే స్కేల్సు నందు చెల్లించుచున్న ఎక్స్‌గ్రేషియా పరిమితులు పెంచుతూ ఉత్తర్వులిచ్చినారు.

పై ప్రభుత్వ ఉత్తర్వులు రికార్డు చేయుటకు మరియు అమలుపరచుటకు కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్‌సి.సి1-111204/2010)

శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

35/169- P.W.D. Grounds లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ నందు వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటుచేసి వ్యాపారం నిర్వహించుచున్నారు. వారి దగ్గర D & O Trade Licence Fees వసూలు చేయగలరని ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కోగంటి విమల కుమారి, 13వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

36/170- సర్కిల్-3 ఆఫీసు పటమటలో వున్న కార్యాలయములో వున్న ఆఫీసు పూర్తిగా అన్ని విభాగాల అధికారులతో ఉండవలసిన ఆఫీసు పెట్టిన ఉద్దేశ్యం నీరు కారిపోయినది. ఏ విధమైన ఆలోచనలతో అప్పుడు ఏర్పాటు చేసిన విధముగా ప్రజలకు అందుబాటులో అన్ని విభాగాల అధికారులు పూర్తి కాలము ఉండునట్లు చర్యలు తీసుకొనవలసినదిగా కమీషనరు గారిని చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

37/171- "ఆదరణ కోల్పోతున్న ఆవాస గృహం" 1998లో నగరానికి వచ్చిన వారు స్థిరపడే వరకు తలదాచుకొనే వెసులుబాటుకు ఏర్పరచిన వసతి గృహంను గురించి ఒక దినపత్రికలో 25-04-2010వ తేదీన వసతులు లేమిని గురించి శిధిలావస్థ గురించి కథనం వ్రాసినారు. ఎంతో మంచి ఉద్దేశ్యముతో ఏర్పరచిన "ఆవాస గృహం" సంపూర్ణ వసతులతో ఏర్పరచి దీనికి AE స్థాయి అధికారిని కేర్‌టేకర్‌గా ఏర్పరచి పట్టణమునకు వచ్చు వ్యక్తులు ఉపయోగించుకొనుటకు వసతులు సంపూర్ణముగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

38/172- నగరములో వాటర్ సరఫరా మరియు U.G.D. నిర్మాణం చాలా వరకు అమలులోనికి వచ్చినందున వాటిపై వచ్చే ఫిర్యాదులను అన్ని దినాలలోను తక్షణం పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోగలందులకు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పెన్మెత్స దుర్గాభవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

39/173- నగరపాలక సంస్థ పరిధిలో క్రీడా ప్రాంగణాలలో క్రీడాకారుల అవసరాల కనుగుణంగా మౌలిక వసతులు కల్పించవలసినదిగా కోరుతూ ప్రతిపాదన.

40/174- నగరపాలక పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫాం ఇవ్వగలందులకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా, విద్యా సంవత్సరానికి ప్రారంభ దశలోనే పాఠ్య పుస్తకాలను మంజూరు చేయవలసిందిగా కోరుతూ ప్రతిపాదన.

శ్రీ నడకుదిటి సుబ్బరాజు, 12వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

41/175- స్థానిక 12వ డివిజన్‌లోని ఈ క్రింది డోర్ నెంబర్లు: 68-2-14 టు 68-2-19/2 గలవీధికి నల్లూరు సుబ్బారావు వీధిగా నామకరణం చేయవలసినదిగా ఆ వీధిలోని ప్రజలు కోరియున్నారు. కావున ఆ వీధికి నల్లూరు సుబ్బారావు వీధిగా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

42/176- స్థానిక 12వ డివిజన్‌లోని ఈ క్రింది డోర్ నెంబర్లు: 64-3-1 to 64-3-17, 63-1-5 to 63-1-7 & 63-2-6, 64-5-1 to 64-5-5 గల వీధికి గతంలో ఏ పేరు లేనందున, సదరు వీధికి కొమ్మ పూర్ణచంద్ర రావు వీధిగా నామకరణము చేయవలసినదిగా ఆ వీధిలోని ప్రజలు కోరియున్నారు. కావున ఆ వీధికి కొమ్మ పూర్ణ చంద్ర రావు వీధిగా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

43/177- 14వ డివిజన్‌లోని గీతానగర్ అడ్డ కట్ట సుమారు 50 అడగుల రోడ్డు ఉన్నందున సదరు రహదారి ద్వారా పోలీసు కాలనీ మరియు భూపేష్ గుప్తా నగర్ పరిసరాల ప్రజలు రాకపోకలు జరుగుతున్నందున, సదరు రోడ్డున వున్న ఎలక్ట్రికల్ స్తంభములకు ఎస్‌వి. ల్యాంపులు వేయవలసినదిగా ప్రతిపాదన.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

44/178- విజయవాడ నగర కార్పోరేషన్ పరిధిలో ఎలక్ట్రికల్ పనిచేయు నిమిత్తము వాడబడుచున్న పాత జీప్ లేడర్‌లను తీసివేసి, 3 సర్కిల్స్‌కి మూడు హైడ్రాలిక్ జీప్ లేడర్‌లు కొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ అడపా శేషగిరి, 22వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

45/179- 22వ డివిజన్‌లో గల నెహ్రూ నగర్ డొంక రోడ్డు మొదటి భాగములో స్వర్గీయ Dr. Y.S.Rajasekhar Reddy గారి మరియు స్వర్గీయ V.M. Ranga గారి విగ్రహం ఏర్పాటు చేయడం కొరకు మా డివిజన్‌లో గల పెద్దల సమక్షములో కోరియున్నారు. కావున పర్మిషన్ ఇప్పించవలసినదిగా కోరుచున్నాను.

46/180- 22వ డివిజన్‌లో గల నల్లగేటు సెంటర్ డౌన్‌లో ట్రాఫిక్‌నకు ఎటువంటి అభ్యంతరం లేనందున అక్కడ స్థానిక పెద్దలు కోరియున్నారు. కావున Dr. Y.S.Rajasekhar Reddy గారి విగ్రహం ఏర్పాటుకు పర్మిషన్ ఇప్పించవలసినదిగా కోరుచున్నాను.

శ్రీమతి యం.వి. రత్నబిందు, మేయరు గారి ప్రతిపాదన:-

47/181- శ్రీ మండలి బుద్ధ ప్రసాద్, మాజీ మంత్రివర్యుల అర్జీ మేరకు ఈ క్రింది తెల్పిన విధముగా ప్రతిపాదించుచున్నాను.

తెలుగు పాటయే ప్రతి రూపంగా జీవించి వేలాది సినీ గీతాలు రచించి చరితార్థులైన శ్రీ వేటూరి సుందరరామ మూర్తి ఇటీవల దివంగతులైనారు. కృష్ణా జిల్లా పెదకళ్లేపల్లిలో జన్మించి విజయవాడ SRR CVR కళాశాలలో పట్టభద్రులైన శ్రీ వేటూరి, మన జిల్లా వారు కావడం గర్వదాయకమైన విషయం. విజయవాడ నగరముతో అత్యంత అనుబంధం వున్న శ్రీ వేటూరి సుందరరామ మూర్తి విగ్రహాన్ని నగరంలో నెలకొల్పాలని కృష్ణా జిల్లా రచయితల సంఘం భావిస్తుంది. కావున తుమ్మలపల్లి క్షేత్రయ్య కళా క్షేత్ర ప్రాంగణంలో స్వర్గీయ "వేటూరి సుందరరామమూర్తి" విగ్రహ ప్రతిష్టకు అనుమతించవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ మరియు
శ్రీ కోరాడ రామ్మోహన రావు, 24వ వార్డు మెంబర్ గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన-

48/182- కృష్ణలంక 24వ డివిజన్ పరిధిలో వున్న ఎలక్ట్రికల్ క్రిమిటోరియం "చిమ్నీ" (పొగ గొట్టం) పడిపోయేందుకు సిద్ధంగా వున్న విషయంపై ఇటీవల జరిగిన "ప్రజాపథం" లో కూడా మెమోరాండం ఇవ్వడం జరిగింది. అయినా చర్యలు తీసుకొన్న దాఖలాలు లేవు. ఇదేగాకుండా చిమ్నీలో నుండి వెలువడుతున్న ధూళి, రజనువంటి అవశేషాలు ఆ ప్రాంతవాసులను తీవ్ర యిబ్బందులకు గురి చేస్తున్న విషయం కౌన్సిల్‌లో అనేకమార్లు చర్చించినా శాశ్వత పరిష్కారానికి నోచుకోలేదు. నిపుణుల కమిటీ సూచించిన రిపోర్టును అమలు జరిపే స్థితి లేదు. కావున పడిపోయేందుకు సిద్ధంగావున్న చిమ్నీ (పొగ గొట్టం) ని పరిరక్షించేందుకు, నిపుణుల కమిటీ సూచించిన పద్ధతిని అమలు జరిపేందుకు తగు చర్యలు

తీసుకోవలసిందిగాను, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాల్సిందిగాను కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

49/183- విజయవాడ వన్ టౌన్ ప్రాంతంలో నివసిస్తున్న దళిత, క్రిస్టియన్స్ రేల్వే, తదితర ఉద్యోగ కార్మికుల అసోసియేషన్లు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గారి విగ్రహంను నైజాం గేటు సెంటర్ అవుట్ ఫాల్ డ్రైయిన్ ప్రహరీ గోడ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో (ట్రాఫిక్‌కి ఎలాంటి అంతరాయం లేని ప్రదేశంలో) ఏర్పాటు చేయుటకు అనుమతి కోరివున్నారు.

కావున నైజాంగేటు సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహంను ఏర్పాటు చేయుటకు తగిన అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ మరియు శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదనలు-

50/184- విజయవాడ వన్ టౌన్‌లోని వివిధ ప్రాంతాలలో ఉన్న అవుట్‌ఫాల్ డ్రైయిన్ల మురుగునీరు సక్రమంగా ప్రవహించక, విపరీతంగా సిల్టు పేరుకుపోయి వర్షాలకి రోడ్లపై వర్షం నీరు పొంగి ప్రవహిస్తున్నది. దీనివలన వన్ టౌన్ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురియగుచున్నారు. ఇటీవల పడిన "లైలా" తుఫానుకి నైజాంగేటు చుట్టు ప్రక్కల ప్రాంత మంతయూ వర్షం, మురుగునీరు నిల్వవుండి ఆయా ప్రాంత నివాస ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురిఅయినారు. కావున నైజాంగేటు వద్ద వున్న అవుట్‌ఫాల్ డ్రైయిన్ నందున్న సిల్టుని పూర్తిగా తొలగించుటకు భవిష్యత్తులో మురుగునీరు నిల్వ వుండకుండా ఉండునట్లు ప్రత్యామ్నాయంగా ఆధునిక సాంకేతిక పద్ధతులలో అవుట్ ఫాల్ డ్రైయిను నిర్మాణమునకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

51/185- విజయవాడ వన్ టౌన్ ప్రాంత డివిజన్లలో భూగర్భ డ్రైనేజి పైపు లైన్లు ఏర్పాటు నిమిత్తం త్రవ్విన రోడ్లు కొండ ప్రాంత మెట్లను వెంటనే పునర్నించుటకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి త్వరగా పనులు పూర్తి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

52/186- నగరంలోని కొండ ప్రాంతమందున్న డివిజన్ల యందు అవసరమైన ప్రాంతాలలో రిటైనింగ్ వాల్సు లేకపోవడం వలన వర్షం పడిన ప్రతిసారీ ఏదో ఒక ప్రాంతంలో కొండరాళ్ళు నివాస గృహాలపై పడి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరుగుచున్నది. కావున ఆయా డివిజన్ల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురిఅవుచున్నారు. కావున ప్రమాదాల నివారణకు నగరంలో కొండ ప్రాంతాలలో అవసరమైన ప్రాంతాలలో రిటైనింగ్ వాల్సు నిర్మాణం చేయుటకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి నిర్మాణ పనులు పూర్తి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

53/187- నగరంలో ఇళ్ళులేని పేదలకు ఇళ్ళు కేటాయించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

54/188- 37వ డివిజన్ గొల్లపాలెంగట్టు కొండ ప్రాంతములో వున్న మంచినీటి రిజర్వాయర్ ద్వారా మంచినీటి సరఫరా సరిపోవటం లేదు. కావున మరొక మంచినీటి రిజర్వాయర్ నిర్మించవలసినదిగా కోరుతున్నాను.

55/189- 37వ డివిజన్ మరుపిళ్ళ చిట్టి స్కూల్ నందు ఆవరణలో యువకులు దేహధారుడ్యానికి ఆరోగ్యానికి, వ్యాయామశాల ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

56/190- 59వ డివిజన్ N.S.C. బోస్ నగర్ (కండ్రిక కాలనీ) నందు S.C., S.T., B.C., కులాలకు చెందిన ప్రజలు ఎక్కువగా నివసిస్తూ నగరపాలక సంస్థచే పునరావాసం కల్పించబడిన స్లమ్ ప్రాంతంగా వున్నది. ఇక్కడ ప్రజలు నిరుపేద, మధ్య తరగతి ప్రజలకి నగరపాలక సంస్థచే పూర్తి మౌలిక సదుపాయాలు కల్పించవలసి వున్నది. గతంలో అనేకసార్లు N.S.C. బోస్ నగర్ నందు రీడింగ్ రూము మరియు యువతీ యువకుల వ్యాయామం కొరకు జిమ్ బిల్డింగ్స్ ఏర్పాటు చేయాలని విన్నవించగా కార్యరూపందాల్చబడలేదు. కావున వెంటనే N.S.C. బోస్ నగర్ నందు రీడింగ్ రూము మరియు జిమ్ బిల్డింగ్స్ నిర్మాణం చేయుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

57/191- విజయవాడ నగరంలో వివిధ డివిజన్లలో దీపం పథకం ద్వారా గ్యాస్ మంజూరు చేయుచూ గుర్తింపు రశీదులు యిచ్చిన వారికి ఇప్పటి వరకు గ్యాస్ కనెక్షన్లు జారీ చేయలేదు. కావున గుర్తింపు రశీదులున్న ప్రతి ఒక్కరికీ వెంటనే గ్యాస్ కనెక్షన్లు యివ్వవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

58/192- విజయవాడ నగరంలో అభయహస్తం పెన్షన్లు మంజూరులో జాప్యం నివారించి ప్రతి నెలా పెన్షన్లు చెల్లించునట్లు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

59/193- 59వ డివిజన్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్ (కండ్రిక కాలనీ) నందున్న శ్రీ బివి. సుబ్బారెడ్డి నగరపాలక సంస్థ ఎలిమెంటరీ స్కూలు, రేకుల షెడ్డుతో ఏర్పాటు చేయడం వలన చిన్న చిన్న విద్యార్థులు ఎండ వేడిమికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ రేకులు తొలగించి ఆ బిల్డింగ్‌కి సిసి. శ్లాబు వేయుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

60/194- విజయవాడ అజిత్‌సింగ్ నగర్ 55, 57, 58 డివిజన్ల ప్రాంత మురుగునీరు, వర్షం నీరు ప్రవహించు ప్రధాన డ్రైయిన్లు సుబ్బయ్యకుంట నుండి ప్రారంభమై కండ్రిక N.S.C. బోస్ నగర్ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ కలుపుతూ 33 తూముల వరకు అవుట్ ఫాల్ డ్రైను నిర్మాణం చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

61/195- 9వ డివిజన్‌లో గల రెల్లీస్ కాలనీ ఇళ్ళ స్థలాలు వెంటనే గజం 2 రూపాయలు చొప్పున రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా తీర్మానం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

62/196- బెంజి కంపెనీ దగ్గర నిర్మించు పై ఓవర్ బ్రిడ్జిని బందరు రోడ్డుకి కాకుండా నేషనల్ హైవే రామలింగేశ్వర నగర్ స్క్రూ బ్రిడ్జి నుంచి రమేష్ గారి హాస్పిటల్ రోడ్డు (గురునానక్ రోడ్డు) జంక్షన్ వరకు పై ఓవర్ బ్రిడ్జిని నిర్మించవలసినదిగా తీర్మానించవలెను.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

63/197- 36వ డివిజన్‌లో 1996లో ఉన్నటువంటి వీధి పేర్లను ఉద్దేశపూర్వకంగా కొందరు వీధి పేర్లు మార్చుతున్నారు. గతములో ఉన్నటువంటి వీధి పేర్లు, డోర్ నెంబర్లు, బోర్డుల పేర్లతో ఏర్పాటు చేయవలెను. ఓటరు లిస్టులో ఈ క్రింద ఉదహరించిన పేర్లు, డోర్ నెంబర్లు నమోదుచేసి లిస్టులో వ్రాయవలెను.

| | |
|---|---|
| 1) 8-5-1 నుండి తేళ్ళా స్వామి పిళ్ళై వీధి | 2) 8-6-1 నుండి లక్ష్మయ్య వీధి, |
| 3) 8-7-1 నుండి గౌస్ మొహిద్దీన్ వీధి, | 4) 8-8-1 నుండి ఉమర్ ఆలీషా వీధి, |
| 5) 8-9-1 నుండి మహాలక్ష్మి గుడి వీధి, | 6) 8-10-1 నుండి అబ్దుల్ రజాక్ వీధి, |
| 7) 8-11-1 నుండి నారాయణ స్వామి వీధి, | 8) 8-12-1 నుండి బడే సాహెబ్ వీధి, |
| 9) 8-13-1 నుండి కట్టా వారి వీధి, | 10) 8-14-1 నుండి కొప్పుల వారి వీధి, |
| 11) 8-15-1 నుండి ఏనుగుల వారి వీధి, | 12) 8-16-1 నుండి మధిర వారి వీధి, |
| 13) 8-17-1 నుండి ఇస్మాయిల్ వీధి, | 14) 8-18-1 నుండి విశ్వగురు నూకల వారి వీధి, |
| 15) 8-19-1 నుండి పెద్ద సత్తార్ వీధి, | 16) 8-22-1 నుండి గాంధీ బొమ్మ రోడ్డు |
| 17) 8-26-8 నుండి (1) ఆంబోతుల అప్పన్న పాకలు | 18) 8-27-15 నుండి (2) ఆంబోతుల అప్పన్న పాకలు |
| 19) 8-28-15 నుండి (3) ఆంబోతుల అప్పన్న పాకలు | 20) 8-29-1 నుండి చెన్నూరి జోగయ్య (వీధి) రోడ్డు |
| 21) 8-29/1-1 నుండి అంబేద్కర్ హిల్ ఏరియా రెల్లి కాలనీ | 22) 8-30-1 నుండి అంబేద్కర్ కాలనీ రోడ్డు |
| 23) 8-31-1 నుండి కర్రె శ్రీరాములు వీధి | 24) 8-32-1 నుండి అంబేద్కర కాలనీ రోడ్డు |
| 25) 8-33-1 నుండి మానికొండ సూర్యవతి రోడ్డు | 26) 8-34-1 నుండి రెహ్మాన్ వీధి |
| 27) 8-33-90 నుండి సుందరయ్య కాలనీ (ఫోర్‌మెన్ బంగ్లా ఎదురు కొండ) | |

పైన ఉదహరించిన డోర్ నెంబర్లు, వీధి పేర్లు కౌన్సిల్‌లో తీర్మానించి బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

64/198- 36వ డివిజన్‌లో వించిపేట, నైజాంగేటు సెంటర్, R.P.F. ట్రైనింగ్ సెంటర్ మురుగు కాలువ ప్రక్కన, విశాలమైన స్థలంలో రోడ్డు ట్రాఫిక్‌కు ఏ మాత్రం అంతరాయం కలుగకుండా, భారత రాజ్యాంగ నిర్మాతగా దళిత పేద ప్రజల ఆరాధ్య దైవముగా నిలచిన డా. బి.ఆర్. అంబేద్కర్ కాంశ్య విగ్రహము ఏర్పాటు చేయుటకు స్థానిక డివిజన్ పేద ప్రజలు "ఆల్ ఇండియా SCs & STs రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్" వారు కలసి అంబేద్కర్ విగ్రహం పైన ఉదహరించిన ప్రాంతములో ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ తీర్మానించవలసినదిగా కోరుచున్నాము.

65/199- 36వ డివిజన్‌లో వించిపేట, అంబేద్కర్ కాలనీ ఏరియాలో ఒక్క ఎలిమెంటరీ పాఠశాల, కార్పోరేషన్ ఆధ్వర్యములో లేదు. ఈ ప్రాంతములో ఎక్కువగా S.C., B.C., మైనారిటీ కుటుంబముల వారు, పేదలు నివసిస్తున్న ప్రాంతము. ఇచ్చట పాఠశాల లేకపోవడం వల్ల దూర ప్రాంతంలోకి వెళ్ళి, విద్యార్థులు చదువుకోవలసి వస్తుంది. ఈ ప్రాంతములో పాఠశాల

కొరకు నిర్మించునటువంటి పాఠశాల గదులు ఖాళీగా ఉంటున్నాయి. గదులు ప్రక్కన 400 గజముల ఖాళీ స్థలము కలదు. ఆ స్థలములో ఇంకా రెండు గదులు నిర్మించి గాంధీ బొమ్మ ప్రాంతములో ఉర్దూ స్కూల్‌లో ఉన్నటువంటి తెలుగు మీడియం విద్యార్థులు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు, ఈ ప్రాంతములో నిర్మించిన స్కూల్ భవనంలో ఎలిమెంటరీ పాఠశాల ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాము.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

66/200- 5వ నెంబర్ జాతీయ రహదారిపై సిగ్నల్ లైట్లు, బ్లింకర్స్ ఏర్పాటుకు అనుమతి నిమిత్తం జరిగిన వివిధ ప్రభుత్వ శాఖల జాయింట్ ఇన్‌స్పెక్షన్ సందర్భంగా వచ్చిన సూచనలను, చర్యలను తక్షణం అమలు జరిపేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరతూ ప్రతిపాదించడమైనది.

67/201- విజయవాడ నగరంలో నగరపాలక సంస్థకు చెందిన మార్కెట్ సముదాయాలు, షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద వినియోగదారులకి, షాపుల లీజుదారులకి అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన, వాహనాల పార్కింగ్ కొరకు ప్రత్యేక ఏర్పాట్లు వంటి అనేక సమస్యలు పరిష్కారానికై తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది

68/202- విజయవాడ నగరంలో ప్రధానమైన రహదారి ప్రాంతాలలో బస్ షెల్టర్లు లేక ప్రయాణీకులు, విద్యార్థులు, నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుచున్నారు. కావున నగరంలో ప్రధానమైన రోడ్ల ప్రక్కన అవసరమైన కూడలి ప్రాంతాలలో బస్ షెల్టర్లు నిర్మాణం చేయుటకు తగు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరతూ ప్రతిపాదించడమైనది.

69/203- విజయవాడ నగరంలో నిర్వహించబడిన ప్రజాపథం కార్యక్రమం ద్వారా నగర ప్రజలు, ప్రజా ప్రతినిధుల నుండి స్వీకరించబడిన సమస్యలు పరిష్కారానికి తగిన నిధులు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి రాబట్టి సమస్యలు పరిష్కారానికి వెంటనే తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కాజ సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

70/204- 19వ డివిజన్ సూర్యారావు పేటలో దాసరి వారి వీధి, గోవిందరాజుల నాయుడు వీధి, అలాగే సీతారామపురంలో పాపయ్య వీధి, బంకపల్లి వారి వీధి, ఇజ్జాడ వారి వీధులలో ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్సు, హాస్పిటల్ ఉండుట వలన ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుచున్నవి. కావున వెంటనే ఆ వీధులలో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

71/205- 19వ డివిజన్ సూర్యారావు పేటలో సూర్యనారాయణ వీధి, కాళేశ్వర రావు రోడ్డు, దాసరి వారి వీధి, బోయపాటి రోడ్డు, నరసింహనాయుడు వీధి, గోవిందరాజుల నాయుడు వీధి, ఆర్.సి.యం. చర్చి రోడ్డులలో చిన్నపాటి వర్షాలకి వర్షం నీరు నిల్వవుండి స్కూల్సు విద్యార్థులు, హాస్పిటల్ పేషెంట్స్ తీవ్ర ఇబ్బందులకు గురి అవుచున్నారు. వర్షం నీరు ఎక్కువ సమయం నిల్వ వుండుట వలన స్కూలు విద్యార్థులు పడిపోయి పుస్తకాలు తడిచిపోవుచున్నవి. కావున పై తెల్పిన వీధులలో వెంటనే సైడు డ్రైయిన్లు నిర్మాణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

72/206- 19వ డివిజన్ కస్తూరిబాయిపేట రామనాథం వీధి, చలమలవారి వీధి, R.C.M. చర్చి వీధులలో మంచినీటి సరఫరా పైపు లైన్లు ఏర్పాటుచేసి 25 సంవత్సరాలు అవుచున్నది. ప్రస్తుతం సరఫరా అవుచున్న మంచినీరు పొల్యూషన్ అయి వచ్చుచున్నది. ఒక్కొక్కసారి వాటరు కంప్లీట్‌గా సరఫరాకాని పరిస్థితులు కూడా వున్నవి. కావున ఆ ప్రాంతాలలో పెరిగిన జనాభా అవసరాలరీత్యా, పొల్యూషన్ నివారణ కొరకు వెంటనే మంచినీటి సరఫరాకు పెద్ద సైజులో పైపు లైన్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

73/207- 19వ డివిజన్ కొండ ప్రాంతాలలో గత 4 సంవత్సరాల నుండి విపరీతంగా పడుతున్న వర్షాలకి 4 ప్రాంతాలలో రిటైనింగ్ వాల్స్ పూర్తిగా పడిపోయినవి. వర్షాకాలం తుఫానులాంటి వర్షం ప్రారంభమైనప్పటి నుండి పూర్తిగా తగ్గే వరకు ఆయా ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురి అవుచున్నారు. రిటైనింగ్ వాల్స్ నిర్మాణాలు కూడా 4 ప్రాంతాలలో వెంటనే పూర్తి చేయుటకు తగిన నిధులు కేటాయించి నిర్మాణాలు ప్రారంభించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

74/208- 19వ డివిజన్ కొండ ప్రాంతం భద్రయ్య వీధిలో సుమారు 90 కుటుంబాలు నివసిస్తున్నారు. గత సంవత్సరం నుండి ఆ వీధిలోని మెట్లు, CC ర్యాంపు పూర్తిగా పాడైపోయి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే భద్రయ్య వీధిలో మెట్లు, C.C. ర్యాంపు నిర్మాణం త్వరగా పూర్తి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

75/209- 19వ డివిజన్ బ్రహ్మానంద రెడ్డి నగర్ 4, 5 లైన్ల రోడ్లు పూర్తిగా పాడై స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు.

కావున వెంటనే C.C. రోడ్లు నిర్మాణం పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

అలాగే బ్రహ్మానంద రెడ్డి నగర్ 5వ లైను రోడ్డులో మంచినీటి పైపు లైను పూర్తిగా పాడైనది. కావున వెంటనే కొత్త పైపు లైను ఏర్పాటు చేయుచూ రోడ్లు నిర్మాణాలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

76/210- 19వ డివిజన్ వేముల శ్యామలాదేవి కమ్యూనిటీ హాల్ నందు మరుగుదొడ్లు లేక సమావేశాలు, ఫంక్షన్లు నిర్వహణ సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. అలాగే మలేరియా కమ్యూనిటీ హాలు ప్రాంతం నందు చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వలన రాత్రి వేళ అసాంఘిక శక్తులు గొడవలు చేయుచున్నారు.

కావున శ్యామలాదేవి కమ్యూనిటీ హాలు మరుగుదొడ్ల నిర్మాణం మరియు మలేరియా కమ్యూనిటీ హాలు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేసి గ్రీనరీ ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

77/211- 19వ డివిజన్ బ్రహ్మానంద రెడ్డి నగర్ 4, 5 రోడ్లలో కరెంటు కొత్త స్తంభం మరియు లైటు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

ఎ) మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీలో ఒక కొత్త కరెంటు స్తంభం లైటు వేయవలెను.

బి) జగడం వారి వీధిలో ఒక లైటు వేయవలెను.

సి) విశాలాంధ్ర రోడ్డు మెయిన్ బజారులో యస్.వి. ల్యాంపు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

కావున పై తెల్పిన ప్రాంతాలలో కొత్త కరెంట్ స్థంభాలు, లైట్లు మరియు యస్.వి. ల్యాంపు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పెన్మెత్స దుర్గాభవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

78/212- ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపథం కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలో ప్రజాపథం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన పలు సమస్యల పరిష్కారానికై నిర్ణీత కాలంలో సత్వర చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదన.

79/213- నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు "కంప్యూటర్ ద్వారా విద్యనందించే" ప్రక్రియను ప్రారంభించవలసిందిగాను, ప్రాధమిక దశ నుండే కంప్యూటర్‌పై అవగాహన కల్పించే శిక్షణను విద్యార్థులకు ఇప్పించేందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదన.

శ్రీ మీసాల రాజేశ్వర రావు, 48వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

80/214- స్థానిక C.K. రెడ్డి రోడ్డు, సెంట్రల్ వేర్ హౌస్ ప్రక్కన పార్కులో దివంగత నాయకుడు మాజీ ముఖ్యమంత్రి డా. వై.యస్.రాజశేఖర్‌రెడ్డి గారి విగ్రహానికి పర్మిషన్ ఇవ్వవలసినదిగా, విగ్రహానికి అయ్యే ఖర్చు డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహ కమిటీ వారు భరించగలరు. కావున ఈ ప్రదేశములో విగ్రహమును పెట్టుటకు పర్మిషన్ ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

81/215- స్థానిక C.K. రెడ్డి రోడ్డులో నూతనముగా నిర్మించిన 4 Way బ్రిడ్జి ప్రక్కన బస్ షెల్టర్ వెనుక భాగమున ఖాళీ ప్రదేశములో దివంగత నాయకుడు, ఆ డివిజన్ కార్పోరేటర్‌గా మాజీ డిప్యూటీ మేయరుగా పనిచేసిన మీసాల రాజారావు గారి విగ్రహానికి పర్మిషన్ ఇవ్వవలసినదిగా, విగ్రహమునకు అగు ఖర్చు మీసాల రాజారావు విగ్రహ కమిటీ వారు భరించగలరు. కావున ఈ ప్రదేశములో విగ్రహమును పెట్టుటకు పర్మిషన్ ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఖాధర్, 27వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

82/216- 27వ డివిజన్‌లోని కరకట్ట సౌత్ & నార్త్‌కు సంబంధించి దాదాపు 7 వేల మంది ప్రజలు నివసిస్తున్న ఈ ప్రాంతములో తెలుగు మీడియం "ప్రాథమిక పాఠశాల" అవసరం చాలా వున్నది. కావున ఈ ఏరియాలో తెలుగు మీడియం ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా, పాఠశాల ఏర్పాటుకు తగిన స్థలం కూడ ఆ ఏరియాలో ఉన్నది. కావున ఈ పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

83/217- 14వ డివిజన్‌లోని హిందూ శ్మశానవాటిక అభివృద్ధిలో విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ స్వచ్ఛంధ సేవా సంస్థలతోపాటు చుట్టు ప్రక్కల నివేశ గృహవాసులందరి సూచనలు, సలహాలు మరియు భాగస్వాములుచేసే విధంగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పిల్లి లక్ష్మీతులసి, 45వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

84/218- 45వ డివిజన్ మధురానగర్‌లో తరచూ విద్యుత్ కోత వలన డివిజన్ ప్రజలు పలు ఇబ్బందులు పడుచున్నారు. విద్యుత్ అధికారులను సంప్రదించగా గతంలో కన్నా లోడ్ ఎక్కువయిందని, ఆ ప్రాంతంలో విద్యుత్ సబ్-స్టేషన్ నిర్మించాలని దానికి కావలసిన స్థలం కేటాయించవలసినదిగా కోరినారు. కావున పైపుల కంపెనీ వద్ద గల ఇరిగేషన్ స్థలం లేదా

పప్పుల మిల్లు రైల్వే గేటు ఎదురు రైవస్ కాలువ ఒడ్డున గల ఇరిగేషన్ స్థలంలో గానీ ట్రాన్స్‌కో వారికి కేటాయించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించటమైనది.

85/219- బలహీన వర్గాల నాయకులు "మహాత్మ జ్యోతిరావ్ పులే" విగ్రహ ప్రతిష్టాపనకు విజయవాడ రైల్వే స్టేషన్ రోడ్డులోని ఏలూరు కాలువ వంతెన సెంటర్ (నాలుగు రోడ్ల కూడలి) లో గాని సాంబమూర్తి రోడ్డులోని చిట్టూరి విశ్వేశ్వర రావు పార్కు సెంటర్ (నాలుగు రోడ్ల కూడలి) లో గాని స్థలం కేటాయించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ ప్రతిపాదించటమైనది.

శ్రీ జి.కోటేశ్వర రావు, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

86/220- భవానీపురం, విద్యాధరపురం (గట్టు వెనుక) ప్రాంతములో షుమారు 3 లక్షల మంది జనాభా నివసిస్తున్నారు. ఈ ప్రాంతంలోని ఎవరైనా ఇళ్ళలో వ్యక్తులు చనిపోతే కర్మకాండలు నిర్వహించుకొనుటకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో కర్మల భవన్ నిర్మాణం చేయవలసియున్నది. కర్మలభవన్ నిర్మాణానికి లాంచీల రేవు సులభా కాంప్లెక్స్ ప్రక్కన అయితే అనుకూలంగా వుంటుంది. కావున ఈ ప్రాంతంలో కర్మలభవన్ నిర్మాణానికి చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

87/221- విద్యాధరపురంలోని హిందూ శ్మశానవాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణంచేసి లోపల భాగంలో మెరకచేసి అభివృద్ధి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

88/222- 29వ డివిజన్‌లో రోడ్లు వెడల్పు చేయాలనే ప్రతిపాదనలో ఇళ్ళు తొలగించిన అంబేద్కర్ రోడ్డు, ఏకలవ్య నగర్, నైనవరం గేటు ప్రాంతాల వారికి జక్కంపూడి హౌసింగ్‌లో వెంటనే ఇళ్ళు కేటాయించాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పెన్మెత్స దుర్గాభవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

89/223- నగరపాలక సంస్థ పరిధిలోని రోడ్ల విస్తరణలో భాగంగా, జియస్. రాజు రోడ్, నాగేశ్వర రావు పంతులు రోడ్, శివాజీ కేఫ్ రోడ్, క్రాంబే రోడ్డు మొదలగు రోడ్లు విస్తరించిన సందర్భములో స్థలాన్ని కోల్పోయిన యజమానులకు కొంత మందికి నేటికీ నగరపాలక సంస్థ నుండి ఎటువంటి రాయితీలు ఇవ్వబడలేదు. కనుక వారికి వారు కోల్పోయిన స్థలాన్నిబట్టి, విలువనుబట్టి నగరపాలక సంస్థ ఇచ్చే రాయితీలు నష్ట పరిహారం ఇప్పించవలసినదిగా తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదన.

శ్రీ యాదల శ్రీనివాసరావు, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

90/224- సత్యనారాయణపురం, 44వ డివిజన్‌లో పున్నయ్య కాలనీలోని 3వ రోడ్డులో మొట్టమొదటిగా గండూరి రాధాకృష్ణమూర్తి గారు ఇంటి నిర్మాణము చేసుకొని ఇక్కడ నివాసం వుంటున్న దృష్ట్యా, అందరికీ గండూరి వారి కుటుంబ సభ్యులు స్థానికులందరికీ పరిచయం దృష్ట్యా ఈ ప్రాంతమునకు "గండూరి వారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా స్థానికులు కోరుచున్నారు.

శ్రీ నూకల నాగేశ్వర రావు, 39వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

91/225- 39వ డివిజన్‌లో డ్రైనేజి వర్కు మరియు నీటి పారుదల, టెలీఫోను కనెక్షన్‌కు త్రవ్విన రోడ్డు గోతులను త్వరగా పూడ్చి C.C. రోడ్లు వేయుటకు వర్క్ ఆర్డర్ ఇవ్వవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

92/226- 39వ డివిజన్‌లో గల సుబ్బరామయ్య వీధిలో గల పెద్ద కాలువ నాలుగు డివిజన్‌ల నుండి వచ్చు మురుగునీరు పారుదల జరుగుచున్నది. గత 25 సంవత్సరముల నుండి మురుగునీరు నిలచిపోయి ప్రజలు ఇబ్బందిపడుచున్నారు. ఈ పెద్ద కాలువలో నిలువుగా గోడకట్టి ఉండుట వలన నీటి పారుదల నిలిచిపోవుచున్నది. కావున చుట్టు ప్రక్కల సందులలో ఇదే పరిస్థితిగా వున్నది.

అంగడాల వారి వీధి, అహ్మద్ వీధి, గీతా మందిరం వీధి, వర్రె రమణ వీధి, మొదిలి జగన్నాధం వీధి, మజ్జీ వారి వీధి, అమ్మిశెట్టి వారి వీధి, వట్టూరి వారి వీధి, మేకల వారి వీధి, చిన్నకోట వారి వీధి, సింగరాజు వారి వీధులలో ఇదే పరిస్థితిగా వున్నది. కావున కాలువలో ఉన్న గోడను తొలగించి, వెడల్పుచేసి ఎత్తుపై ఒకే స్లాబువేసి రోడ్డుకు రెండు వైపులా వర్షపు నీరు పారుదల జరుగునట్లుగా ఏర్పాటుచేసి, సిసి. రోడ్లు ఎత్తుపెంచి రోడ్డు పూర్తి చేయవలసినదిగా, వెంటనే పని పూర్తి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఖాధర్, 27వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

93/227- 27వ డివిజన్‌లోని హరిజనవాడ, అంబేద్కర్ రోడ్డు నందు గల 250 గజముల ఖాళీ స్థలము నందు "కమ్యూనిటీ హాలు" నిర్మాణము చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

94/228- విజయవాడ నగరములోని శివారు ప్రాంతాలు పాయకాపురం, సింగ్‌నగర్, వాంబే కాలనీ, భవానీపురం, విద్యాధరపురం, అయోధ్యనగర్, ముత్యాలంపాడు, మధురానగర్ తదితర ప్రాంతాలలో కరెంట్ లో-ఓల్టేజి సమస్యలు ఏర్పడటం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున నగరంలో లో-ఓల్టేజి సమస్య పరిష్కారానికై అవసరమైన ప్రాంతాలలో కరెంట్ సబ్-స్టేషన్లు నిర్మాణానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

95/229- 5వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు నగరపాలక సంస్థ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, సిటీ పోలీస్ శాఖల జాయింట్ ఇన్‌స్పెక్షన్ వచ్చిన సూచనలు, సలహాలను అనుసరించి వచ్చిన ప్రపోజల్స్ (ప్రతిపాదనలను)ను తక్షణం అమలు జరిపేలా తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

1. బందరులాకుల వద్ద సిగ్నల్ లైట్లు
2. ఫైర్ స్టేషన్ వద్ద బస్‌బే ఏర్పాటు, సబ్-వే నిర్మాణము
3. అమెరికన్ హాస్పిటల్ వంతెన జంక్షన్‌లలో బ్లింకర్స్
4. పశువుల హాస్పిటల్ వంతెన జంక్షన్‌లో డివైడర్ పొడవు పెంచి బ్లింకర్ ఏర్పర్చుట.
5. స్క్రూ బ్రిడ్జి జంక్షన్‌లో బ్లింకర్ ఏర్పాటు

పైన పేర్కొన్న సూచనలు, సలహాలను ఆచరణ రూపుదాల్చేట్లుగా చర్యలు చేపట్టవల్సినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి సుకమంచి శైలజ, 34వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

96/230- 29వ డివిజన్ బైపాస్ రోడ్డు సర్కిల్ సెంటర్ (సితారా సెంటర్) మధ్యలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వవలసినదిగాను దీనికి అయ్యే ఖర్చును డా. వైయస్. రాజశేఖర్ రెడ్డి గారి అభిమాన సంఘం భరించగలరు. డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాన్ని నెలకొల్పుటకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

97/231- 25 వేల జనాభా కలిగిన వాంబే కాలనీ (56వ డివిజన్)లోని నగరపాలక సంస్థచే నిర్వహించబడుచున్న ఆరోగ్య కేంద్రంలో పర్మినెంట్‌గా మహిళా డాక్టరును ఏర్పాటుచేసి మౌళిక సదుపాయాలు కల్పించి ఇప్పటి జనాభా కనుగుణంగా ప్రసూతి కేంద్రంగా మార్పు చేయుటకు తగు చర్య చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

98/232- విజయవాడ నగరంలోని పేదలకు గృహ నిర్మాణం (G+3) సముదాయం J.N.N.U.R.M. పథకం ద్వారా చేపట్టడం జరుగుచున్నది. G+3 గృహ సముదాయం వద్ద అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వహించడం వలన నివాస ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురియగుచున్నారు, కావున G+3 గృహ సముదాయములు నిర్మించిన ప్రతీ ప్రాంతంలో అవసరమైన మౌళిక సదుపాయాలు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

99/233- విజయవాడ అజిత్‌సింగ్ నగర్ ప్రాంత ప్రజల అవసరాలకు ముఖ్యంగా యువతీ యువకుల క్రీడా నైపుణ్యం పెంపొందించుటకు నిర్మించిన శ్రీ మాకినేని బసవపున్నయ్య నగరపాలక సంస్థ స్టేడియం భవనంలో తలుపులు, మెట్లు, మరుగుదొడ్లు, వాటర్ కుళాయిలు తదితర క్రీడా సౌకర్యాలు కొరకు ఏర్పాటు చేసిన క్రీడా కోర్టులు పాడైనవి. కావున స్టేడియంలో పాడైన క్రీడా సౌకర్యాలు మెరుగుపరచుటకు, మెట్లు, భవనాల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి మల్లికా బేగం, 40వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

100/234- మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్ మెమో నెం.9785/M1/2009, తేది: 1-10-2009ను యధాతదంగా అమలు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

101/235- నగరంలో పర్యావరణాన్ని పెంపొందించేందుకు అన్ని డివిజన్లలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

102/236- ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని నగరపాలక సంస్థకు చెందిన పార్కులు గానీ మరే యితర స్థలాలలో బార్ అండ్ రెస్టారెంటులకు అనుమతి ఇవ్వరాదని కోరుతూ ప్రతిపాదన.

103/237- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేటలో మాజీ శాసన సభ్యులు గౌరవ షేక్ నాసర్ వలి నియోజకవర్గ నిధులతో నిర్మితమైన కమ్యూనిటీ హాలుకు ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు అగ్రనేత కీ.శే.చంద్ర రాజేశ్వర రావు స్మారక కమ్యూనిటీ హాలుగా నామకరణం చేయుటకు అనుమతి కోరుతూ ప్రతిపాదించడమైనది.

104/238- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ నగరపాలక సంస్థ వంగవీటి మోహన రంగా పార్కులో వున్న డూండీ రెస్టారెంట్ లీజ్ అగ్రిమెంట్‌ను రద్దు చేయవలసినదిగా కోరుతూ కౌన్సిల్‌లో ప్రతిపాదించడమైనది.

105/239- నగరంలో ఇంజనీరింగ్ పనులలో జాప్యాన్ని నిరసిస్తూ త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

106/240- నగరంలో ట్రాఫిక్ క్రమబద్దీకరణ రీత్యా, పెరుగుతున్న జనాభా, నగర విస్తరణను దృష్టిలో పెట్టుకొని నగరములో పలు ఫ్లై ఓవర్ల నిర్మాణానికి పూనుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

107/241- నగరములో స్వర్గపురిలోని క్రిమిటోరియం సక్రమ నిర్వహణకు పూనుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి చిలకా సలోమి, 35వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>-

108/242- 35వ డివిజన్ నందలి చిట్టి నగర్ సెంటర్ నందు స్వర్గీయ Dr. Y.S. Rajasekhara Reddy గారి ముఖ్యమంత్రి వర్యుల కాంశ్య విగ్రహమును ప్రతిష్ఠించుటకు ఆ ప్రాంతములో వున్న యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నందున దానికి అగు ఖర్చును వారే భరించునట్లుగా తెలిపియున్నందున ఈ ప్రదేశమునందు స్వర్గీయ Dr. Y.S. Rajasekhara Reddy కాంశ్య విగ్రహ ప్రతిష్టాపనకు అనుమతి ఇచ్చుటకు ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ యాదల శ్రీనివాసరావు, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>-

109/243- సత్యన్నారాయణపురం, G.V.S.S. శాస్త్రి పార్కు వద్ద కార్పోరేషన్ స్థలంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి Y.S.Rajasekhara Reddy గారి విగ్రహం ప్రతిష్టించుటకు ఆమోదం తెలుపవలసినదిగా కోరుచున్నాను.

110/244- నగరపాలక సంస్థ ఆఫీసు ఎదురుగా గాంధీ విగ్రహం వద్ద ఆటోలు నడుపుతూ జీవిస్తున్నారు. వీరు పోలీసులవల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున అచ్చటనే వీరికి ఆటోస్టాండ్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

<u>శ్రీ ఖాధర్, 27వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-

111/245- నగరములో ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులుపడుతున్న ముఖ్యమైన ప్రాంతాలలో ఫ్లై ఓవర్స్ తక్షణమే నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదన.

<u>శ్రీమతి T.D.V. నాగలక్ష్మి, 47వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>-

112/246-N.R.P. Road మరియు G.S.Raju Road వెడల్పు చేయు సమయమున ఇళ్ళ యజమానుల వద్ద 5 అడుగుల స్థలమును కార్పోరేషన్ తీసుకోవటం జరిగినది. వీరిలో చాలా మంది స్వచ్ఛంధముగా ఇవ్వటం వలన వారికి కూడా మిగిలిన అన్ని ప్రాంతాల వారికి ఇచ్చినట్లుగా Up-Stair వేసుకొనే విధంగా బాండ్స్‌ను అందజేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

113/247- విజయవాడ నగరములో సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం (ICDS) ప్రాజెక్టు ద్వారా నిర్వహించబడుచున్న అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు లేక తీవ్ర ఇబ్బందుల ఏర్పడుచున్నవి. అలాగే కేంద్రాల నిర్వహణకు ICDS ప్రాజెక్టుతో నగరపాలక సంస్థ కూడా మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన పూర్తి సహకారమిచ్చి సక్రమ నిర్వహణకు తోడ్పడవలసినదిగా కోరుతూ ప్రతిపాదన.

114/248- డ్వాక్రా గ్రూపులలోని పొదుపు మహిళలకు లోన్లు ఇచ్చుటలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి గతంలో మాదిరిగానే లోన్లు త్వరితగతిన ఇచ్చేందుకు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

115/249- నగరములోని వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు మరియు NFBS కు గత రెండు సంవత్సరములుగా దరఖాస్తు పెట్టుకున్న అర్హులైన వారికి పెన్షన్లు విడుదల చేసేందుకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

116/250- డ్వాక్రా గ్రూపులలోని పొదుపు మహిళలు అభయ హస్తం పెన్షన్ కొరకు ఇప్పటికే దరఖాస్తు చేసుకొనని వారికి మరలా అవకాశం కల్పించాలని ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్; శ్రీ నడకుదిటి సుబ్బరాజు, 12వ వార్డు; శ్రీ కలపాల అంబేద్కర్, 2వ వార్డు: శ్రీమతి నల్లూరి ఉషారాణి, 8వ వార్డు; శ్రీమతి కోగంటి విమల కుమారి, 13వ వార్డు మెంబర్; శ్రీ రామాయణపు శ్రీనివాస రావు, 11వ వార్డు మెంబర్ మరియు శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన:-

117/251- సర్కిల్-III పరిధిలోని పటమట ప్రాంతములో 2, 8, 9, 10, 11, 12, 13, 14 డివిజన్లలో గల అండర్ గ్రౌండ్ డ్రైనేజి మురుగు నీటిని కృష్ణా నదిలోకి వదలకుండా మరియు రామలింగేశ్వర నగర్, ఆటోనగర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లలో ట్రీట్‌మెంట్ జరిగే విధానం మార్చి ఆధునిక పద్ధతులలో ప్రజలు మంచినీరుగా ఉపయోగించే విధముగా ట్రీట్‌మెంట్ చేయు యంత్రములను సమకూర్చవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాము.

శ్రీ నడకుదిటి సుబ్బరాజు, 12వ వార్డు; శ్రీ కలపాల అంబేద్కర్, 2వ వార్డు; శ్రీమతి నల్లూరి ఉషారాణి, 8వ వార్డు; శ్రీమతి కోగంటి విమల కుమారి, 13వ వార్డు మెంబర్; శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్; శ్రీ రామాయణపు శ్రీనివాస రావు, 11వ వార్డు మెంబర్ మరియు శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన:-

118/252- పటమట ప్రాంతములో సర్కిల్-3 పరిధిలో గల 2, 8, 9, 10, 11, 12, 13, 14 డివిజన్లకు సంబంధించి త్రాగు నీరు ప్రస్తుతం కృష్ణా మధ్యలో వేసిన బోరు ద్వారా వచ్చే నీటిని ప్రజలు కృష్ణా నది నీరుగా పరిగణించటం లేదు. కాబట్టి మిగతా ట్రీట్‌మెంట్ లాగానే సర్ఫేస్ వాటర్ తీసుకొని ట్రీట్‌మెంట్‌చేసి ప్రజలకు త్రాగు నీటిని అందించవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

శ్రీ జి. కోటేశ్వరరావు, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

119/253- అధ్వాన్నంగా వున్న పాతబస్తీ తమ్మిన పోతరాజు రోడ్డులోని (TP రోడ్డు) నెహ్రూ బొమ్మ సెంటర్ నుండి మిల్క్ ప్రాజెక్టు వరకు ఉన్న రోడ్డును వెంటనే బాగుచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

120/254- విద్యాధరపురం లేబర్ కాలనీ గ్రౌండ్‌లో శంకుస్థాపన చేసిన స్టేడియంలో నిర్మాణ పనులు గత కొంత కాలంగా నిలుపుదల చేయటం జరిగినది. ఈ స్టేడియం నిర్మాణానికి 2010-2011 ఆర్థిక సంవత్సరంలో 2 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించటం జరిగింది. కావున ఆగిపోయిన స్టేడియం నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి నిర్మాణానికి చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

121/255- దీర్ఘకాలంగా నిర్మాణం జరుగుతున్న ఆధునిక కబేళా నిర్మాణ పనులు సత్వరమే పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

122/256- షుమారు గత 2 సంవత్సరములుగా నిలుపుదల చేసిన వృద్ధాప్య, వితంతువు, వికలాంగుల పెన్షన్ మంజూరు అయ్యేందుకు తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

123/257- నగరంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన కుక్కలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవలసినదిగాను, అందుకు సరైన వాహనం ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

124/258- కౌన్సిల్ తీర్మానాలు అమలులోను, ఇంజనీరింగ్ పనులు పూర్తి చేయుటకు జరుగుచున్న జాప్యాన్ని నివారించి సకాలంలో పనులు పూర్తి చేయుటకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి , 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

125/259- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పనిచేస్తున్న మినిమమ్ టైమ్ స్కేలు N.M.R.లకు వేతనాలు Pay 3850లు ఆపై మరియు D.A. చెల్లించడం జరుగుచున్నది. రాష్ట్ర ప్రభుత్వం G.O.Ms. No.171 Finance Dept., Dt.13-05-2010 ప్రకారం రెగ్యులరైజ్ చేయబడకుండా Pay 3850/-లు పొందుచున్న ఫుల్ టైం కంటింజెంట్ ఎంప్లాయీస్‌కి DA + HRA + CCA చెల్లించునట్లు ఉత్తర్వులు జారీ చేయబడినది. కావున నగరపాలక సంస్థలో పనిచేస్తూ గత 20 సంవత్సరముల నుండి రెగ్యులరైజ్ చేయబడకుండా మినిమమ్ టైమ్ స్కేలు పొందుచున్న Pay 3850లు, ఆపై మరియు DA పొందుచూ, HRA, CCA చెల్లించని మినిమమ్ టైమ్ స్కేలు ఎంప్లాయీస్‌కి కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం G.O.Ms. No.171, Finance Dept., Dt.13-5-2010 నందు HRA + CCA చెల్లించుటకు కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

126/260- నగరంలో ఉర్దూ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయుటకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

127/261- నగరంలో అంటు వ్యాధులు, జ్వరాలు నివారించుటకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

128/262- విజయవాడ ఒన్ టౌన్ కొత్తపేట, గొల్లపాలెంగట్టు మహంతీపురం, తదితర ప్రాంత యువతీ యువకులకు వ్యాయామ నిర్వహణకు అవసరమైన జిమ్ బిల్డింగ్ లేకపోవడం దూర ప్రాంతాలకి వెళ్ళవలసి వస్తుంది. అందువలన K.B.N. కాలేజీ ఉత్తరం వైపు పాత శానిటరీ ఆఫీసు మరియు ఇంజనీరింగ్ ఆఫీసు బిల్డింగ్ ప్రక్కన వున్న నగరపాలక సంస్థ ఖాళీ స్థలంలో నూతనంగా జిమ్ బిల్డింగ్ నిర్మాణం చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

129/263- బెంజి సర్కిల్ ప్రాంతములో ఫ్లై ఓవరు బ్రిడ్జిని నేషనల్ హైవే పై నిర్మించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

130/264- నగరంలోని ప్రాంతాలలోని శ్మశాన వాటికల అభివృద్ధికి వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ కోరాడ రామ్మోహన రావు, 24వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

131/265- విజయవాడ నగరమలో జనాభా లెక్కలు సేకరణ (సెన్సెస్) లో జరిగిన లోపాలు గుర్తించి అన్ని ప్రాంతాలలో జనాభా వివరణ సమగ్రంగా పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

132/266- విద్యా హక్కు చట్టానికి అనుగుణంగా నగరంలో కొత్త పాఠశాలలు ఏర్పాటుకు, ఉన్న పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు అదనంగా కల్పించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

133/267- 37వ డివిజన్ నందు ఈ క్రింది ప్రాంతములలో విద్యుత్ స్థంభాలు మరియు మూడో వైర్ ఏర్పాటు కోరుతూ:

1) టి.ఎస్.పి. వీధి, డోర్ నెం.6-13/7-12 వద్ద కరెంట్ స్థంభం.
2) క్వారీ నందు డోర్ నెం.6-13/5-26 వద్ద కరెంట్ స్థంభం.
3) జాడా పాపయ్య వీధి, డోర్ నెం.7-5-55 వద్ద కరెంట్ స్థంభం.

మూడో వైర్:-

1) కొక్కిలి గడ్డ కొండల రావు డోర్ నెం.6-13/3-13 వీధిలో.
2) తాడి పైడయ్య యింటి వీధిలో
3) నడకుదిటి పెద్ద హేమరాజ్ యింటి వీధి

134/268- నగరంలో వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న తెల్లరేషన్ కార్డుదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్‌తో పట్టాలను యివ్వాలని అందుకు అనుగుణంగా ప్రభుత్వం విడుదల చేసిన 166 జి.ఓ.ను తగు మార్పు చేయవలసిందిగా కోరుతూ, 2009 డిసెంబరు 31 వరకు నివాసాలు ఏర్పాటు చేసుకునే వార్కి కూడా 166 జి.ఓ.ను అవకాశం కల్పించవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

135/269- నగంలోని వివిధ ప్రాంతాలలో దెబ్బతిన్న రోడ్లను అభివృద్ధిపరచుటకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

136/270- నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పనిచేస్తున్న డ్వాక్వా, CMEY కార్మికుల వేతనంలో ఇన్‌కం టాక్స్ శాఖ వసూలు చేయకుండా మినహాయింపు ఇవ్వవలసినదిగా ఇన్‌కం టాక్స్ వారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

137/271- అజిత్‌సింగ్ నగర్ ప్రాంతంలోని బుడమేరు కరకట్ట లోపల వున్న కాలనీల ప్రజల అవసరాల నిమిత్తం ఆంధ్రప్రభ కాలనీ ప్రాంతంలో మంచినీటి రిజర్వాయరు నిర్మాణానికి తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

138/272- నగరపాలక సంస్థ ఉద్యోగ, కార్మికులకు చెల్లించవలసిన వేతనాలు ప్రతి నెలా సకాలంలో చెల్లించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

139/273- నగరంలోని వివిధ ప్రాంతాలలో చిన్నపాటి వర్షాలకి ముంపుకు గురి అవుచున్న ప్రాంతాలు గుర్తించి ఆయా ప్రాంతాలలో అవుట్ ఫాల్ డ్రైయిన్లు ముంపు నివారణ చర్యలు చేపట్టడానికి తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

140/274- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన V.M. రంగా పార్కు నందు ప్రైవేట్ సంస్థ నగరపాలక సంస్థలో చేసుకున్న లీజు నిబంధనలు ఉల్లంఘించినందున వెంటనే ఆ ప్రైవేట్ సంస్థ కాంట్రాక్టును వెంటనే రద్దుపరచుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

141/275- బుడమేరు ముంపు నివారణ చర్యలకు చేపట్టిన పనులు ప్రభుత్వం వేగవంతంగా పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

142/276- నగరంలో మంజూరు అయిన విద్యుత్ స్థంభాలు వెంటనే ఏర్పాటు చెయ్యాలని, వీధి లైట్లకు కవర్లు లేని వాటికి, కవర్లు ఏర్పాటు చెయ్యాలి మరియు కవర్లు శుభ్రపరచాలి.నెంబర్లులేని స్తంభాలకు నెంబర్లు వెయ్యాలని కోరుతూ తగు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదన.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

ది.30-06-2010 బుధవారము ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశమునకు కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

143/277- కేంద్ర ప్రభుత్వం జవహర్ లాల్ నెహ్రూ అర్బన్ రెన్యువల్ మిషన్ (JNNURM) పథకము ద్వారా విజయవాడ నగరములో మౌళిక సదుపాయము మెరుగుపరచుటకు 20 ప్రాజెక్టులు రూ.1422.69 కోట్లు మంజూరు చేయడమైనది. ఈ పథకము యొక్క గైడ్‌లైన్స్ ప్రకారము 50 శాతము నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు రాష్ట్ర ప్రభుత్వ ఋణ సహాయము ద్వారా మరియు 30 శాతము నిధులు నగరపాలక సంస్థ భరించవలసియున్నది. కౌన్సిల్ వారు రిజల్యూషన్ నెం.58/63 ది.08-03-2006 నందు నగరపాలక సంస్థకు నిధులను సమకూర్చుకొనుటకు ఫైనాన్స్ సంస్థలను సంప్రదించి ఆ విషయమును ఆమోదించుటకు తగు ప్రతిపాదనలను కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు. తదుపరి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వములు విడుదల చేయు నిధులలో 20 శాతము (BRTS కు 40 శాతము) BSUP కు 10 శాతము నిధులను రివాల్వింగ్ ఫండ్‌గా మార్పు చేసియున్నారు. నగరపాలక సంస్థ భరించు 30 శాతము నిధుల కొరకు HUDCO వారిని సంప్రదించగా వారు నగరపాలక సంస్థకు రూ.100.00 కోట్లు ఋణముగా మంజూరు చేయుటకు వారి లేఖ నెం.HUDCO/ HRO/ VJMC/ 19807/ 2010, ది.21-04-2010లో ఈ క్రింద తెలుపబడిన షరతులతో ఆమోదం తెలిపియున్నారు.

సెక్యూరిటీ :

1. ప్రాజెక్టులు చేపట్టుట ద్వారా వచ్చే ఆస్తులకు అదనముగా నగరపాలక సంస్థ యొక్క స్థిర ఆస్తులు HUDCO ఋణముకన్నా కనీసం 150 శాతము అధిక (రూ.150.00 కోట్లు) విలువ గల ఆస్తులను HUDCO వారికి తనఖా (Mortgage) చేయవలసియున్నది.
2. ప్రాజెక్టు ద్వారా ఏర్పడు ఆస్తులను HUDCO వారికి తనఖా చేయవలసియున్నది.
3. ప్రాజెక్టుకు సంబంధించిన రెవిన్యూ ఆదాయము, నగరపాలక సంస్థ టాక్సులు మరియు నాన్-టాక్సుల ఆదాయములతోపాటు ESCROW చేయవలసియున్నది. HUDCO గైడ్‌లైన్స్ ప్రకారం కనీసము 2 త్రైమాసిక వాయిదాలకు సరిపోయేటంత సొమ్మును ఋణము తీరు వరకు అక్కౌంట్ నందు నిలువ ఉంచవలసియున్నది.
4. ఋణముపై ఫ్లోటింగ్ వడ్డీ 8.75% చొప్పున వసూలు చేయబడును. Base రేటు మరియు రిబేటు సమయానుసారము మారుటకు లోబడియుండును. ఋణము విడుదల చేయు సమయములో అమలులో వున్న వడ్డీ రేటు ప్రకారము వడ్డీ వసూలు చేయబడును.
5. HUDCO వారితో అగ్రిమెంట్‌ను పూర్తి వివరములతో 4 నెలల్లో పూర్తి చేయవలసియున్నది.
6. ఋణ మంజూరు 4 నెలల వరకు అమలులో ఉండును.

ఇతర నియమ నిబంధనలు:-

1. పై విధానములో HUDCO నుండి ఋణము పొందుటకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కావలయును.
2. HUDCO వారి నిబంధనల మేరకు ఋణము తీసుకొనుటకు కౌన్సిల్ వారి తీర్మానము కావలయును.
3. నగరపాలక సంస్థ ఆస్తులను HUDCO వారికి తనఖా చేయుటకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి పొందవలెను.

4. HUDCO ఋణము పొందుటకు రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీ లేదా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారి ఆమోదమును నగరపాలక సంస్థ పొందవలసియున్నది.
5. తనఖాచేయు నగరపాలక సంస్థ ఆస్తులను HUDCO వారి ప్యానల్ అడ్వకేట్‌చేత తనిఖీ చేయబడును. ఆస్తులను తనఖా చేయుటకు అగు స్టాంపు డ్యూటీ మరియు ఇతర ఖర్చులను నగరపాలక సంస్థ భరించవలసియున్నది.
6. HUDCO వారికి తనఖా చేయు కార్పోరేషన్ స్థిర ఆస్తుల విలువ రూ.150.14 కోట్లు కార్పోరేషన్ సొమ్ము ద్వారా ఇన్సూరెన్స్ చేయవలసియున్నది.
7. HUDCO వారి ఆడిటర్స్ మరియు ఇంజనీరులు ఈ ప్రాజెక్టు పూర్తిఅగు వరకు మధ్యలోవచ్చి పరిశీలించు అధికారము కలదు. దీనికి అగు ఖర్చును నగరపాలక సంస్థ భరించవలసియున్నది.

ఇందుపై ఈ దిగువ పేర్కొనబడిన నగరపాలక సంస్థ ఆస్తులను తనఖా చేయుటకు చీఫ్ సిటీ ప్లానింగ్ Section చే ఎంపిక చేయబడినవి.

| వ. నెం. | ఆస్థి వివరము | విస్తీర్ణము | 22-04-2010 నాటికి మార్కెట్ విలువ (బుక్ వాల్యూ) చ.గజమునకు | ఆస్థి మొత్తం విలువ |
|---|---|---|---|---|
| 1 | సింగ్‌నగర్‌లోని STP ప్రదేశము TS. No.3 (P), 4 మరియు 6(P) బ్లాక్ నెం.10 వార్డు నెం.15 | 56.23 ఎకరములు లేదా 272153.20 చ.గలు. | రూ.4,500.00 | రూ.122.47 కోట్లు |
| 2 | సింగ్‌నగర్‌లో నున్న మాకినేని బసవపున్నయ్య స్పోర్ట్స్ స్టేడియం RS No.17 (P), ముత్యాలంపాడు(V) | 11.25 ఎకరములు లేదా 54450 చ.గలు. | రూ.4,500.00 | రూ.24.50 కోట్లు |
| 3 | కాకరపర్తి భావన్నారాయణ కమర్షియల్ కాంప్లెక్సు | 1312 చ.గలు. | రూ.24,200.00 | రూ.3.17 కోట్లు |
| | మొత్తము | | | రూ.150.14 కోట్లు |

HUDCO వారి నుండి ఋణము పొందుటకు పైన పేర్కొనబడిన నగరపాలక సంస్థ స్థిర ఆస్తులను తనఖా చేయుటకు మరియు HUDCO వారి నియమ నిబంధనలను ఆమోదించు విషయముపై HUDCO వారి లేఖను కౌన్సిల్ వారి ముందుంచటమైనది.
(Rc.10196 / JNNURM / 06)

144/278- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో జంతు వధకు సరియైన కబేళా సదుపాయము లేకపోవుట వలన ఆధునీకరణ చేయు నిమిత్తము మోడరన్ ఎబట్టాయర్‌ను అదే ప్రదేశములో నిర్మించుట మరియు యంత్ర సామగ్రిచే మార్చుట జరిగినది. కాని పరిపాలనాపరమైన అడ్డంకుల వలన నిర్మాణము పూర్తి ఆయిననూ దానిని ఉపయోగించుట సాధ్యపడక పాత కబేళానే ప్రస్తుతము ఉపయోగించుట జరుగుచున్నది.

పాత కబేళా పొల్యూషన్ కంట్రోలు వారి అభిప్రాయము ప్రకారము ప్రజారోగ్యమునకు భంగకరముగా వుండి నిర్ధేశించిన స్టాండర్డు ప్రకారము ఎఫులయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంటు మరియు జంతు వ్యర్థములను తగురీతిగా నిర్వహణ లేనందున పలుమారులు నోటీసులు జారీ చేసియున్నారు.

అందువలన మోడరన్ ఎబట్టాయర్ నడుపగల సామర్థ్యము వున్నటువంటి పార్టీని విజయవాడ నగరపాలక సంస్థ వారికి సమకూర్చవలెనని ఆంధ్రప్రదేశ్ మీట్ అండ్ పౌల్ట్రీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టరు గారి సహకారం తీసుకొని మోడరన్ ఎబట్టాయర్‌ను తిరిగి ప్రారంభించుటకు మరియు తగిన ఆదాయం పొందుటకు, ఆ ప్రయత్నం కొనసాగించుటకు కమీషనర్ గారికి ఆ అధికారము అనుమతినీయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరటమైనది. (ఆర్.సి.ఎఫ్.4-127867/09).

145/279- కొత్తపేట శ్రీ షేక్‌రాజా మెటర్నిటీ హస్పటల్‌కు మురికివాడలలో నివసించు పేద ప్రజలు ఎక్కువగా వచ్చుచున్నారని వారికి అదే ఆసుపత్రులలో ఆపరేషన్ చేయు సౌకర్యం కలిగించుటకుగాను గౌరవనీయులు విజయవాడ పశ్చిమ నియోజవర్గం శాసన సభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు గారు కొత్తపేట మెటర్నిటీ సంటర్‌నందు ఒక ఎనస్టీషియాలజిస్టును మరియు ఒక పిల్లల డాక్టర్‌ను నియమించవలసినదిగా కోరియున్నారనియు,

కొత్తపేట, షేక్‌రాజా హస్పటల్ ప్రస్తుతము మెటర్నిటీ సెంటర్‌గా పనిచేయుచున్నది. సాధారణమైన డెలివరీలు ఆపరేషన్ లేకుండా చేయుటకు అవసరమైన సిబ్బంది మరియు పరికరములు వున్నవి. సిజేరియన్ ఆపరేషన్ చేయుటకు తగిన సామర్థ్యము గల వైద్యులు అనగా ఎనస్టీషియాలజిస్టును మరియు పిల్లల డాక్టర్ పెడియాట్రిస్టు లేనందున ప్రస్తుతము సాధారణమైన డెలివరీలు మాత్రమే చేయుట జరగుచున్నది. పై పోస్టులు నగరపాలక సంస్థనందు లేనందున, పై పోస్టులను మంజూరు చేయవలసినదిగాను మరియు పై పోస్టులలో పనిచేయుటకు సిబ్బందిని డెప్యూట్ చేయవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుటకు వ్రాయబడిన ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.No.F1-109049/2009)

146/280- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల కాంట్రాక్టు పని వారికి వేతనములను పెంచు విషయములో కమీషనర్ అండ్ డైరెక్టర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు ది: 29-03-2010 ఆర్.ఓ.సి. నెం.1944/07-M1 గల తమ లేఖలో ఎ.పి. కాంట్రాక్ట్ లేబర్ (R&A) రూలు 1971లోని రూలు నెం.25లో సవరించబడిన విధముగాను మరియు ది .18-9-2009 ఆంధ్రప్రదేశ్ గెజిట్ నెం.6లో ప్రచురితము కాబడిన ప్రకారము సదరు కాంట్రాక్టు లేబరుకు నెలకు కనీస వేతనముగా రూ.4,030/-లు చెల్లించవలసి ఉన్నదిగా తెలియపరచినారు.

యిది వరలో కౌన్సిల్ వారు ది.24-10-2008న గల తీర్మానము నెం.215 నందు ది.1-10-2008 నుండి కాంట్రాక్టు పనివార్లకు మనిషి ఒక్కొక్కరికి రూ.3,900/-లు చెల్లించవలసినదిగా తీర్మానించడమైనదనియు, సదరు తీర్మానము ననుసరించి నగరపాలక సంస్థ నందలి అందరు కాంట్రాక్టు వర్కర్లకు యిప్పటి వరకు రూ.3,900/-లు చొప్పున చెల్లించుట జరుగుచున్నది.

కావున ది.18-9-2009న గల గెజిట్ నోటిఫికేషన్ నెం.6 ననుసరించి (గెజిట్ జతపర్చటమైనది) మునిసిపల్ కార్పోరేషన్‌లో పనిచేయుచున్న 3,320 మంది డ్వాక్వా మరియు సి.యం.ఇవై. కాంట్రాక్టు పనివారలకు నెలకు రూ.3,900/-ల నుండి రూ.4,030/-లకు పెంచుట ద్వారా నెలకు రూ.4,31,600/-లు మరియు సంవత్సరమునకు రూ.51,79,200/-ల మొత్తము అదనపు భారము కార్పోరేషన్‌కు కాగలదు. కావున సదరు హెల్త్ విభాగములోని కాంట్రాక్టు పనివార్లకు నెలకు రూ.3,900/-ల నుండి రూ.4,030/-లు పెంపు చేయు విషయములో తగు నిర్ణయము తీసుకోవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.ఎఫ్.14-22733 / 06)

147/281 - శ్రీ మల్లాది విష్ణు గారు, M.L.A., Vijayawada Central Assembly Constituency ది: 8-9-2009న గల లేఖలో అజిత్‌సింగ్ నగర్‌లోని అవామ్-ఈద్‌గా సంక్షేమ సంఘము వారి దరఖాస్తును జతపర్చుచూ రంజాన్ మరియు బక్రీద్ పండుగల సందర్భములో అజిత్‌సింగ్ నగర్‌లోని మున్సిపల్ షాదిఖానా గ్రౌండులో ఈదుల్ ఫితర్ నమాజ్ చేసుకొనుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

కావున అజిత్‌సింగ్ నగర్‌లోని అవామ్-ఈద్‌గా సంక్షేమ సంఘము వారు రంజాన్ మరియు బక్రీదు పండుగల సందర్భములో అజిత్‌సింగ్ నగర్‌లో వున్న మున్సిపల్ షాధిఖానా గ్రౌండులో ఈదుల్‌ఫితర్ నమాజ్ చేసుకొనుటకు అనుమతించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుతూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది. (Rc.No.G1-1275 / 2010)

148/282- కేంద్ర ప్రభుత్వము జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మిషన్ (JNNURM) క్రింద విజయవాడ నగరపాలక సంస్థకు 20 ప్రాజెక్టులు రూ.1422.67 కోట్లకు మంజూరు చేసియున్నారు. ఈ ప్రాజెక్టులలో 12 ప్రాజెక్టులు UIG పథకము క్రింద, 8 ప్రాజెక్టులు BSUP పథకము క్రింద మంజూరు కాబడినవి. UIG పథకము క్రింద చేపట్టబడిన రెండు ప్రాజెక్టులు మరియు BSUP పథకము క్రింద చేపట్టబడిన 2 ప్రాజెక్టులు ఇప్పటి వరకు పూర్తి చేయబడినవి. మిగిలిన పనులు వివిధ దశలలో ఉన్నవి. JNNURM ప్రాజెక్టు పురోగతిపై నివేదికను తగు సమాచారము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.10196/JNNURM/2006).

149/283- విజయవాడ నగర పరిధిలో గల మురికివాడలలో నివసించు ప్రజలు ముఖ్యముగా వర్షాకాలమునందు దోమల వృద్ధి వలన, కీటక జనిత రోగములైన మలేరియా, చికున్ గున్యా మొదలగు రోగముల బారినపడి, రోగగ్రస్తులగుట జరుగుచున్నది. ప్రస్తుతము అందుబాటులోవున్న పట్టణ ఆరోగ్య కేంద్రములోని సేవలు చాలనందున, తగు సదుపాయములు లేనందున, ఇతర వైద్యులచే వైద్యము చేయించుకొని సరియైన వైద్యము అందక బాధపడుట జరుగుచున్నది.

తెల్లకార్డుల ద్వారా ప్రాణాంతకమైన రోగములను ఉచితముగా వైద్యము కార్పొరేట్ ఆసుపత్రులందు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకము క్రింద చేయుచున్నప్పటికినీ ప్రమాదకరమైన మలేరియా మొదలగు కీటక జనిత వైరస్ క్రిమి వలన వచ్చు రోగములు పై పథకమునందు చేర్చియుండలేదు.

కనుక పైన తెలిపిన పరిస్థితులదృష్ట్యా మురికివాడలలో నివసించుచున్న సుమారు 95,000ల కుటుంబములకు, కుటుంబము ఒక్కింటికి సంవత్సరమునకు రూ.150/- ప్రీమియంతో రూ.30,000/-లు వైద్య భీమా సౌకర్యము, రూ.25,000/-లు ప్రమాద మరణ భీమా (కుటుంబ యజమానికి) కల్పించినచో అర్హులైన రోగగ్రస్తులు కార్పోరేట్ మరియు ప్రయివేటు ఆసుపత్రులందు అడ్మిట్‌అయి ఇన్‌పేషంట్ విభాగమునందు వైద్యము పొందుటకుగాను తక్కువ ప్రీమియంతో వైద్య భీమా సౌకర్యము కల్పించు కంపెనీలతో సంప్రదించి తగు నిర్ణయము తీసుకొను అధికారాలు కమీషనర్ వారికి కల్పించుటకు కౌన్సిల్ వారిని ఆమోదము కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.No.F1-108074 / 2010)

150/284- తేది: 17-10-2006 గల లేఖను డా. వేముల రామలింగేశ్వరరావు వేముల కూర్మయ్య మరియు శ్యామలాదేవి ఛారిటబుల్ ట్రస్టు తరపున వ్రాయుచూ వారు ఇరిగేషన్ శాఖ వారి స్థలమును 2850 చ.గ.లు లీజుకు తీసుకొని 1942వ సం.ము నుండి స్కూలు నడుపుచున్నట్లుగాను పాత కూర్మయ్య వంతెన నిర్మాణము చేయునపుడు వారి స్థలము 353 చ.గ.లు అలాగే 2004వ సం.ములో కొత్త వంతెన నిర్మాణము చేయునపుడు 699 చ.గ.ల స్థలము కోల్పోయినందుకుగాను సదరు స్థలమునకు బదులుగా వాంబేకాలనీ, అజిత్‌సింగ్‌నగర్‌లో వేరొక స్థలము కేటాయించెదమని అప్పటి కమీషనరు గారు ఉషారాణి గారు మరియు సిటీ ప్లానరు గారు మౌఖికముగా హామీ యిచ్చినారనియు తెలుపుతూ వాంబేకాలనీ నందు స్కూలు నిర్మాణము కొరకు స్థలము కేటాయించవలసినదిగా కోరినారు. తదుపరి అర్జీదారు గౌ. ముఖ్యమంత్రి గారికి మరియు గౌ. మున్సిపల్ మంత్రి గారికి వ్రాయబడిన విన్నపములలో వారికి వాంబే కాలనీ, అజిత్‌సింగ్‌నగర్‌లోగానీ, వేరొకచోట ఎక్కడైనా గానీ స్కూలు నిర్మాణము కొరకు స్థలమును కేటాయించవలసినదిగా కోరినారు. దరిమిలా గవర్నమెంటు వారు వారి మెమో నెం.16546/K2/2007-3, తేది:15-7-2008 నందు ఈ విషయములో నిర్ధిష్టమైన రిమార్కులు కోరియున్నారు. అందుపై ఈ ఆఫీసు లేఖ ఆర్‌సి.జి2-21997/2007, తేది:17-9-2008 గల లేఖలో ప్రజోపయోగము కొర్కై రైవస్ కాలువ మీద కూర్మయ్య బ్రిడ్జిలు నిర్మాణము జరిగినట్లు తెలియపరచుచూ గవర్నమెంటు వారికి వ్రాయడమైనది. కానీ ప్రభుత్వము వారి నుండి ఈ విషయములో ఉత్తర్వులు వచ్చియుండలేదు. దరిమిలా అర్జీదారు వారికి స్థలము కేటాయించవలసినదిగా కోరుచున్నారు.

అందుచేత అర్జీదారు కోల్పోయిన స్థలమునకు బదులుగా వేరొకచోట అనగా వాంబేకాలనీ, అజిత్‌సింగ్ నగర్‌లలో స్థలము కేటాయించు విషయములో తగు నిర్ణయము చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి2-21997/07)

151/285- శ్రీ దోనేపూడి శంకర్ గారు 49వ డివిజన్ కార్పోరేటర్ గారు తన ప్రతిపాదనలో ఫుట్‌వేర్ కార్మికులకు నగరంలో ఫుట్‌వేర్ బజారు ఏర్పాటు చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు నెం.57, ది: 16-04-2010 గల తీర్మానములో పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు వుంచవలసినదిగా కోరుతూ తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియజేయునది, డా. బి.ఆర్. అంబేద్కర్ చెప్పుల తయారీ సంక్షేమ సంఘము వారు 55 కుటుంబముల వారికి ఫుట్‌వేర్ స్టాల్స్ ఏర్పాటుకు స్థలము కేటాయించవలసినదిగా చాలా కాలముగా కోరుచున్నందున, జి.యస్.రాజు రోడ్డులోని రోటరీ క్లబ్ ప్రక్కన ఎన్.టి.ఎస్. నెం.629లోని ఇరిగేషన్ శాఖ వారి స్థలము 355.55 చ.గజములు కేటాయించుటపై రిమార్కులతో కౌన్సిల్ సమావేశమునందు వుంచడమైనది.

కౌన్సిల్ వారు ది: 16-4-2010న జరిగిన సమావేశము నందు ఈ అంశము వాయిదా వేసియున్నారు. కావున శ్రీ దోనేపూడి శంకర్ గారి ప్రతిపాదనపై కౌన్సిల్ వారు నెం.57 ది: 16-4-10లో కోరిన విధముగా పై సమాచారము కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది. (Rc.G1-123387/10).

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్, 5వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

152/286- 5వ డివిజన్‌లోని చుట్టుగుంట ప్రాంతములో గల "గీతామందిరం" వెనుక వీధికి పడమర పక్క వీధిని కూడా గీతామందిరం వెనుక వీధి అని పిలవటం జరుగుచున్నది. ఈ వీధికి వి.గుర్నాధం గారు మాజీ కార్పోరేటర్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఈ డివిజన్‌కి, ఈ నగరానికి ఎంతో సేవచేసియున్నారు. సోషల్ ఆర్గనైజేషన్స్‌తో కూడ వారు పనిచేస్తున్నారు. కావున ఈ వీధికి వి.గురునాధం వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పిల్లి లక్ష్మీతులసి, 45వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

153/287- 45వ డివిజన్ మధురానగర్‌లోని యువతీ, యువకుల వ్యాయామం కోసం డివిజన్‌లో వున్న మున్సిపల్ కాంప్లెక్స్ పైభాగాన కొంత భాగంలో "జిమ్" నిర్మించవలసినదిగాను మరి కొంత భాగంలో "యోగా శిక్షణా కేంద్రం" నిర్మించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించటమైనది.

శ్రీమతి అన్నే ప్రసన్న, 31వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

154/288- నగరపాలక సంస్థ నందు 2005 నుండి 2010 వరకు అనుమతి పొందిన నిర్మాణాలను సమీక్షించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

155/289- 4వ డివిజన్ కార్మికనగర్‌లో కొండ ప్రాంతమైన "రిటైనింగ్ వాల్" పడిపోయే స్థితిలో వున్నది. కావున వర్షము వచ్చినప్పుడు స్థానిక ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కానీ అధికారులు పట్టించుకోవడం లేదు. వెంటనే "రిటైనింగ్ వాల్" నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

156/290- అన్ని వార్డు కమిటీలకు వసతి, సౌకర్యములు కలుగజేయాలని కోరుతూ ప్రతిపాదన.

157/291- నగరపాలక సంస్థకు సంబంధించిన ప్రకటనలు అన్ని తెలుగు పత్రికలకు రొటేషన్ పద్ధతిలో ఇవ్వాలని కమీషనర్ గారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

158/292- శీతలపానీయాలైన కోకో-కోలా, థమ్స్-అప్ తదితర కూల్‌డ్రింక్స్‌లో రసాయనిక పదార్థములు ఎక్కువగా కలుస్తున్నాయని శాస్త్రజ్ఞులు నిర్ధారించారు. ఇది ప్రజల ఆరోగ్యానికి నష్టదాయకం అని చెప్పినప్పటికీ పెద్ద పెద్ద వాణిజ్య ప్రకటనల ద్వారా ఆకర్షింప చేయటానికి ప్రయత్నిస్తున్నారు. ప్రజల అనారోగ్యానికి హేతువైన బహుళ జాతి కంపెనీలను నగరంలో నిషేధించడానికి తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. మరియు విజయవాడ నగరములోని వివిధ ఫంక్షన్స్, వేడుకల సందర్భముగా నగరపాలక సంస్థకు చెందిన ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోనైనా కూల్ డ్రింక్స్ వాడకం నిషేధించి భావి భారత పౌరుల ఆరోగ్యాన్ని పరిరక్షించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

159/293- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సేవా సంస్థలుగా చెప్పుకుంటూ విద్యా వ్యాపారం చేస్తున్న విద్యా సంస్థల నుంచి రావలసిన ఆస్థి పన్ను బకాయిలు వసూలు చేసేందుకు తగు చర్యలు గైకొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

160/294- లీజుకిచ్చిన విలువైన నగరపాలక సంస్థ ఆస్థులను నిబంధనలకనుగుణంగా సత్వరమే నగరపాలక సంస్థ స్వాధీనము చేసుకొని ఆస్థుల పరిరక్షణకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

161/295- దశాబ్దాలుగా నగరపాలక సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి 3 నెలలకొకసారి నగరపాలక సంస్థకు గ్రాంట్సుగా విడుదల చేయవలసిన సంప్రదాయ గ్రాంట్సు, వినోదపు పన్ను, వృత్తి పన్ను, తలసరి పన్ను, వగైరాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, 18వ వార్డు మెంబర్ మరియు డిప్యూటీ మేయర్ గారి ప్రతిపాదన</u>:-

162/296- పాత రాజరాజేశ్వరీపేట 49వ డివిజన్‌లో బడుగు బలహీన వర్గాల పెన్నిధి మహా నేత, సంక్షేమాల స్ఫూర్తిదాత, ఆరోగ్యశ్రీ సృష్టికర్త, రైతు బాంధవుడు, జలయజ్ఞ ప్రధాత, దివంగత ముఖ్యమంత్రి డా.Y.S. రాజశేఖర్ రెడ్డి గారి నిలువెత్తు కాంశ్య విగ్రహాన్ని స్థానిక ప్రజలు, విగ్రహ కమిటీ సభ్యులు కోరినందున డా.Y.S. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాన్ని రాజరాజేశ్వరీపేట ఎర్రకట్ట మెట్ల దగ్గర ఎడమ వైపు గల ఖాళీ స్థలము (మెట్లు దిగి) మన నగరపాలక సంస్థ స్థలములోనే 6 x 6 అడుగుల సైజు గల స్థలములో విగ్రహం ఏర్పాటుకు అనుమతి కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ వార్డు గారి ప్రతిపాదన</u>:-

163/297- రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన G.O.Ms. No.171 Finance Dept., Dt.13-5-2010 ప్రకారం సర్వీసులు రెగ్యులరైజ్ కాబడకుండా బేసిక్ పే రూ.3850/-లు పొందుచున్న ఫుల్ టైం కంటింజెంట్ ఎంప్లాయీస్‌కి HRA మరియు CCA కూడా చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినారు.

విజయవాడ నగరపాలక సంస్థ నందు వివిధ విభాగాలలో పనిచేస్తున్న మినిమమ్ టైమ్ స్కేలు N.M.R.లకు G.O.Ms. No.823, dt.28-11-08 ప్రకారం వారి వారి క్యేడర్స్ మరియు క్వాలిఫికేషన్స్ ఆధారంగా D.A.తోపాటు బేసిక్ పే రూ.3850/-ల నుండి వేతనాలు చెల్లించుట జరుగుచున్నది. గత రెండు దశాబ్దముల నుండి పనిచేస్తూ రెగ్యులరైజ్ కాబడకుండా మినిమమ్ టైం స్కేల్సు పొందుచూ వున్నటువంటి వీరు కూడా ఫుల్ టైం ఎంప్లాయీస్‌తో సమానము కాబట్టి, వీరికి కూడా HRA మరియు CCA ది: 1-2-2010 నుండి చెల్లించుటకు కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి తాడి శకుంతల, 7వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-

164/298- మొగల్రాజపురం 7వ డివిజన్ బందెలదొడ్డి సెంటర్ నందు వున్న R.C.H.(మెటర్నిటీ సెంటర్‌కు) దివంగత ముఖ్యమంత్రి పేద బడుగు వర్గాల ఆశాజ్యోతి శ్రీ Y.S. రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ మునిసిపల్ కార్పోరేషన్ మెటర్నిటీ సెంటర్‌గా నామకరణం చేయడానికి అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

165/299- 7వ డివిజన్ రావిచెట్టు సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన మున్సిపల్ ప్రైమరీ పాఠశాల బిల్డింగ్‌నకు రూ.25 లక్షలు ఖర్చు పెట్టుటకు దాతలు సిద్ధంగా వున్ననూ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఆలస్యము చేస్తున్నారు. వెంటనే పాఠశాల భవనాన్ని కట్టించవలసినదిగా కోరుచున్నాను.

166/300- మొగల్రాపురంలోని బోయిపాటి మాధవరావు రోడ్డుకు కుడి వైపు ప్రాంతములో వున్న పై భాగాన ప్రజలకు రోడ్లు లేక అనేక ఇబ్బందులు పడుచున్నారు. BSUP పథకములో భాగంగా CSI చర్చి రోడ్డు పటమట వారి వీధిపైన వున్న రోడ్డు, CSI స్కూలు వెనుక భాగమున వున్న రోడ్డు, అస్తవ్యస్తముగా వున్న రహదారులను వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

167/301- 7వ డివిజన్ ప్రజాశక్తి నగర్‌లోని అంజమ్మ వీధిలో గల కార్పోరేషన్ స్థలములో 2007వ సంవత్సరములో వీరమాచినేని ప్రసాద్ గారికి అప్పటి కమీషనర్ గుల్జార్ గారు కొంత స్థలాన్ని కేటాయిస్తూ మిగిలిన బాగంలో మొగల్రాజపురం మహిళల యాక్టివిటీ కొరకు కేటాయించిన స్థలములో ఒప్పందం మేరకు కట్టిన భవనాన్ని ఇంత కాలము అప్పజెప్పకపోవడం వలన స్త్రీలకు సంబంధించిన కార్యక్రమాలకు ఎంతో ఇబ్బందులు కలుగుచున్నవి. నగరపాలక సంస్థ ఆస్థియైన ఆ బిల్డింగ్‌ను వెంటనే హేండ్ ఓవర్ చేసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

168/302- 7వ డివిజన్ మొఘల్రాజపురం బందెలదొడ్డి వెనుక ప్రాంతముగా వున్న చిన్న సందు పేరు శ్రీమతి చెన్నం పుల్లమ్మ గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. శ్రీ చెన్నం కోటయ్య గారు, శ్రీమతి చెన్నం పుల్లమ్మ గార్లు గత 70 సంవత్సరములుగా ఈ ప్రాంతములో వున్నారు. కావున ఆ ప్రాంత ప్రజల కోరిక మేరకు ఈ ప్రతిపాదన చేయుచున్నాను. వీరి డోర్ నెం.32-13-9 నుండి 32-13-10/1 వరకు.

169/303- 7వ డివిజన్ ప్రజాశక్తి నగర్‌లో చుట్టూ ఎన్ని రిజర్వాయర్లు వున్నా, నీటి సమస్య వున్నది. ముఖ్యంగా కస్తూరిభాయి పేట, గాంధీ బొమ్మల రోడ్డులో నీటి సమస్య తీర్చుటకు, గిరిపురం వాటర్ ట్యాంక్స్ నుండి పెద్ద పైపులు వేయవలసినదిగాను ప్రజాశక్తి నగర్ వీధులలో UGD వర్క్సు చేయవలసినదిగాను ప్రతిపాదించడమైనది.

170/304- 7వ డివిజన్ మొగల్రాజపురంలోని శివాలయం వీధిలో గల నాపరాళ్ళ బజారులో కుడి వైపున చిన్న రోడ్డు ఎప్పటి నుండో పూర్తి చేయలేదు. ప్రజలకు బాగా ఇబ్బందిగా వున్నది. వెంటనే రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

171/305- రావిచెట్టు సెంటర్ నుంచి మధుగార్డెన్స్ వరకు గల రోడ్డు చాలా మందికి, ముఖ్యంగా అపార్టుమెంట్ వాసులకు అవసరం. యు.జి.డి. పూర్తియైన ఈ రోడ్డు పూర్తి చేయాలని ప్రతిపాదించుచున్నాను.

172/306- సున్నపు బట్టీల వద్ద వున్న శ్మశానవాటిక వెనుక బాగంలో వున్న రోడ్డు పూర్తిగా ధ్వంసమైనది. యు.జి.డి., రోడ్డు వేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

173/307- చంద్రరాజేశ్వర రావు నగర్ క్రింద భాగములో పడిపోయిన రిటైనింగ్ వాల్‌ను వెంటనే నిర్మాణము చేయాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి మురిపాల సత్యవతి, 58వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

174/308- 58వ డివిజన్‌లో డాక్టర్స్ కాలనీలో వున్న ఖాళీ స్థలమునకు ప్రహరీ గోడ నిర్మించి పార్కుగా డెవలప్ చేయడానికి తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

175/309- 58వ డివిజన్ విశాలాంధ్ర కాలనీ, డాక్టర్స్ కాలనీలలో సైడు డ్రైన్లు లేక నీరు నిల్వ వుండి అనేక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున ఆ ఏరియాలలో సైడు డ్రైనులు నిర్మించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

176/310- కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్ ధరల నియంత్రణ విధానానికి స్వస్తి (డీ-కంట్రోల్) చేస్తూ నిర్ణయించుట వలన పెట్రోలు, డీజెల్, వంట గ్యాసు, కిరోసిన్ ధరలు విపరీతంగా పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థలో పెను మార్పులు ఏర్పడుచున్నవి. ఇప్పటికే పెరిగిన ఆహార ద్రవ్యోల్బణముతో ఇబ్బందులుపడుతున్న నిరుపేద, సామాన్య మధ్య తరగతి ప్రజానీకంపై మరోమారు నిత్యావసర ఆహార ధాన్యాలు, ధరలు రవాణా ఛార్జీలు భారం పెరుగు అవకాశం ఏర్పడినది.

కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్పై నియంత్రణ ఎత్తివేయాలనే నిర్ణయమును ఉపసంహరించుకోవాలని పెట్రోలు, డీజెల్, గ్యాసు, కిరోసిన్ వంటి ఉత్పత్తులకు సబ్సిడీలు కొనసాగిస్తూ పెంచిన పెట్రోలు, డీజెల్, గ్యాసు, కిరోసిన్ ధరలను వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

177/311- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో మలేరియా, ఉద్యాన వన విభాగంలో పనిచేయుచున్న డ్వాక్వా, C.M.E.Y., కాంట్రాక్టు కార్మికుల వేతనాలు రూ.3,900/-లు చెల్లించుచున్నారు. పెరిగిన నిత్యావసర సరకుల ధరలకు అనుగుణంగా పర్మినెంట్ ఉద్యోగ కార్మికులకు పే రివిజన్ కమిటీ సిఫార్సులు (PRC) ప్రకారం వేతనాలు సవరించడం జరిగినది. నగరపాలక సంస్థ వాటర్ సప్లై మరియు డ్రైనేజి కార్మికుల వేతనాలు స్థాయీ సంఘ తీర్మానాల ప్రకారం సవరించి అమలు జరుపుచున్నారు. ఇటీవల స్థాయీ సంఘ తీర్మానము నెం.117, తేది: 15-6-2010 ప్రకారం ప్రజారోగ్య విభాగం సిబ్బ కార్మికుల వేతనాలు నెలకు రూ.3,900/-ల నుండి రూ.5,070/-లుగా సవరించి అమలు జరుపుచూ తీర్మానించడం జరిగినది. కావున మిగిలిన ప్రజారోగ్య విభాగం మలేరియా, ఉద్యాన వన శాఖలలో పనిచేస్తున్న డ్వాక్వా, C.M.E.Y., కాంట్రాక్టు కార్మికుల వేతనాలు నెలకు రూ.5,070/-లుగా సవరించి అమలు జరుపుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ వార్డు గారి ప్రతిపాదన:-

178/312- ఆంధ్రభోజుడుగా విఖ్యాతిగాంచిన శ్రీకృష్ణదేవరాయల పరిపాలనా కాలము 5 శతాబ్దాలు నిండిన సందర్భముగా పొరుగు రాష్ట్రమైన కర్నాటకలో పెద్ద ఎత్తున ఉత్సవాలు జరుగుతున్న నేపధ్యంలో కళల కాణాచి, సాహితీ కేంద్రమైన విజయవాడలో కూడా విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో ఉత్సవాలు జరపాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ వార్డు గారి ప్రతిపాదన:-

179/313- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన పార్కు స్థలాలను కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలకు, బార్ & రెస్టారెంట్ల నిర్మాణాలకు మరియు వ్యాపార సంబంధమైన లీజులకి కేటాయించరాదని కోరుతూ, నగర ప్రజల కవసరమైన వినోదం కల్గించే పార్కులుగానే అభివృద్ధిపరచుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

180/314- నగరపాలక సంస్థకు చెందిన పాఠశాలలందు విద్యార్థుల విద్యాబోధనకు ఆటంకమైన ఉపాధ్యాయుల ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ వార్డు గారి ప్రతిపాదన:-

181/315- విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని వన్ టౌన్, భవానీపురం తదితర ప్రాంత లక్షలాది ప్రజల యువతీ యువకుల క్రీడా స్ఫూర్తిని పెంపొందించుటకు అవసరమైన స్టేడియంను విద్యాధరపురం లేబర్ కాలనీ ఖాళీ స్థలంలో నిర్మించుటకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి తాడి శకుంతల, 7వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

182/316- ప్రజాశక్తిలోని అంజమ్మ వీధిలో కార్పొరేషన్ స్థలంలో ఏర్పాటు చేసిన మహిళా శిక్షణా కేంద్రానికి స్వాతంత్ర్య సమరయోధులు, ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత- తన జీవితమంతా సామాజిక చైతన్యానికీ, స్త్రీల అభివృద్ధికీ పనిచేసి - మొగల్రాజపురంలో 1940 నుంచీ నివాసమున్న శ్రీ మహీధర రామ్మోహన రావు గారి పేరును "శ్రీ మహీధర రామ్మోహన రావు మునిసిపల్ కార్పొరేషన్ మహిళా వికాస కేంద్రం" గా నామకరణం చేయడానికి ప్రతిపాదించుచున్నాను.

183/317- విజయవాడ నగరంలో రోజు రోజుకీ నిర్మాణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మొగల్రాజపురం ప్రాంతంలో మరీ ఎక్కువగా వున్న ఈ స్థితిలో ఎ.ఎస్. రామారావు రోడ్డులో అంజమ్మ వీధికి ఆనుకొని కట్టిన బిల్డింగ్‌లో రవీంద్ర భారతి స్కూలు పెట్టడం వల్ల ఎంతో రద్దీగా వుండే ప్రాంతములో బాగా యిబ్బందిగా వుంది. పెద్ద పెద్ద బిల్డింగ్‌లు, రోడ్డు మార్జిన్‌లో యిచ్చేటప్పుడు వదలవలసిన స్థలం వదలటం లేదు - పైగా ఎంతో రద్దీగా వుండే ప్రాంతంలో రోడ్డు ప్రక్కనే పాఠశాలలకు ఎలా అనుమతినిస్తున్నారు. ఇదీకాక స్కూలు ప్రక్కనే వున్న అంజమ్మ వీధిలో ఆ స్కూలు బస్సులు నాలుగు ఎప్పుడూ అక్కడే వుండటం వల్ల రోడ్డు మొత్తం ఆక్రమించటం, దీనిని టౌన్ ప్లానింగ్ వారు పట్టించుకోవటం లేదు - పార్కింగ్ స్థలం లేకుండా నగరం నడి బొడ్డులో కొత్త ప్రైవేటు పాఠశాలలకు అనుమతి ఇవ్వడంవలన ప్రజలు ఎన్నో ఇబ్బందులుపడుచున్నారు. ప్రైవేటు యాజమాన్యాలు ప్రజల వద్ద ఎంతో అధికంగా ఫీజులు వసూలు చేసేవారు వారి బస్సులు పెట్టుకోవడానికి కార్పొరేషన్ రోడ్డులను వాడుకొనుచున్నారు. ఈ పరిస్థితి నగర వ్యాప్తంగా వున్నది. వెంటనే తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

184/318- విజయవాడ కార్పొరేషన్ పరిధిలో అనేక కార్పొరేషన్ స్థలాలు ఆక్రమణలు జరుగుతున్నా ఆ ఏరియాలో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ వారు సరిగా స్పందించటము లేదు. అటువంటి వారిపై తగిన చర్యలు తీసుకునేటట్లు కౌన్సిల్ నిర్ణయించవలసినదిగా ప్రతిపాదన.

185/319- సర్కిల్-3 పరిధిలో గల వాటర్ వర్క్సుకి తగిన సిబ్బంది లేక ప్రజలు చాలా ఇబ్బందిపడుచున్నారు. కావున సిబ్బందిని పెంచటముపై కౌన్సిల్‌లో చర్చించి ప్రజలకు ఇబ్బందిలేని విధముగా నిర్ణయం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

186/320- 36వ డివిజన్ వించిపేటలో చెన్నూరి జోగయ్య రోడ్డులో రెల్లీస్ వినాయకుడి గుడి ఎదురుగా వున్న పాత బూస్టర్‌ను తొలగించవలెను. గతములో అంబేద్కర్ హిల్ ప్రాంతములో 1980వ సంవత్సరములో కొండపైకి వాటర్ పంపింగ్ జరుపుటకు రోడ్డుపై బూస్టర్ నిర్మించినారు. ప్రస్తుతం ఆ రోడ్డుపై లారీలు, కార్లు, మోటారు వాహనాలు రద్దీ ఎక్కువగా వుండటం వలన ఈ బూస్టర్ ఆటంకముగా వాహనదారులకు వున్నది. ఈ బూస్టర్‌లో మోటారు పరికరములు లేవు. నూతనంగా రెండు లక్షల గ్యాలన్ల మంచినీటి ట్యాంకు నిర్మించుట వలన రోడ్డుపై వున్న బూస్టర్ నిరుపయోగముగా వున్నది. అందువలన ఈ బూస్టర్‌ని రోడ్డుకు ఆటంకము లేకుండా వెంటనే తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

187/321- 36వ డివిజన్ అంబేద్కర్ హిల్ వాటర్ ట్యాంకు క్రింద వున్న 10 కుటుంబాల ఇళ్ళలోకి రెండు లక్షల గ్యాలన్ల వాటర్ ట్యాంకు నుండి ఇళ్ళలోకి నీరు విపరీతముగా వస్తున్నది. ఇంటి పునాదులు సున్నంతో గత 30 సంవత్సరముల క్రిందట ఇళ్ళు నిర్మించుకొంటిమి. ఆ పునాదులలోకి ట్యాంకు నీరు విపరీతముగా వచ్చుట వలన ఇళ్ళు కూలిపోయి ప్రాణాలుపోయే ప్రమాదం వున్నది. చాలాసార్లు అధికారులకు తెలియజేసినారు. స్థానిక ప్రజలు ప్రజాపథంలో పశ్చిమ నియోజకవర్గ MLA గారికి చూపించినారు. అయినా ఇంత వరకు నీటిని అరికట్టలేదు. ఇక్కడ నివసించే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవించుచున్నారు. ట్యాంకు నీరు ఇళ్ళలో ప్రవేశించకుండా తగిన చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ వార్డు గారి ప్రతిపాదన:-

188/322- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం, మలేరియా మరియు ఉద్యాన వన విభాగాలలో పనిచేయుచున్న డ్వాక్వా, C.M.E.Y., కాంట్రాక్టు కార్మికుల వేతనాలు గత రెండు సంవత్సరముల నుండి నెలకు రూ.3,900/-లు చొప్పున చెల్లించుచున్నారు. ఇటీవల కాలములో నిత్యావసర వస్తువులు, సరకుల ధరలు విపరీతంగా పెరగడం వలన కార్మికుల జీవనోపాధి కడుదుర్భరంగా మారుతున్నది. రాష్ట్ర వ్యాప్తముగా పర్మినెంట్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల వేతనాలు సవరిస్తూ, 9వ వేతన సవరణ సంఘం సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించడం జరిగినది. కానీ డ్వాక్వా, C.M.E.Y., కాంట్రాక్టు కార్మికుల వేతనాలు సవరించబడలేదు.

కావున పెరిగిన నిత్యావసర వస్తువులు, సరుకుల, రవాణా ఛార్జీల పెరుగుదలను పరిగణిస్తూ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం, మలేరియా, ఉద్యాన వన విభాగం తదితర విభాగాలలో పనిచేస్తున్న డ్వాక్వా, C.M.E.Y., కాంట్రాక్టు కార్మికుల వేతనాలు కూడా సవరించి అమలు జరుగుపుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

189/323- 36వ డివిజన్ కమ్యూనిటీ హాలు కొండ పైప్రాంతములో కొండమీద దేవయ్య ఇంటి క్రింద పాత రిటర్నింగ్ వాల్ పూర్తిగా శిధిలమైపోయినది. రిటర్నింగ్ వాల్‌కు ఆనుకొని షుమారు 10 కుటుంబముల వారు నివసించుచున్నారు. వర్షము వచ్చినప్పుడు ప్రజలు రిటర్నింగ్ వాల్ కూలిపోతుందని భయపడుచున్నారు. అధికారులకు అనేకసార్లు తెలియపర్చినాను. వెంటనే కొండపైన రిటర్నింగ్ వాల్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

190/324- 36వ డివిజన్ అంబేద్కర్ హిల్ పైన 2 లక్షల వాటర్ ట్యాంకు కొండ పైప్రాంతములో నిర్మించినారు. ట్యాంకుకు ఏ మాత్రము రక్షణ లేదు. రాత్రి వేళలందు ట్యాంకు పైకి ఎక్కి మూతలు తొలగించి కొంత మంది నీళ్ళు తోడుకుంటున్నారు. ట్యాంకు చుట్టు ప్రక్కల దగ్గరలో నివసించే ప్రజలు మల మూత్రములు విసర్జించుట వలన ట్యాంకు వద్ద విపరీతమైన దుర్వాసన వస్తున్నది. వర్షా కాలములో ఈ వాసన వలన చుట్టు ప్రక్కల నివసించే ప్రజలకు మలేరియా, జాండీస్, కలరా, వాంతులు, విరోచనములు, విష జ్వరములు వస్తున్నవి. వాటర్ ట్యాంకు చుట్టూ రక్షణ గోడ నిర్మించి రెండు డివిజన్ల వారు త్రాగు మంచినీరు కాలుష్యము అవ్వకుండా తగిన చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ వార్డు గారి ప్రతిపాదన:-

191/325- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేట నందు గల మెయిన్ రోడ్డుకు (డోర్ నెం.19-8-14 నుండి 19-7-41) మాజీ కౌన్సిలర్, దళిత నాయకులు దివంగత పేటేటిరాజా గారి పేరును నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

* * *

192/326- నూజివీడు రోడ్డు, పాయకాపురం గ్రామ సర్వే నెం.50/2 నందు S.C. బాలిక వసతి గృహము నిర్మించుటకై 2005వ సంవత్సరములో నగరపాలక సంస్థ వారు తమ స్థలము 416.41 చ.గజములు తీసుకుని ప్రత్యామ్నాయముగా ప్రక్కనే సర్వే నెం.50/1 నందు గల 416.41 చ.గజముల మునిసిపల్ స్థలమును ఇచ్చియున్నారనియు, కనుక సదరు స్థలము రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా శ్రీ చలమలసెట్టి హేమంత కుమార్ మరియు ఫణి కుమార్ గార్లు కోరియున్నారు.

ఇందుపై టౌన్ సర్వేయరు గారు తమ నివేదికయందు అర్జీదారుల స్థలము సర్వే నెం.50/2 నందు 416.41 చ.గజముల స్థలములో S.C. బాలికల హాస్టలు నిర్మింపబడియున్నదనియు, అర్జీదారులు ప్రత్యామ్నాయముగా కోరుచున్న సర్వే నెం.50/1 నందలి 416.41 చ.గజముల మున్సిపల్ స్థలము ఖాళీగా వున్నదని తెలిపియున్నారు.

అర్జీదారు కోరిన విధముగా ఎక్స్ఛేంజ్ డీడ్ ద్వారా స్థలము అప్పగించుటకు ప్రభుత్వము వారిని అనుమతి కోరుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరడమైనది.

(ఆర్.సి.జి1-158058/08)

193/327- శ్రీమతి కాజ సరోజ 19వ డివిజన్ కార్పోరేటర్ గారు తన ప్రతిపాదనలో 19వ డివిజన్ మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీలో వున్న అడ్డ రోడ్లకు ఈ క్రింద పేర్లతో పిలుచుచున్నట్లు, కాని బోర్డులు ఏర్పాటు చేయలేదని స్థానిక ప్రజల అభిప్రాయాల ప్రకారం ఈ క్రింది పేర్లు నామకరణం చేయవలసినదిగా కోరివున్నారు.

1) పబ్బతి దుర్గా ప్రసాద్ వీధి అడ్డ రోడ్డుకు కాజా ముసలయ్య వీధిగాను
2) మున్సిపల్ కాలనీలో 1వ అడ్డ రోడ్డుకు వల్లూరి ఆంధ్రయ్య వీధిగాను
3) మున్సిపల్ కాలనీలో 2వ అడ్డ రోడ్డుకు తాళ్ళ చంద్రయ్య వీధిగాను
4) మున్సిపల్ కాలనీలో 3వ అడ్డ రోడ్డుకు తాళ్ళ చంద్రయ్య వీధిగాను
5) మున్సిపల్ కాలనీలో 4వ అడ్డ రోడ్డుకు మేడికొండ అప్పారావు వీధిగాను
6) మున్సిపల్ కలనీలో 5వ అడ్డ రోడ్డుకు తాళ్ళ గోపాలరావు వీధిగాను
7) మున్సిపల్ కలనీలో 6వ అడ్డ రోడ్డుకు తాళ్ళ చినరాములు వీధిగాను
8) మున్సిపల్ కలనీలో 7వ అడ్డ రోడ్డుకు కటితల సుందర రాజు వీధిగను
9) మున్సిపల్ కలనీలో 8వ అడ్డ రోడ్డుకు కోమతోటి సుబ్బారావు వీధిగాను
10) మున్సిపల్ కలనీలో 9వ అడ్డ రోడ్డుకు పిల్లి నాగభూషణం వీధిగాను
11) మున్సిపల్ కాలనీలో 10వ అడ్డ రోడ్డుకు పెనుగొండ మాణిక్యమ్మ విధిగాను.
12) కాజా ముసలయ్య వీధిలో ఉన్న రోడ్డుకు పుప్పాల రాజేశ్వరమ్మ వీధిగాను.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు నెం.13/14 ది.25-12-05 గల తీర్మానములో ప్రతిపాదన ఆమోదించియున్నట్లు పై లేఖలో తెలిపియున్నారు.

ఇందుపై తెలియచేయునది, సదరు ఏరియా తనిఖీ చేయగా సదరు రోడ్లకు ఎటువంటి పేర్లు నామకరణం చేసియుండలేదని సదరు వీధి పేర్ల నామకరణంపై ఎటువంటి అభ్యంతరములు వచ్చియుండలేదు.

కావున 19వ డివిజన్‌లోని మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీలో వున్న ఈ క్రింద తెలిపిన అడ్డ రోడ్లకు వీధి పేర్లు ఈ క్రింది షరతులపై నామక్రణం చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

1. పబ్బతి దుర్గా ప్రసాద్ వీధి అడ్డ రోడ్డుకు కాజా ముసలయ్య వీధిగాను
2. మున్సిపల్ కాలనీలో 1వ అడ్డ రోడ్డుకు వల్లూరి ఆంధ్రయ్య వీధిగాను
3. మున్సిపల్ కాలనీలో 2వ అడ్డ రోడ్డుకు తాళ్ళ చంద్రయ్య వీధిగాను
4. మున్సిపల్ కాలనీలో 3వ అడ్డ రోడ్డుకు తాళ్ళ చంద్రయ్య వీధిగాను
5. మున్సిపల్ కాలనీలో 4వ అడ్డ రోడ్డుకు మేడికొండ అప్పారావు వీధిగాను
6. మున్సిపల్ కలనీలో 5వ అడ్డ రోడ్డుకు తాళ్ళ గోపాలరావు వీధిగాను
7. మున్సిపల్ కలనీలో 6వ అడ్డ రోడ్డుకు తాళ్ళ చినరాములు వీధిగాను
8. మున్సిపల్ కలనీలో 7వ అడ్డ రోడ్డుకు కటితల సుందర రాజు వీధిగను
9. మున్సిపల్ కలనీలో 8వ అడ్డ రోడ్డుకు కోమతోటి సుబ్బారావు వీధిగాను
10. మున్సిపల్ కలనీలో 9వ అడ్డ రోడ్డుకు పిల్లి నాగభూషణం వీధిగాను
11. మున్సిపల్ కాలనీలో 10వ అడ్డ రోడ్డుకు పెనుగొండ మాణిక్యమ్మ విధిగాను.
12. కాజా ముసలయ్య వీధిలో ఉన్న రోడ్డుకు పుప్పాల రాజేశ్వరమ్మ వీధిగాను.

ఇందుపై గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.290 ది.28.12.07లో ఏ విధమయినటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతో పాటు, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై సదరు వీధిపేర్లు నామకరణం చేయుటపై నిబంధనల ప్రకారం పరిశీలించిన తదుపరి ఆమోదించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు వుంచడమైనది.
(ఆర్.సి.జి7-135378/10)

194/328- శ్రీ చిగురుపాటి బాబూరావు, సి.పి.ఐ.(ఎం) ఫ్లోర్ లీడర్ మరియు 55వ డివిజన్ కార్పోరేటర్ గారు తన ప్రతిపాదనలో 55వ డివిజన్ శాంతి నగర్‌లో రాజ్యసభ సభ్యులు శ్రీ పెనుమల్లి మధు గారు కేటాయించిన నిధులు (MPLADS) తో నిర్మించిన కళ్యాణ మండపానికి స్వాతంత్ర్య సమరయోధులు ప్రముఖ పాత్రికేయులు దివంగత నేత మోటూరి హనుమంతరావు గారి పేరుతో "మోటూరి హనుమంతరావు కళ్యాణ మండపం"గా నామకరణం చేయవలసినదిగా రాజ్యసభ సభ్యులు పి. మధు గారు కోరినారని, కావున ఆ కళ్యాణ మండపానికి మోటూరి హనుమంతరావు గారి పేరు నామకరణం చేయవలసినదిగా మరియు సంబంధిత అంశాన్ని కౌన్సిల్‌లో ప్రతిపాదించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది, నగరపాలక సంస్థ వారు కొత్తగా శాంతి నగర్ L.P.No.66/80 (పాయకాపురం లేఅవుట్) లోని ఓపెన్ స్పేస్ నందు రాజ్యసభ సభ్యులు శ్రీ మధు గారు MPLADS నిధులతో కళ్యాణ మండపం నిర్మించియున్నారు. ప్రస్తుతం ఈ కళ్యాణి మండపానికి ఎటువంటి నామకరణం చేసియుండలేదు. కావున ఈ కళ్యాణ మండపానికి "శ్రీ మోటూరి హనుమంతరావు విజయవాడ నగరపాలక సంస్థ కళ్యాణ మండపం"గా నామకరణం చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-135549/10).

30/6/10
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

30.6.10

విజయవాడ నగరపాలక సంస్థ,
తేది: 29-06-2010.

"ఎర్రాట"

ది.30-06-2010 బుధవారము ఉదయము గం.10.30 నిఁ॥లకు జరుగబోవు "సాధారణ సర్వ సభ్య సమావేశపు" ఎజెండా నందలి -

1) 49/183 మరియు 64/198 అను రెండు అంశములు ఒకే విషయమునకు సంబంధించినవి. కావున, 64/198వ అంశమును ఎజెండా నుండి తొలగించడమైనది.

2) 116/250, 117/251 రెండు అంశముల నందు ప్రతిపాదించబడిన వారి పేర్లలో శ్రీ కలపాల అంబేద్కర్, 2వ వార్డునకు బదులుగా శ్రీ మునునూరి సుబ్బారావు, 2వ వార్డుగా చదువుకొనవలసినదిగా కోరడమైనది.

3) 154/288వ అంశము నందు శ్రీమతి అన్నే ప్రసన్న, 31వ వార్డు మెంబర్ నకు బదులుగా శ్రీమతి అన్నే ప్రసన్న, 4వ వార్డు మెంబర్‌గా చదువుకొనవలసినదిగా కోరడమైనది.

పై సవరణలు గౌరవ మేయరు గారు, డిప్యూటీ మేయరు గారు మరియు అందరు గౌరవ సభ్యులను గమనించవలసినదిగా ప్రార్థించడమైనది.

సెక్రటరి, 29/6/10
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:- కో-ఆప్టెడ్ మెంబర్లకు.
,, గౌరవ మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, కమీషనరు గారికి.

## ది.30-06-2010 బుధవారము ఉదయము గం.10.30 ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు, మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరి సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీమతి అన్నే ప్రసన్న
7. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్
8. శ్రీమతి తాడి శకుంతల
9. శ్రీమతి నల్లూరు ఉషారాణి
10. శ్రీమతి కోనేరు రమాదేవి
11. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
12. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
13. శ్రీమతి కోగంటి విమల కుమారి
14. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
15. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
16. శ్రీమతి కాజ సరోజ
17. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
18. శ్రీ అడపా శేషగిరి
19. శ్రీ దోనేపూడి కాశీనాథ్
20. శ్రీ కోరాడ రామ్మోహన రావు
21. శ్రీ బుద్దా జగన్నాధం
22. శ్రీ యలకల చలపతి రావు
23. శ్రీ ఖాధర్
24. శ్రీ పత్తి నాగేశ్వర రావు
25. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
26. శ్రీ తాజ్‌నోత్ దాసు
27. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
28. శ్రీమతి కోళ్ళ సుధారాణి
29. శ్రీ షేక్ కరీముల్లా
30. శ్రీమతి సుఖమంచి శైలజ
31. శ్రీమతి చిలకా సలోమి
32. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
33. శ్రీ బోయి సత్యబాబు
34. శ్రీ నూకల నాగేశ్వర రావు
35. శ్రీమతి మల్లిక బేగం
36. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
37. శ్రీ కునుకు రాజశేఖర్
38. శ్రీమతి వీరమాచినేని లలిత
39. శ్రీ యాదల శ్రీనివాస రావు
40. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
41. శ్రీ సామంతపూడి నరసరాజు
42. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
43. శ్రీ మీసాల రాజేశ్వర రావు
44. శ్రీ దోనేపూడి శంకర రావు
45. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
46. శ్రీ శిష్లా రామలింగ మూర్తి
47. శ్రీ ఎరుబోతు రమణా రావు
48. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
49. శ్రీ గోగుల రమణా రావు
50. శ్రీ చిగురుపాటి బాబూరావు
51. శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి
52. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
53. శ్రీమతి మురిపాల సత్యవతి
54. శ్రీమతి కొప్పరపు శ్రీదేవి

ఎక్స్-అఫిషియో సభ్యులు:-

1. శ్రీ మల్లాది విష్ణు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు.

కో-ఆప్టెడ్ సభ్యులు:-

1. శ్రీ సంపర రామ్మోహన రావు
2. శ్రీమతి చలపాటి లలితాదేవి
3. శ్రీమతి కడియం చారమ్మ
4. శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ. మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

***

1/135 -- ది.16-4-2010న జరిగిన సమావేశపు ఎజెండా నందు 116/116వ అంశము నందు వరుస నెం.7లోని సలాదికొండ సాంబశివరావు వీధికి బదులుగా సూదికొండ సాంబశివరావు వీధిగా సవరించుచూ, మిగిలిన అంశములను యదావిధిగా ధృవపర్చట్మైనది.

2/136 -- ప్రశ్నలు - జవాబులు

3/137 -- ది.15-03-2010నాటి విన్నపమును దృష్టినందుంచుకొని డా.బి.ఆర్.అంబేద్కర్ చెప్పుల తయారీ సంక్షేమ సంఘము వారి జీవనోపాధి కొరకు గాంధీ నగర్, రోటరీ క్లబ్, జి.ఎస్.రాజు రోడ్డులోని 355.55 చ.గజముల స్థలమును కేటాయించుటకు తీర్మానించడమైనది.

3/137వ అంశము మొదలుపెట్టిన వెంటనే CPI, CPI (M), TDP సభ్యులు రోడ్లు, అభివృద్ధి, సంక్షేమము మొదలగు అంశములను ముందుగా చర్చించుటకు అనుమతించవలసినదిగా కోరినారు. అనుమతి నిరాకరించినందులకుగాను పై తెల్పిన సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు.

4/138 నుండి 16/150 వరకు -- ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

17/151 -- సీనియారిటీ ప్యానల్‌ను ఆమోదించడమైనది.

18/152 -- ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

19/153 -- ఆఫీసు వారి ప్రతిపాదన ఆమోదించడమైనది.

20/154 -- తదుపరి చర్యలు చేపట్టుటకు కమీషనర్ గారికి అధికారము ఇచ్చుచూ తీర్మానించడమైనది.

21/155 -- ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

పై అంశముపై శ్రీ సి.హెచ్.బాబూరావు, 55వ డివిజన్ మెంబరు గారు మరియు శ్రీ దోనేపూడి శంకర్ రావు, 49వ వార్డు మెంబరు గార్లు ఈ క్రింది విధముగా సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా శ్రీ ఎరుబోతు రమణా రావు, 52వ వార్డు మెంబర్ గారు బలపర్చినారు.

<u>సవరణ తీర్మానము</u>:- సంబంధిత ప్రతిపాదనలోని అంశాలు ప్రపంచ బ్యాంకు నిర్దేశిత JNNURM + పథకములో భాగమైనందున ప్రపంచ బ్యాంకు షరతులు లేకుండా పూర్తిగా గ్రాంటుగా విడుదల చేయాల్సిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది.

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, సవరణ తీర్మానమునకు అనుకూలముగా 19 మంది, వ్యతిరేకముగా 28 మంది సభ్యులు ఓటు చేసినారు.

కావున పై సవరణ తీర్మానము ఓటింగ్ దృష్ట్యా, సవరణ తీర్మానము వీగిపోయినదనియూ, ప్రతిపాదిత తీర్మానము ఆమోదించబడినదనియూ, సభాధ్యక్షుల వారైన గౌరవ మేయరు గారు ప్రకటించినారు.

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.01-07-2010 గురువారము ఉదయం గం.10.30 లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షుల వారైన గౌరవ మేయరు గారు ప్రకటించినారు.

***

వాయిదా అనంతరము ది.01-07-2010 గురువారము ఉదయం గం.10.30 ని.లకు కొనసాగించిన
సాధారణ సర్వ సభ్య సమావేశమునకు హాజరైన సభ్యులు

సభ్యుల హాజరు

1. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు, మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు.
3. శ్రీ ముసునూరి సుబ్బారావు
4. శ్రీ కలపాల అంబేద్కర్
5. శ్రీమతి అన్నే ప్రసన్న
6. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్
7. శ్రీమతి తాడి శకుంతల
8. శ్రీమతి నల్లూరు ఉషారాణి
9. శ్రీమతి కోనేరు రమాదేవి
10. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
11. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
12. శ్రీమతి కోగంటి విమల కుమారి
13. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
14. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
15. శ్రీమతి కాజ సరోజ
16. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
17. శ్రీ దోనేపూడి కాశీనాధ్
18. శ్రీ కోరాడ రామ్మోహన రావు
19. శ్రీ బుద్దా జగన్నాధం
20. శ్రీ యలకల చలపతి రావు
21. శ్రీ ఖాధర్
22. శ్రీ పత్తి నాగేశ్వర రావు
23. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
24. శ్రీ తాజ్‌నోత్ దాసు
25. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
26. శ్రీమతి కోళ్ళ సుధారాణి
27. శ్రీ షేక్ కరీముల్లా
28. శ్రీమతి సుఖమంచి శైలజ
29. శ్రీమతి చిలకా సలోమి
30. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
31. శ్రీ బోయి సత్యబాబు
32. శ్రీ నూకల నాగేశ్వర రావు
33. శ్రీమతి మల్లిక బేగం
34. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
35. శ్రీ కునుకు రాజశేఖర్
36. శ్రీమతి వీరమాచినేని లలిత
37. శ్రీ యాదల శ్రీనివాస రావు
38. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
39. శ్రీ సామంతపూడి నరసరాజు
40. శ్రీ మీసాల రాజేశ్వర రావు
41. శ్రీ దోనేపూడి శంకర రావు
42. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
43. శ్రీ శిష్లా రామలింగ మూర్తి
44. శ్రీ ఎరుబోతు రమణా రావు
45. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
46. శ్రీ గోగుల రమణా రావు
47. శ్రీ చిగురుపాటి బాబూరావు
48. శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి
49. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
50. శ్రీమతి మురిపాల సత్యవతి
51. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

ఎక్స్-అఫిషియో సభ్యులు:-

1. శ్రీ లగడపాటి రాజగోపాల్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు
2. శ్రీ మల్లాది విష్ణు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు.
3. శ్రీ యలమంచిలి రవి, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు.
4. శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు.

కో-ఆప్టెడ్ సభ్యులు:-

1. శ్రీమతి కడియం చారమ్మ
2. శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ. మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

22/156 -- విజయవాడ నగరపాలక సంస్థ నందలి ఏదైనా ఒక స్కూలునకు రేగుల అనురాధా అను పేరును నామకరణం చేయుటకు అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో సంప్రదించి పేరు పెట్టుటకు ఆమోదిస్తూ తీర్మానించడమైనది.

23/157 -- భవానీపురం, విద్యాధరపురం నందు రైతు బజారు ఏర్పాటుకు ఆమోదిస్తూ స్థానిక ప్రజా ప్రతినిధులతో అధికారులతో సంప్రదించి స్థలము నిర్ణయించి రైతు బజారు ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

24/158 -- ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

పై అంశముపై శ్రీ సి.హెచ్.బాబూరావు, 55వ డివిజన్ మెంబరు గారు మరియు శ్రీ దోనేపూడి శంకర్ రావు, 49వ వార్డు మెంబరు గార్లు ఈ క్రింది విధముగా సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా శ్రీ ఎరుబోతు రమణా రావు, 52వ వార్డు మెంబర్ గారు బలపర్చినారు.

సవరణ తీర్మానము:- ప్రతిపాదనలో పేర్కొన్న LP No.1/88లోని ప్లాట్ నెంబర్లు: 973 మరియు 974లలోనూ నగరపాలక సంస్థ శానిటరీ కార్యాలయాలుగా వినియోగిస్తున్నందున వాటిని ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించడం సమంజసం కానందున, ప్రతిపాదన తిరస్కరిస్తూ 24-10-2008వ తేదీన కౌన్సిల్ చేసిన తీర్మానము నెం.294ను అమలు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, సవరణ తీర్మానమునకు అనుకూలముగా 20 మంది, వ్యతిరేకముగా 29 మంది సభ్యులు ఓటు చేసినారు.

కావున పై సవరణ తీర్మానము ఓటింగ్ దృష్ట్యా, సవరణ తీర్మానము వీగిపోయినదనియూ, ప్రతిపాదిత తీర్మానము ఆమోదించబడినదనియూ, సభాధ్యక్షుల వారైన గౌరవ మేయరుగారు ప్రకటించినారు.

25/159 -- రికార్డు చేయడమైనది.

26/160 -- రివైజ్డ్ డి.పి.ఆర్.ను సమాచారము నిమిత్తము రికార్డు చేయడమైనది.

27/161 -- రికార్డు చేస్తూ రైతుల నుండి 60:40 నిష్పత్తిలో సేకరించినటువంటి భూమికి సంబంధించిన 60% భూమికి మౌలిక సదుపాయములు కల్పించుటకు, పూర్తి స్థాయిలో అభివృద్ధిపరచుటకు అవసరమైన నిధులను గ్రాంటుగా మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది.

28/162 -- రికార్డు చేయుచూ అర్హత కల్గిన ముస్లిం మైనార్టీలకు ముందుగా ఇళ్ళను కేటాయించవలసినదిగా తీర్మానించుచూ ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

29/163 -- రికార్డు చేయుచూ ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

30/164 -- రికార్డు చేస్తూ ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

31/165 & 32/166 -- రికార్డు చేయడమైనది.

33/167 -- రెగ్యులరైజ్ చేయుటకు ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

34/168 -- రికార్డు చేయడమైనది.

35/169 నుండి 40/174 వరకు -- ప్రతిపాదన ఆమోదించడమైనది.

41/175 మరియు 42/176 -- ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

43/177 -- విజయవాడ నగరములోని అన్ని డివిజన్లలో 5 ఎస్.వి. ల్యాంపులు వేయవలసినదిగా తీర్మానించడమైనది.

| | | |
|---|---|---|
| 44/178 | -- | కమీషనరు గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 45/179 మరియు 46/180 | -- | ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 47/181, 48/182 మరియు 107/241 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 49/183 & 64/198 | -- | ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 50/184 & 51/185 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 52/186 & 73/207 | -- | నగరములో కొండ ప్రాంతాలను సర్వే జరిపించి ప్రత్యేకముగా నిధులు కేటాయించి అవసరమైన చోట రిటైనింగ్ వాల్స్ నిర్మించుటకు యుద్ధ ప్రాతిపదికగా చేపట్టాల్సినదిగా తీర్మానించడమైనది. |
| 53/187 | -- | అర్హత కల్గిన పేద వర్గాలకు ప్రాధ్యాన్యతా క్రమములో నిర్మాణము పూర్తి చేసుకున్న ఇళ్ళను కేటాయించవలసినదిగా తక్షణ చర్యలు చేపట్టుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది |
| 54/188, 55/189 & 56/190 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 57/191 | -- | నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 58/192 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 59/193 | -- | రాజీవ్ విద్యా మిషన్ ద్వారా తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 60/194 | -- | కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది |
| 61/195 & 62/196 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.02-07-2010 శుక్రవారము ఉదయం గం.10.30 లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షుల వారైన గౌరవ మేయరు గారు ప్రకటించినారు.

***

వాయిదా అనంతరము ది.02-07-2010 శుక్రవారము ఉదయం గం.10.30 ని.లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు హాజరైన సభ్యులు

సభ్యుల హాజరు

1. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ వెంకట సత్యనారాయణ
3. శ్రీ ముసునూరి సుబ్బారావు
4. శ్రీ కలపాల అంబేద్కర్
5. శ్రీమతి అన్నే ప్రసన్న
6. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్
7. శ్రీమతి తాడి శకుంతల
8. శ్రీమతి నల్లూరు ఉషారాణి
9. శ్రీమతి కోనేరు రమాదేవి
10. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
11. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
12. శ్రీమతి కోగంటి విమల కుమారి
13. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
14. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
15. శ్రీమతి కాజ సరోజ
16. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
17. శ్రీ దోనేపూడి కాశీనాధ్
18. శ్రీ కోరాడ రామ్మోహన రావు
19. శ్రీ బుద్దా జగన్నాధం
20. శ్రీ యలకల చలపతి రావు
21. శ్రీ ఖాధర్
22. శ్రీ పత్తి నాగేశ్వర రావు
23. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
24. శ్రీ తాజ్‌నోత్ దాసు
25. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
26. శ్రీ షేక్ కరీముల్లా
27. శ్రీమతి సుఖమంచి శైలజ
28. శ్రీమతి చిలకా సలోమి
29. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
30. శ్రీ బోయి సత్యబాబు
31. శ్రీ నూకల నాగేశ్వర రావు
32. శ్రీమతి మల్లిక బేగం
33. శ్రీ కునుకు రాజశేఖర్
34. శ్రీమతి వీరమాచినేని లలిత
35. శ్రీ యాదల శ్రీనివాస రావు
36. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
37. శ్రీ సామంతపూడి నరసరాజు
38. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
39. శ్రీ మీసాల రాజేశ్వర రావు
40. శ్రీ దోనేపూడి శంకర రావు
41. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
42. శ్రీ ఎరుబోతు రమణా రావు
43. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
44. శ్రీ గోగుల రమణా రావు
45. శ్రీ చిగురుపాటి బాబూరావు
46. శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి
47. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
48. శ్రీమతి మురిపాల సత్యవతి
49. శ్రీమతి కొప్పరపు శ్రీదేవి

ఎక్స్-అఫిషియో సభ్యులు:-

1. శ్రీ మల్లాది విష్ణు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు.

కో-ఆప్టెడ్ సభ్యులు:-

1. శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ. డిప్యూటీ మేయరు శ్రీసిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్ గారు అధ్యక్షత వహించినారు.

| | | |
|---|---|---|
| 63/197 | -- | ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 65/199 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 66/200 నుండి 70/204 వరకు | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 71/205 & 72/206 | -- | ప్రతిపాదన ఆమోదించుచూ కమీషనర్ గారిని వెంటనే తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 74/208 నుండి 78/212 వరకు | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

| | | |
|---|---|---|
| 79/213 | -- | కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 80/214 మరియు 81/215 | -- | ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 82/216 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 83/217 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 84/218 | -- | సబ్-స్టేషన్ నిర్మాణము నిమత్తం వెంటనే కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 85/219 | -- | ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 86/220 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 87/221 మరియు 88/222 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 89/223 మరియు 112/246 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 90/224 | -- | ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 91/225 & 92/226 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 93/227 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 94/228 | -- | ట్రాన్స్‌కో వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 95/229 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 96/230 | -- | ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 97/231 నుండి 99/233 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 100/234 | -- | మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మెమో నెం.9785/M1/2009 Dt. 01-10-2009 ప్రకారం విరుద్ధంగా సదరు నిర్మాణం ఉపయోగించుచున్నందున తగు చర్యలు తీసుకోవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 101/235 నుండి 104/238 వరకు, 140/274 & 179/313 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 105/239, 106/240 & 111/245 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

| | | |
|---|---|---|
| 108/242 & 109/243 | -- | ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 110/244 | -- | సదరు అంశమును సిటీ ట్రాఫిక్ కమిటీ (పోలీస్ కమీషనర్) దృష్టికి తీసుకువెళ్లవలసినదిగా తీర్మానించడమైనది. |
| 113/247 నుండి 114/248 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 115/249 & 122/256 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 116/250 | -- | ప్రతిపాదన ఆమోదించుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 117/251 & 118/252 | -- | తక్షణ చర్యలు తీసుకొనుటకుగాను గౌరవ మేయరు గారు, డిప్యూటీ మేయరు మరియు ఆ ప్రాంత ప్రజా ప్రతినిధులతో కలసి తగిన చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 119/253 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 120/254 | -- | కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది |
| 121/255 నుండి 124/258 వరకు | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 125/259 & 163/297 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 126/260 | -- | రాష్ట్ర ప్రభుత్వాన్ని తగుచర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 127/261 నుండి 133/267 వరకు | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 134/268 | -- | రాష్ట్ర ప్రభుత్వాన్ని తగుచర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 135/269 & 136/270 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 137/271 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 138/272 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 139/273 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 141/275 & 142/276 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 143/277 | -- | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. (ప్రస్తుతము అప్పు తీసుకొనవలసిన అవసరము లేదని CPI (M) సభ్యులు రికార్డు చేయవలసినదిగా కోరినారు). |
| 144/278 | -- | కమీషనర్ గారికి అధికారం ఇచ్చుటకు తీర్మానించడమైనది. |

145/279 -- ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

146/280 -- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తేది.29-03-2010 ఆర్.ఓ.సి.నెం.1944/07-M1, A.P.కాంట్రాక్ట్ లేబర్ (R & A) రూలు 1971లోని రూల్ నెం.25లో సవరించబడిన విధముగా కాంట్రాక్టు కార్మికులకు నెలకు కనీస వేతనము రు.4,030/-లు చెల్లించవలసినదిగా తీర్మానించడమైనది.

147/281 -- వాయిదా వేయడమైనది.

148/282 -- సమాచారము రికార్డు చేయడమైనది

149/283 -- ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

150/284 -- వాంబే కాలనీ, అజిత్‌సింగ్ నగర్, న్యూ రాజరాజేశ్వరిపేటలలో ఖాళీ స్థలమును గుర్తించి డా. వేముల రామలింగేశ్వర రావు, వేముల కూర్మయ్య మరియు శ్యామలాదేవి ఛారిటబుల్ ట్రస్ట్ వారికి స్కూలు నిర్మాణం నిమిత్తం స్థలం కేటాయించవలసినదిగా తీర్మానించడమైనది.

151/285 -- పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది

సభాధ్యక్షుల వారైన గౌరవ డిప్యూటీ మేయరు గారు సభను వాయిదా వేస్తూ ప్రకటన చేసినారు.

తదుపరి CPI, CPI (M), TDP సభ్యులు సభ నిర్వహించు తేదీ మరియు సమయము తెలుపకుండా సభను వాయిదా వేస్తున్నట్లు చేసిన ప్రకటనకు నిరసనగా, సభాధ్యక్షుల వారి పోడియం ముందు భైటాయించినారు.

మరుసటి రోజు ఉదయం గౌరవ మేయరు గారు ది.06-07-2010 మంగళవారము మధ్యాహ్నం గం.3.30 లకు సమావేశమును తిరిగి నిర్వహించబడునని ప్రకటన చేసినారు.

తదుపరి సెక్రటరీ గారిచే సభ్యులందరకూ సభ నిర్వహించు తేదీ మరియు సమయమును తెలియజేస్తూ నోటీసును జారీ చేయబడినది.

***

వాయిదా అనంతరము ది.06-07-2010 మంగళవారము మధ్యాహ్నం గం.3.30 ని.లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు హాజరైన సభ్యులు

సభ్యుల హాజరు

1. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు, మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు.
3. శ్రీ ముసునూరి సుబ్బారావు
4. శ్రీమతి అన్నే ప్రసన్న
5. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్
6. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
7. శ్రీమతి తాడి శకుంతల
8. శ్రీమతి నల్లూరు ఉషారాణి
9. శ్రీమతి కోనేరు రమాదేవి
10. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
11. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
12. శ్రీమతి కోగంటి విమల కుమారి
13. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
14. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
15. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
16. శ్రీ మాగంటి వెంకట నరసింహారావు
17. శ్రీమతి కాజ సరోజ
18. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
19. శ్రీ దోనేపూడి కాశీనాథ్
20. శ్రీ కోరాడ రామ్మోహన రావు
21. శ్రీ యలకల చలపతి రావు
22. శ్రీ ఖాధర్
23. శ్రీ పత్తి నాగేశ్వర రావు
24. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
25. శ్రీ తాజ్‌నోత్ దాసు
26. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
27. శ్రీమతి కోళ్ళ సుధారాణి
28. శ్రీ షేక్ కరీముల్లా
29. శ్రీమతి సుఖమంచి శైలజ
30. శ్రీమతి చిలకా సలోమి
31. శ్రీ నూకల నాగేశ్వర రావు
32. శ్రీమతి మల్లిక బేగం
33. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
34. శ్రీ కునుకు రాజశేఖర్
35. శ్రీమతి వీరమాచినేని లలిత
36. శ్రీ యాదల శ్రీనివాస రావు
37. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
38. శ్రీ సామంతపూడి నరసరాజు
39. శ్రీ మీసాల రాజేశ్వర రావు
40. శ్రీ దోనేపూడి శంకర రావు
41. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
42. శ్రీ శిష్లా రామలింగ మూర్తి
43. శ్రీ ఎరుబోతు రమణా రావు
44. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
45. శ్రీ చిగురుపాటి బాబూరావు
46. శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి
47. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
48. శ్రీమతి మురిపాల సత్యవతి
49. శ్రీమతి కొప్పరపు శ్రీదేవి

ఎక్స్-అఫిషియో సభ్యులు:-

1. శ్రీ మల్లాది విష్ణు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు.

కో-ఆప్టెడ్ సభ్యులు:-

1. శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ. మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

152/286 -- ప్రతిపాదన ఆమోదించడమైనది.

153/287 -- ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

154/288 -- కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

155/289 -- ప్రతిపాదన ఆమోదించడమైనది

156/290 -- ప్రతిపాదన ఆమోదించడమైనది
పై అంశము నందు CPI, CPI (M), TDP సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు.

| | | |
|---|---|---|
| 157/291 నుండి 159/293 వరకు | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 160/294 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 161/295 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 162/296 | -- | ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 163/297 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 164/298 | -- | ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 165/299 & 166/300 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 167/301 | -- | తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుచూ తీర్మానించడమైనది. |
| 168/302 | -- | తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 169/303 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 170/304 నుండి 176/310 వరకు | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 177/311 & 188/322 | -- | నిబంధనల ప్రకారము కమీషనర్ గారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 178/312 | -- | ఆమోదిస్తూ జిల్లా కలెక్టర్ గారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 180/314 నుండి 183/317 వరకు | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 184/318 & 185/319 | -- | కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది |
| 186/320 & 187/321 మరియు 189/323 నుండి 191/325 వరకు | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 192/326 | -- | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |

193/327 -- అంశములో పేర్కొన్న వీధి పేర్లను ఆమోదిస్తూ వెంటనే బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

194/328 -- ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

సభాధ్యక్షుల వారైన గౌ. మేయరు గారు రాత్రి గం.7.35 ని.లకు
సభ ముగిసినట్లు ప్రకటించినారు.

సం./- యం.వి.రత్నబిందు,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./- డి.ఐజక్ బాబు,
సె క్ర ట రీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./- సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్,
డిప్యూటీ మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.
(2-07-2010 శుక్రవారము)

// నకలు //

సె క్ర ట రీ,
విజయవాడ నగరపాలక సంస్థ.